స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

నంపుటి 15 • సంచిక 185 • హైదరాబాద్ బుధవారం 18-7-1962 * • 6 పేజీలు 7 నయాపైసలు

101669

దేశములో సాంఘిక నంక్షేమ విజ్ఞాన సర్వస్వం

న్యూఢిల్లీ జూలై 17: భారతదేశంలో సాంఘిక సంక్షేమ రంగానికి సంబంధించిన విజ్ఞానసర్వస్వం తయారీని రెండేళ్ళలో ముగించేట్లుగా కార్యక్రమాన్ని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి ప్రారంభించింది. ఇందుకు పర్యవేక్షణ సమితి అవసరమయిన సొమ్మును కూడా కేటాయించింది. తయారీ సంఘానికి శ్రీమతి దుర్గాబాయి అధ్యక్షురాలు నిర్వహణాధికారి శ్రీ వి. ఎమ్. కులకర్ణి ఈ విజ్ఞానసర్వస్వం మూడు సంపుటాలుగా వెలువడుతుంది.

నగరాలలో ఖాళీస్థలాలపై పన్ను: శ్రీ నెహ్రూ

బెంగుళూరు, జూలై 17: నగరాలలో మంచి రహదారులే అమ్ముకుందామనే ఉద్దేశంతో ఖాళీగా ఉంచిన స్థలాలమీద కూడా కార్పొరేషన్లు పన్నువిధించాలనీ కార్పొరేషన్ కార్యక్రమాలు కల్పించి పెంచిన ఆ స్థలాలకు ధర పెరుగుతున్నదిగాని యజమానివల్ల కాదు కాబట్టి ఆ స్థలాల విలువ నిష్పత్తిలో పన్ను వేయాలనీ నేడు ప్రధాని శ్రీ నెహ్రూ విధాన సౌధంలో జరిగిన పౌరసన్మానం విందు కార్యక్రమములో పాల్గొంటూ సూచించారు నగరాన్ని సుందరంగా రూపొందించడం పౌరపాధ్యతల నిర్వహణలో ప్రజల కర్తవ్యమని పేర్కొంటూ రోడ్లమీద సరిగా నడవడం సరిగా కార్లు నడపడంకూడా నేర్చాలన్నారు మురికివేటల పెరగనీయకుండాచూడాలని నెహ్రూసూచించారు.

ప్రజల కందుబాటుగా వేద జ్ఞాన విజ్ఞాన పరివర్తన

'తెలుగు ఛందో వికాసం' గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ డా॥ బూర్గుల రామకృష్ణరావు సూచన

హైద్రాబాద్, జూలై 17

వేదసాహిత్యంలోని జ్ఞానవిజ్ఞానాన్ని సాధారణ ప్రజల కవగాహన అయ్యేట్లు పరివర్తనచేసి నేటి యుగావసరాలకు అనుగుణమయిన శాస్త్రీయ ఆధ్యాత్మిక దృక్పథ సమ్మేళనానికి పాటుపడవలసిన అవసరం ఎంతైనా ఉందని డా॥ బూర్గుల రామకృష్ణరావు (ఎం.పి) నేడన్నారు.

రచయితలు శాస్త్రీయ గ్రంథ రచనకు ఉద్యమించాలని కూడా డా॥ రామకృష్ణరావు కోరారు. లపతి సమితి ఆధ్వర్యాన ప్రచురింపబడిన "తెలుగు ఛందో వికాసం" అను గ్రంథాన్ని నేడు ఆంధ్రసారస్వత పరిషత్తు ఆడిటోరియంలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షతన జరిగినసభలో శ్రీ రామకృష్ణరావు ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పోటీకివచ్చిన యీ గ్రంథానికి దాని ప్రాశస్త్యాన్ని గుర్తించి అకాడమీ వెయ్యి రూపాయలు సహాయంచేసి సత్కరించింది. ఈ పోటీలో బహుమానము డా॥ గిడుగు వేంకట సీతాపతి గ్రంథానికి లభించి ఉంది.

డా॥ రామకృష్ణరావు గ్రంథాన్ని గురించి ప్రసంగిస్తూ తెలుగువచనంలో ఛందశ్శాస్త్ర గ్రంథాలు చాల తక్కువగా ఉన్నాయనీ పూర్వం ఛందశ్శాస్త్రం వ్రాసిన వారంతా పద్యాల్లోనే వ్రాశారనీ పద్యాలద్వారా ధారణకు అనువైన సౌలభ్యం ఉంటుందన్న ఉద్దేశంతోనే ముద్రణాయంత్రాలులేనికాలంలో శాస్త్రగ్రంథాల్ని కూడా వచనంకన్న పద్యాలలోనే వ్రాసేందుకు పూర్వికులు పూనుకొని ఉంటారనీ వివరించారు. వేద గ్రంథమునికి ఛందస్సుపాదాలని పేర్కొనబడ్డాయంటూ సాహిత్యానికి ఛందస్సు ప్రాణప్రదమే అన్న విషయం ఇందువల్ల ఋజువవుతున్నదన్నారు.

మహాభారతంలో ప్రధానులు ఏక్ బూఢా (ఖిమ్మడు) ఏక్ లడకా (అభిమన్యుడు) అనేవానుడి ఉన్నట్లే ఆధునిక ఛందశ్శాస్త్ర రచనలో కూడా పదోవృద్ధులు శ్రీ నీలాపతిగారు, యువకులు శ్రీ సంపత్కుమారాచార్యఉన్నారంటూ శ్రీ రామకృష్ణరావు రచయిత శ్రీ సంపత్కుమారాచార్య కృషిని ప్రశంసించారు.

గ్రంథప్రాశస్త్యాన్ని, గుణగణాల్ని రచయిత కృషిని వివరిస్తూ శ్రీ అబ్బూరి రామకృష్ణరావు, ఆచార్య ఖండవల్లిలక్ష్మీరంజనం ప్రసంగించారు. రచయిత శ్రీ సంపత్కుమారాచార్య తన కృషి విశేషాన్ని ప్రస్తావించారు. శ్రీ బండారు సదాశివరావు స్వాగతం చెప్పారు.

(మా- వి-)

రాష్ట్రపతి సమక్షంలో ఉపనిషత్ పారాయణం

శ్రీ యశ్వంతసింహాజీ

హైదరాబాద్, జూలై 17

యోగాసన రత్న శ్రీ యశ్వంత్ సింహ యీ నెల 16న యిక్కడ రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ సందర్శించి అయన సమక్షంలో ఉపనిషత్తు పారాయణచేసి యోగాసనాదులను ప్రదర్శించి ఆసనాల ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రీ సింహాజీ హిమాలయ పర్వతాలలో సేకరించిన అమూల్య వస్తువులను రాష్ట్రపతికి చూపారు.

ఈ సందర్భంలో రాష్ట్రపతి శ్రీ యశ్వంతసింహాను ఉచిత రీతిని సత్కరించారు.

అసెంబ్లీ డిప్యూటీస్పీకర్‌కు నాంపల్లి వ్యాయామశాల సన్మానం

హైదరాబాద్, జూలై 17

శ్రీ వి. కె. నాయర్ రాష్ట్రశాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్‌గా యెన్నికైన సందర్భంలో ఆయనకు నాంపల్లి వ్యాయామశాల పాలకవర్గ సభ్యులు నిన్న సన్మానంచేశారు. ఈసందర్భంలో జరిగినసభకు మున్సిపల్ కార్పొరేటర్ శ్రీ బాబూరావు అధ్యక్షత వహించారు.



ప్రధాని శ్రీ నెహ్రూ నేడే నగరానికి రాక

హైద్రాబాద్, జూలై 17

ప్రధాని శ్రీ నెహ్రూ బెంగ్లూరు నుండి రేపుఉదయం 10-30గంటలకు యిచటికి వస్తున్నారు. విమానాశ్రయంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ధీంసేన్ పచార్, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ప్రభృతులు ఆయనకు స్వాగతము చెప్పుతారు.

ఈ స్వాగతంలో శాసనసభ్యులు పాల్గొనేనిమిత్తం రాష్ట్ర అసెంబ్లీకి సమావేశం రేపు ఉదయాన కాక సాయంత్రం ఏర్పాటైంది.

శ్రీ నెహ్రూ రాజ్ భవన్‌లో రాష్ట్రపతి నిలయంలో రెండురోజులుంటారు. నగరంలో నుండగా జూలై 19న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తారు. ఆ సాయంత్రమే ఆయన ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బాలికల పాలిటెక్నిక్ భవనానికి శంకుస్థాపన చేస్తారు- జూలై 20న ఉదయం శ్రీ నెహ్రూ న్యూఢిల్లీ వెళ్తారు.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ పథకం

రిటైరైన ఉపాధ్యాయులకు గ్రాంట్లు

న్యూఢిల్లీ, జూలై 17

ఉద్యోగాలనుంచి రిటైరైన అనంతరం కొంతమంది ఉపాధ్యాయుల, పరిశోధకుల సర్వీసులను విశ్వవిద్యాలయాలూ, కళాశాలలూ వినియోగించుకోడానికి వీలుకలుగచేసే నిమిత్తం విశ్వవిద్యాలయ గ్రాంట్లు సంఘం ఒక పథకం రూపొందించింది. ఈ పథకం క్రింద ఒక్కొకరికి సాలుకు రూ.4,000ల గౌరవ ప్రతిఫలం, ఇతర ఖర్చులకోసం రూ. 1,000ల గ్రాంటు చొప్పున రెండు సంవత్సరాలపాటు ఇస్తారు. ప్రస్తుతం సంవత్సరానికున్న ఈ పథకంక్రింద ఎన్నికైన వ్యక్తుల పేర్లుకూడా ప్రకటించారు.

జాతీయ టి.బి. సంస్థకు సహాయం

న్యూఢిల్లీ, జూలై 17

బెంగుళూరులోని జాతీయ టి. బి. సంస్థకు 1962-63 లో ప్రపంచ శిశు సంక్షేమ సంస్థనుంచి 110,000 డాలర్లు లభించగలవు.

దేశంలో వంటబొగ్గుకొరత

గృహోపయోగానికై ఏటా 120 మిలియన్ టన్నుల బొగ్గు ఆవశ్యకత

నాగపూర్, జూలై 17

బొగ్గును శుభ్రముచేసే పద్ధతి పనెండు కర్మాగారాలకు. 50కోట్ల వ్యయముతో దేశపు వివిధ భాగాలలో పరిశోధనచేయడానికి భారత ప్రభుత్వము నిర్ణయించిందని జీలీగోరా (బిహార్) లోని కేంద్ర ఇంధన పరిశోధనసంస్థ డైరెక్టర్ డాక్టరు ఎ. లాహిరి తెలిపారు.

డాక్టర్ లాహిరి ఇక్కడి ప్రాంతీయ బొగ్గు సర్వేస్టేషన్‌ను తనిఖీ చేయడానికివచ్చారు. బొగ్గును శుభ్రం చేసే ఈకర్మాగారాల జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ మరియు హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్ ఏర్పరచగలవన్నారు.

కేంద్ర ఇంధన పరిశోధన సంస్థ కార్యకలాపాలు వివరిస్తూ డాక్టర్ లాహిరి నేడు దేశంలో ఇంటి అవసరాలకై వాడుకునేందుకు బొగ్గు కొరత పెరిగిపోతున్నదని మనకుఏటా గృహోపయోగానికై 120 మిలియన్ల టన్నులబొగ్గు కావాలని ఇప్పుడు ఉత్పత్తిఅయ్యే వంటబొగ్గు 2 మిలియన్ టన్నులేనని మిగతా వంటచెరుకు అవసరాలు కర్రెలు మరియు పిడుకలద్వారా తీర్చుకోబడుతున్నదన్నారు. దేశంలోఅడవుల పెంపకానికి క్రమబద్ధంగా కృషిచేయాలని ఇప్పటివనమహోత్సవపు తమాషా వల్ల ఏపనులుకావని అన్నారు.

సుకర్నో హత్యకు యత్నించిన ఇద్దరికి మరణశిక్ష

సింగపూర్, జూలై 17

గత మే 14న ఇండోనేషియా ప్రెసిడెంట్ డా॥ సుకర్నోను హత్య చేయుటకు ప్రయత్నించిన సనూసి (30), కమిల్ (27) అనువారల కిద్దరికి జాకార్తా, మధుర యుద్ధాంతపైకి వ్యాయస్థానం మరణశిక్ష విధించింది. వీరిద్దరు కార్పొరేషనియర్ జియో పార్టీకి చెందినవారే.

జపాన్ మంత్రులందరి రాజీనామాలు

ప్రధాని హయాటో ఇకేడా ఆమోదం

టోకియో, జూలై 17

జపాన్ మంత్రివర్గ సభ్యులందరి రాజీనామాలను ప్రధాని హయాటో ఇకేడా నేడు ఆమోదించాడు.

జూలై 1వ తేదీన హయాటో ఇకేడా లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ యొక్కవర్గ యొన్నికలందు విజయము పొందినందున మంత్రివర్గాన్ని పునర్నిర్మించుటకు వీలుగా మంత్రులందరు రాజీనామాలిచ్చారు. రేపు మంత్రివర్గ పునర్నిర్మాణం జరుగుతుందనిభావించబడుచున్నది

శ్రీ కైలాస శరభయ్య మృతి

సికింద్రాబాద్ ప్రముఖ వ్యాపారస్తులు

సికింద్రాబాద్, జూలై 17

ప్రముఖవ్యాపారస్తుడు శ్రీ కైలాస శరభయ్య నిన్న మరణించారు- శ్రీ శరభయ్య (65) చాలరోజుల నుండి అనారోగ్యులుగా నుండిరి. నూలు రంగులు, వస్త్రాల వ్యాపారంలో అడుగుపెట్టిన ప్రథమ వైశ్యుడు శ్రీ కైలాస శరభయ్య. ఈ వ్యాపారం ద్వారా బాగా డబ్బు గడించాడు కూడ. నూలు వర్తకులు నిన్న దుకాణాలను మూసివేశారు సికింద్రాబాదు టోకువర్తకులు కూడ నేడు సంతాప సూచనగా దుకాణాలను మూసియుంచారు. శ్రీ శరభయ్యకుముగ్గురు కుమారులు, కూతుండ్రు యున్నారు. అంత్యక్రియలు నిన్న సికింద్రాబాదులో జరుపబడినవి

రాష్ట్ర విద్యార్థులకు హిందీభాషా జ్ఞానం

హిందీ మహావిద్యాలయ భవన శంకుస్థాపన సభలో ముఖ్యమంత్రి ఉద్బోధ

హైద్రాబాద్, జూలై 17

నేటి సాయంత్రము విద్యానగర్‌లో నెలకొల్పబడియున్న హిందీ మహావిద్యాలయము భవన నిర్మాణమునకు శంకుస్థాపన జరిపించుచు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జాతీయ భాషగా గుర్తింపబడిన హిందీ భాషలో తగు ప్రావీణ్యమును సంపాదించుటకు దక్షిణ భారతములోని విద్యార్థులు కృషి చేయాలని ఉద్ఘాటించారు.

నేడు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత తరగతులలోనే హిందీ నిర్బంధముగ ఉన్నదనియు అట్లుగాక ప్రాథమిక తరగతులనుండి విద్యార్థులు హిందీ అభ్యసనమునందు తగుశిక్షణ పొందినచో భవిష్యత్తున అఖిల భారత స్థాయిని అన్ని రంగములలో ప్రముఖపాత్ర వహింపగలరని ప్రత్యేకముగ ఉద్బోధించారు. భాషకు సంబంధించిన వివాదములను ముఖ్యమంత్రి గర్హించుచూ శ్రీ సంజీవరెడ్డి భాషాధారణముగ ప్రజలలోఅనైక్యత బయలుదేరిన తాను భాషకన్న ఐక్యతనే యెక్కువ ప్రాధాన్యమిస్తానని వక్కాణించారు ఇంగ్లీషుభాషాప్రాముఖ్యమును గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించుచూ ఇంగ్లీషు భాషా విజ్ఞానము వలన అంతర్జాతీయ వ్యక్తిత్వము కలుగగలదని పేర్కొన్నారు హిందీ మహా విద్యాలయపు కృషిని కమిటీ సేవను ముఖ్యమంత్రి ప్రత్యేకముగ ప్రశంసించారు.

సభకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి. యస్. రెడ్డి అధ్యక్షత వహించారు- విశ్వవిద్యాలయము తరపున సర్వసహాయము హిందీ ఆర్ట్సు కాలేజికి వాగ్దానము చేస్తూ శ్రీ డి- యస్-రెడ్డి విశ్వవిద్యాలయపు ఆటస్థలములు హిందీ మహావిద్యాలయ విద్యార్థులు స్వేచ్ఛగా ఉపయోగించవచ్చునని హర్షధ్వనులమధ్య ప్రకటించారు. భాషావిషయము ప్రస్తావించుచు మున్ముందు ప్రాంతీయభాషలు. హిందీమీడియంలో బోధన కత్యంత ప్రాముఖ్యము వచ్చుటకు తగుచర్యలు తీసుకొనవలెనని ఉద్గరించారు.

సభికులకు విద్యాలయ అధ్యక్షులు శ్రీ పన్నాలాల్ పిట్టి స్వాగతము చెప్పారు- కార్యదర్శి శ్రీ గంగారాం నివేదికను సమర్పించారు. శాసన మండలి చెయిర్మన్ శ్రీ మాడపాటి హనుమంతరావు, డిప్యూటీస్పీకర్ శ్రీ వానుదేవనాయక్ విద్యాలయ కృషికి హర్షిస్తూ ప్రసంగించారు- శ్రీ వినాయకరావు విద్యాలంకార్, శ్రీ రామానందతీర్థ, శ్రీ కృష్ణదత్తు ప్రభృతులు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

(ప్ర వి.)

తూర్పుపాకిస్తాన్‌లో విద్యార్థుల సమ్మె

రాష్ట్రవ్యాప్తంగా జరుపనిర్ణయం

ఢాకా, జూలై 17

చిట్టగాంగ్‌లో విద్యార్థి ప్రదర్శకులపై పోలీస్ లాఠీచార్జి జరిపినందుకు నిరసనగా ఈ నెల 19వ తేదీన రాష్ట్రవ్యాప్త సమ్మెను జరుపడానికి ఢాకా విశ్వవిద్యాలయము, వైద్యకళాశాల, పాలిటెక్నిక్ ఇతర విద్యాసంస్థల విద్యార్థులు నిర్ణయించుకున్నవి.

విద్యార్థులు నిన్న ఒక సభను జరిపి పాకిస్తాన్‌లో సంపూర్ణ ప్రజాస్వామ్య స్థాపనకుగాను ప్రజలు తమతో సహకరించాలని విజ్ఞప్తిచేశారు.

చాముండి కొండనుండి బస్సుదొర్లిముగ్గురిమృతి

మైసూరు, జూలై 17

ఇరవై ఏడుగురు ప్రయాణికులతో ఉన్న ఒక బస్సు యీ సాయంత్రం చాముండి కొండ మీదనుండి క్రిందకిదొర్లిపోయిన ప్రమాదంలో ముగ్గురు చనిపోయారు, 18 గురు గాయపడ్డారు. బస్సుడ్రయివరుగాయపడ్డాడు, కండక్టర్ మాత్రం సురక్షితంగా ఉన్నాడు. గాయపడిన వారికి కృష్ణరాజేంద్ర ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నది.

కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం

ఖిలాయ్ ఉక్కు కర్మాగార సందర్శన

న్యూఢిల్లీ, జూలై 17

రెండురోజులపాటు ఖిలాయ్ఉక్కు కర్మాగారం సందర్శించిన పిమ్మట కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం ఈనెల 16న ఇక్కడకు తిరిగివచ్చారు. అక్కడ ఉన్నసమయంలో ఆయన ఖిలాయ్ ఉక్కుకర్మాగారం అంతాతిరిగిచూచి ఈ కర్మాగారానికి చెందిన ఇంజనీరు సీనియర్ ఆఫీసర్లు, వివిధ విభాగాల ప్రధానఅధికారులు రష్యాదేశపు నిపుణులతో అనేక సమావేశాలు చర్చలు జరిపారు. ఈ సంస్థసందర్భంగా కేంద్రమంత్రి ఖిలాయ్ ఉక్కుకర్మాగారం ఒడుదుడుకులు లేకుండామా, కట్టుదిట్టంగాను పనిచేయడానికి అవసరమైనవిడిభాగాలు కొనుగోలుకు, ఇతర అత్యవసరాలు తీర్చుతోవడానికి ఈ ప్రాజెక్టుకు అవసరమైన విదేశీ ద్రవ్య సహాయం అందజేయ బడుతుందని హామీ ఇచ్చారు.

ఈ కర్మాగార సందర్శనానంతరం తిరిగి వెళుతూ ఇచ్చిన సందేశంలో శ్రీ సి సుబ్రహ్మణ్యం ఇలాఅన్నారు. ఈసారి ఇనుము ఉక్కు వ్యవహారాల శాఖ మంత్రిగా ఇక్కడకు వచ్చి ఈ కర్మాగారం సందర్శించ గలిగినందుకు నాకు సంతోషంగా ఉన్నది. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఈ కర్మాగారం సాధించిన ఘనవిజయాలు నన్నుముగ్ధుణ్ణి చేశాయి. ఇక ఇక్కడ ఉత్పత్తిఖర్చు తగ్గించడానికి కృషిచేయవలసిఉన్నది. ఇదికూడా త్వరలోనే సాధించబడుతుందని ఆశిస్తున్నాను.

ఆందోల్ తాలూకా నాన్‌బ్లాక్ ప్రతినిధి

శ్రీ ఎన్. మల్లారెడ్డి ఎన్నిక

(మా విలేఖరి)

జోగిపేట, జూలై 17

ఆందోల్ తాలూకా నాన్‌బ్లాకు ప్రతినిధిఎన్నిక నేడుఅల్లాదుర్గు రహదారి బంగ్లాలో జరిగి శ్రీ ఎన్. మల్లారెడ్డి 4 ఓట్ల మెజార్టితో గెలిచారు. వీరితో పోటీచేసిన శ్రీ లక్ష్మారెడ్డికి 14ఓట్లు వచ్చాయి. మొత్తం ఓట్లు 82 నాన్‌బ్లాక్ ప్రాంతంలో ఎంతో కృషిచేసినప్పటికి శ్రీ లక్ష్మారెడ్డి ఈ ఎన్నిక విషయంలో గట్టి ప్రయత్నాలు చేయలేదని స్థానికంగా అనుకుంటున్నారు

ఈ ఎన్నికకు డిప్యూటి కలెక్టర్ ఆధ్వర్యం వహించారు.

అఖిల భారత అరబ్ అసోసియేషన్ స్థానిక శాఖ

అధ్యక్షత యీ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటలకు పత్తర్ గట్టిలో నవీ భావాలో

జరిగే బహిరంగ సభకు డా॥ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షత వహిస్తారు

రష్యన్ పాఠకులకు నచ్చేవార్తలు

మాస్కో, జూలై 17

అధికారిణి భర్తలకొరకు గాస్తున్నదనే కథలకంటే కోళ్ళకు పందులను ఎలాబలిపించేయాలనే వార్తలనే రష్యన్ పత్రికా పాఠకులు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇస్తారని ఆనక్తిని కనబరుస్తారని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

అమెరికన్ సంపాదకుల బృందముతో మాట్లాడుతూ క్రుశ్చేవ్ అమెరికన్లే చదువ ఇష్టపడని వార్తల కొన్ని అమెరికన్ పత్రికలు ప్రచురిస్తాయని రష్యన్‌లకు అధికారిణులు భార్తలకొరకు వెదుకుతున్నారని ఆశ ఉతకు లేక ఈగుణాలు కల భర్తలు కావాలన్న వార్తలు వచ్చునని వినికన్నా కొద్దిపెట్టు బడి మరియు శ్రమతో కోళ్ళను పందులను అభివృద్ధిపరచే సమాచారం వారికి కావాలని అదే రష్యన్ పాఠకులకు అమూల్యమైన సమాచారమని వివరించారు.

బాదేపల్లిలో కళాశాల స్థాపన

ప్రయత్నాలకై కమిటీ యేర్పాటు

జడ్‌చర్ల, జూలై 17

ఈమధ్య బాదేపల్లిలో శ్రీ కొత్త శేషులు ఎం ఎల్ ఏ అధ్యక్షతన కొందరు ప్రముఖులు సమావేశమై కళాశాల కమిటి నొకటి యేర్పాటు చేశారు. కమిటీ కార్యదర్శిగా శ్రీ గండం వెంకటస్వామి యెన్నుకోబడినారు.

మహబూబ్‌నగరం జిల్లాలో ప్రస్తుతము అర్ట్సు, సైన్సుకళాశాల ఒకే ఒకటి గద్వాలలోయుంది జిల్లా కేంద్రములో ఒక పాలిటెక్నిక్, వనపర్తిలో మరో పాలిటెక్నిక్ నిర్వహింపబడుచున్నవి. 12 తాలూకాలుగల మహబూబ్‌నగరం జిల్లాలో మరికొన్ని కళాశాలల స్థాపనకు అవకాశమున్నది జిల్లాయంతటికి ముఖ్య వాణిజ్యకేంద్రమైన బాదేపల్లిలో కళాశాలను స్థాపించుటవల్ల యెందరో విద్యార్థులు లాభపడుతారు.

బాదేపల్లి (జడ్‌చర్ల) లో కళాశాలను స్థాపించువిషయమై యేర్పాటు చేయబడిన సైకమిటీకి అధ్యక్షులుగాయుండి మార్గదర్శకత్వం వహించాల్సిందిగా డా॥ బూర్గులరామకృష్ణరావు ఎం. పి నికోరాలని ప్రముఖుల సమావేశంలో నిర్ణయమైంది.

భారత సేనపై ఆఫ్రికా మహిళల దౌర్జన్యం

ఎలిజబెత్‌విల్‌లో 10 వేల మంది రాళ్లు రువ్వి ప్రదర్శనలు జరుపగా పలువురికి గాయాలు

ఎలిజబెత్‌విల్, జూలై 17

ఎలిజబెత్‌విల్ లోరోడ్లపైకిటాంగా సేనల రవాణాను నివారించేందుకు కావలా నిలిచిన భారత సైనికులపై రాళ్ళురువ్వుతూ చుట్టుప్రక్కలగల చెట్లు చేమలూ తగులబెడుతూ నేడు 10 వేలమంది ఆఫ్రికా మహిళలు ప్రదర్శనలు చేశారు- ఈ ప్రదర్శనలు మూడుగంటలపాటు సాగాయి మహిళలు భారతసైనికుల్ని చుట్టుముట్టి వాళ్ళ యూనిఫారాల్ని పట్టి ఊడలాగుతూ వాళ్ళముందు దుమ్ములోపడి దొర్లుతూ రాళ్ళురువ్వుతూ ఉద్రేక పూర్వకమైన నృత్యాలు చేస్తూ ప్రదర్శనలు సాగించారు-

సైనికులవలె ఉక్కుటోపీలు ధరించనందున భారతీయాధికారులు పలువురు గాయపడ్డారు- భారత సైనికులు కాలాలసేపు నిగ్రహం చూపారు ఒక గంటకుపైగా వారేమీ అనలేదు; పిమ్మట ప్రదర్శకుల్ని చెదరగొట్టేందుకు గాలిలోకి ప్రేల్చారు ఈప్రదర్శన సందర్భంగా 7 గురు మహిళలుగాయపడ్డారు.

కటాంగా అధ్యక్షుడు మోనే పోంబే యిద్దరు చనిపోయినట్లే ప్రకటన చేశాడు.

సమితి ఆందోళన

నేడు కటాంగా మహిళల దౌర్జన్యయత్నప్రదర్శనలు వ్యతిరేకిగా జరిగినవి కానీ సమితిసైనికులపై రెచ్చగొట్టే పథకంప్రకారంజరిపించినవనీ నమ్మేందుకాధారాలున్నాయని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. కాల్పులవల్ల చనిపోయినవారని తెలుపబడుతున్న యిద్దరు స్త్రీలకళేబరాల్ని కాల్పులకు గంటముందుగా విలేఖరులకు కటాంగా అధికారులు చూపించారట.

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి కూడా నేటిప్రదర్శనలు సమితిదళాలపై దౌర్జన్యానికి పురికొల్పబడి ఏర్పాటయినవేనని అభిప్రాయం వ్యక్తంచేశాడు- సమితిసేనలు నిగ్రహం ప్రదర్శించినందుకు అభినందించాడు.

వరంగల్, జూలై 17

ఊరగల్లు గ్రామస్థుడు సంగం పంచాయతీ సమితి ఉపాధ్యక్షుడునగు శ్రీ వి- రాజేశ్వరరావు హత్యకాందర్భంగా పోలీసులు నల్గుర్ని అరెస్టు చేశారు- మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలుస్తున్నది. దర్యాప్తు సాగుతున్నది-

స్వచ్ఛంద రక్తదానం

బాడ్‌క్రిజెనాక్‌లోని ఆధునిక కేంద్ర బ్లడ్ బ్యాంకు

బాడ్‌క్రిజెనాక్, జూలై 17

ఇంతకు పూర్వము రక్తాన్ని సేకరించి నిల్వచేయడము ప్రతిచోట ఉండేది- కాని ఇప్పుడు నిల్వచేయడము కేంద్రీకరించడానికి నిశ్చయించారు- సుమారు ముప్పైలక్షల డచ్ మార్కుల వ్యయముతో కేంద్రీయ బ్లడ్ బ్యాంకు నొకదానిని బాడ్‌క్రిజెనాక్‌లో నిర్మించారు. పశ్చిమజర్మనీ కంతటికి ఇది అత్యాధునాతనమైనది-

ఈ రక్తనిధి సంస్థ అత్యాధునాతన వైద్యవిజ్ఞాన విధానాలనుపరించి పర్యవేక్షణ సమన్వితమై అన్ని హంగులతోనూ రూపొందించబడినది- కాలాన్ని రక్తాన్నుంచిగాని లేదా నిల్వయుంచిన రక్తాన్నుంచి గానీ పొడి ప్లాస్మారూపొందించడానికి ఏర్పాట్లు ఉన్నాయి- ఈ పొడి ప్లాస్మాను ఎంతకాలమైనా నిల్వచేయవచ్చును- పూర్వపు పద్ధతుల ప్రకారం తయారు చేసిన దీనిని మూడు వారాలపాటు కంటె ఎక్కువకాలము నిల్వఉండదు- అత్యవసర పరిస్థితులలో రక్తము ఎక్కువ పరిమాణాల్లో కావాల్సినప్పుడు పొడిప్లాస్మా అత్యంత ప్రయోజనకారిగా వుంటుంది-

ప్రమాదాలుజరిగినప్పుడే కాకుండా సాధారణ పరిస్థితులల్లోకూడా పశ్చిమ జర్మనీ రక్తనిధి సంస్థలు ప్రముఖపాత్ర వహిస్తున్నాయి- గుండెకు, ఊపిరితిత్తులకు శస్త్రచికిత్స చేసినప్పుడు రక్తనిధిసంస్థనుండి రక్తాన్ని పొందవలసి అవసరమేర్పడుతున్నది- అందులో ఇటీవల శస్త్రచికిత్స ప్రగతిని సాధించింది- రక్తానికున్న గిరాకీ నానాటికి పెరుగుతుంది. పశ్చిమజర్మనీలోని ఆసుపత్రులలో అప్పుడప్పుడు రక్తపు కొరత ఏర్పడుతునేవుంటుంది- దీనికి కారణము రక్త ప్రదాతల లేమియే- పైగా రక్తపు ప్రదానము చేసే ముందు సుదీర్ఘమైన అనేక నిశిత వైద్యపరీక్షలు జరగాలి- దేశంవాలుగుమూలలో వున్న చికిత్సా కేంద్రాలలో వున్న రక్తనిధి శాఖలు రక్తప్రదాతలనుండి రక్తాన్ని సేకరించి నిల్వచేస్తాయి- ప్రతి మూడుమాసాలకు రక్తప్రదాతలు వచ్చి ఈ కేంద్రాలలో రక్తాన్ని దానము చేస్తారు- వాలుగువందల ఘనపు సెంటిమీటర్ల పరిణామంగల రక్తానికి నలభయి డచ్ మార్కులు పారితోషికంపొందుతారు.

రక్తాన్ని నిల్వ చేయడములో పూర్వపు పద్ధతులలో రెండు ముఖ్యమయిన ఇబ్బందులున్నాయి- అందు ముఖ్యమైనది రక్తము నిల్వ ఉండక చెడిపోవడము- రెండవ ఇబ్బంది అత్యవసర పరిస్థితులలో అవసరానికి కావలసినంత రక్తము లేకపోవడము; ఘోరప్రమాదాలు జరిగినప్పుడు రక్తాభావం వల్ల చాలమంది ప్రాణాలు కోల్పోయారు- ఈసమస్యకు పరిష్కారము మార్గంగా జర్మన్ రెడ్‌క్రాస్ సంస్థ ప్రజలను రక్తదానము చేయమని ఒక విజ్ఞప్తి చేసింది. కంచెనీ నిల్చింది. పోలీసు, మిలిటరీ ఉద్యోగులు ఇంకా అనేక మంది పౌరులు రక్తాన్ని దానం చేసి ఎద్దడిని తగ్గించేరు. ఇక ముందు రక్తాన్ని పొడి ప్లాస్మా రూపములో నిల్వయుంచుతారు. చాల కాలముగా నిల్వయున్న రక్తాన్ని మరల శుద్ధిచేసి మరికొంత కాలము నిల్వయుంచేటట్టు చేయవచ్చును. ఈ కార్యక్రమము అంతా కేంద్రీయ రక్తనిధి సంస్థ నిర్వహిస్తుంది. జరూరు పరిస్థితులలో రక్తాన్ని కావల్సిన చోటకు చేర చేయడానికి హెలికాప్టర్లున్నాయి.

బాడ్ క్రుజెనాక్‌లోనున్న రక్తనిధి సంస్థకు అనుబంధముగా ఒక పరిశోధన కేంద్రము ఉన్నది. ఇందు రక్తానికి సంబంధించిన అనేక వైజ్ఞానిక, సాంకేతిక సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తారు. ఇక ముందు అవసరాలు వరకు రక్తాన్ని నిల్వయుంచవచ్చును-

2 లక్షల టన్నుల బర్మా బియ్యం కొనే నిమిత్తం ఒప్పందం

రంగూన్, జూలై 17

రెండు లక్షల టన్నుల బర్మా బియ్యం కొనడానికయి నేడు ఇండియా-బర్మాలమధ్య ఒప్పందం మీద సంతకాలు జరిగాయి

భారతదేశం తరపున రాయబారి శ్రీ ఆర్. ఎస్. మణీ, బర్మా వ్యవసాయ మార్కెటింగు బోర్డు ఉపాధ్యక్షుడు కర్నల్ చిన్ మ్యోంగు బు సంతకాలుచేశారు. 2 లక్షల టన్నులలో 1966 టన్నుల బియ్యం ఈవరకే నౌకలో పంపబడ్డాయి. మొత్తం నష్టయిఅంతా 1962వంటమండే జరుగుతుంది.

అసలు ఇండియా 8 లక్షలటన్నుల బియ్యాన్ని కొనడానికి సిద్ధపడింది గాని బర్మా అంతమొత్తం బియ్యము యివ్వడానికి అవకాశం లేదని తెలిపింది. ఉభయదేశాల మధ్యగల అయిదేండ్ల ఒప్పందం ప్రకారం 1958-60 మధ్య ఇండియా 30 లక్షల టన్నుల బర్మాబియ్యాన్ని కొన్నది.

మధ్యప్రదేశ్ మాజీ హోంమంత

డాక్టర్ ఎం. కె. పండిట్

ప్రిన్సిపాల్ మెడికల్ కాలేజి

మొహతెమీం ఉస్మానియా ఆసుపత్రి (పెథెడ్) ఇట్లు వ్రాయుచున్నారు: నేను గత కొలది దినములలో డాక్టర్ ఎ. ఖాన్ గారితో కలియుట తటస్థించినది. వారిచే నా కంటి పరీక్ష చేయించితిని. ఎందుకన నా కంటి అద్దములవలన బాధ కెదురుచుంటిని. నా కంటి పరీక్ష చేసినందుకు గాను వారు తృప్తి కలిగి ఆనందము చేకూరినది. మంచిగా పరీక్షించిరి. వీరు కంటి పరీక్షలో చాలా నేర్పరి అనుటలో ఏలాంటి సందేహంలేదు. వారు రెఫ్రాక్షన్ టెస్టు (కంటి పరీక్ష దేయు నీకటిగది) లో చాలా నేర్పరి నేను నా మిత్రులద్వారా వారి సంగతి విని నా వయస్సుకు అనువగు మంచి అద్దములు ఇవ్వగలరని నమ్మితిని నా నమ్మకము నిజమని రుజువైనది. వారు పరీక్షించి ఇచ్చిన అద్దములు ఇప్పుడు వాడుచున్నాను. చాలా నమ్మకమైనవి. నా కండ్లకొరకు వారు ఇచ్చిన మందు చాలా లాభకరమైనది. వీరి ప్రతి పని ప్రతిభావంతముగా ఉండునని నా అనుభవమువల్ల తెల్పుచున్నాను. వీరు తమ ప్రతిభతో చాలా కాలము ప్రజాసేవ చేయుదురు గాక యని దేవుని ప్రార్థిస్తున్నాను. రెఫ్రాక్షన్ అనునది ఒకకళ, మరియు డాక్టర్ గారు ఈ కళలో అనుభవముగల ఉపాధ్యాయుడు.

సం॥ ఎం. కె. పండిట్,
(ఎం. ఎ. ఎం. ఆర్. సి. పి. డి. ఎం. టి. బి. డి)
కాచీగూడ, స్టేషన్ రోడ్,
హైదరాబాద్.

కందెనెల్లి లంబాడీకాలనీ ప్రారంభోత్సవం

రాష్ట్రీ లఘుపరిశ్రమల మంత్రిచే

హైదరాబాదు, జులై 17

కాందూరు పంచాయతీకి చెందిన కందెనెల్లి గ్రామములో నెలకొల్పబడ్డ లంబాడీ కాలనీకి రాష్ట్రీ లఘుపరిశ్రమల మంత్రి డాక్టరు ఎం-ఎస్- లక్ష్మీనర్సయ్య యీ నెల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భములో కందెనెల్లి గ్రామస్తులు రాష్ట్రీ మంత్రి డా॥ ఎం-ఎస్- లక్ష్మీనర్సయ్యకు ఘనముగా స్వాగత మిచ్చారు. హైదరాబాదు జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ఎం. మాణిక్యరావు రాష్ట్రీమంత్రికి కాలనీలోని వివిధ ప్రాంతాలను చూపారు.

ప్రారంభోత్సవమునకు హాజరైన ప్రముఖులు కాలనీలో మామిడి మొక్కలను నాటారు. కాలనీ ప్రారంభోత్సవ సందర్భములో జరిగిన సభకు హైదరాబాదుజిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. భీమ్ రెడ్డి అధ్యక్షత వహించారు.

ఫ్రాన్స్‌కు ప్రత్యేక అణ్వాయుధ దళం

ప్యారిస్, జులై 17

పశ్చిమ ఐరోపా రాజ్యాలు అణ్వాయుధ దళం ఏర్పాటుగూర్చి ఒక ఒప్పందానికి రావడములో విఫలమైనందున ఫ్రాన్సు స్వయముగానే అట్టి దళాన్ని ఏర్పాటు చేసుకొనుటకు నిర్ణయాన్ని తీసుకున్నదని ఫ్రెంచి పార్లమెంటులో ప్రధాని జార్జెస్ పాంపిడో తెలిపారు.

బెంగుళూరులో ఎ. ఎస్. సి మేళా

బెంగుళూరు, జులై 17

బెంగుళూర్‌లోని దక్షిణ పైనిక మండల కేంద్రంలో ఇటీవల ఎ.ఎస్.సి మేళా ఏర్పాటు చేయబడింది- ఇది రెండు రోజులు జరిగింది. ఈ సందర్భంగా విశేషం కల్పించే అనేక రకాల కాలాలు ఏర్పాటు చేశారు- ప్రావీణ్యం ప్రదర్శించే రకరకాల కాలాలు ఏర్పాటు చేశారు. ప్రావీణ్యం ప్రదర్శించే రకరకాల ఆటలు కూడా ఉన్నాయి-గుర్రపు పందాలు, పైలట్ స్కూటీలు మొదలైనవాటి మూలముగా మంచి కాలాలు కూడా వచ్చాయి. ఎ-ఎస్-సి-కేంద్రం(దక్షిణ) తాలూకు మహిళా సంక్షేమ క్లబ్బు ఏర్పాటు చేసిన విశేష ప్రదర్శనకు జనం బాగా వచ్చారు-

ప్రదర్శన చట్టూ మూడుమైళ్ళ దూరం నడిపిన రైళ్ళలో పిల్లలు సరదాగా ఎక్కి తిరిగారు- ఇక తినుబండారాల సంగతి చెప్పనే అక్కర్లేదు- బిరియాని, మాంసం, కుర్మా, కబాబ్ తాందూరి రొట్టెలు పెట్టినవి పెట్టినట్లుగా ఎగిరిపోయాయి- వీటి మూలముగానూ టీపాత్రలు, మిఠాయి దుకాణాల మూలముగానూ బాగా డబ్బువచ్చింది- సైనికులు, వారి కుటుంబాలకు విశేషం కల్పించే అనేక కాలాలు ఏర్పాటు చేశారు- ప్రావీణ్యం ప్రదర్శించే రకరకాల ఆటలు కూడా ఉన్నాయి-గుర్రపు పందాలు, పైలట్ స్కూటీలు మొదలైనవాటి మూలముగా మంచి కాలాలు కూడా వచ్చాయి. ఎ-ఎస్-సి-కేంద్రం(దక్షిణ) తాలూకు మహిళా సంక్షేమ క్లబ్బు ఏర్పాటు చేసిన విశేష ప్రదర్శనకు జనం బాగా వచ్చారు-

శుభకృత్ సం॥ ఆషాఢ బ॥ పాడ్యమి
వ 2-48 ఉ పా ఉ 8-18
ఉ వ 11-55 మొ: 1-24 వరకు
(శాలివాహన శకము: 27-4-1884)
18-7-1962 బుధవారము

> "భూతదయయు నన హంకారాతిశయముఁ గలుగు విమలుఁడప్రాయశ్చిత్తాతురుఁడు సువె విధులు సునీతములైనను దృఢాత్మ నిష్ఠకతమునన్."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 జులై 1962

బుధవారము

పాకిస్తాన్ పాలకుల మత మౌఢ్యము

—[·]—

పాకిస్తాన్ రాజకీయాలను గురించి వినవచ్చుచున్న వార్తలు పరిశీలకులకు ఆశ్చర్యాన్ని కలిగించునట్టివిగా ఉంటున్నాయని చెప్పవచ్చును. చిత్ర విచిత్రమైన పరిణామాలు పాకిస్తాన్ రాజకీయాలయందు పొడగట్టుచున్నవి. ఇటీవల పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో కొందరు సభ్యులు చేసిన వాదనలన్ను, ప్రసంగాలను చదివినప్పుడు కొద్ది రోజులనుండి సవ్వడిచేయకుండా ముకుళించుకొనియున్న మత దురహంకారపు విషసర్పాలు తిరిగి బుసలు కొట్టుచున్నవా యను అనుమానము కలుగుచున్నది. పాకిస్తాన్‌లో రాజకీయాలు, మతము అభేదమైనట్టివి. పాకిస్తాన్ రాజకీయాలకు ప్రాతిపదిక మరియు ప్రాణము, మతము. అక్కడి రాజకీయాలను మనము మతమునుండి విడదీయలేము. ఆ యూబ్ ఖాన్ ఆవిష్కరించిన రాజ్యాంగ చట్టము ఇస్లామ్ మతము అభ్యుదయాన్ని, పటిష్ఠతను, ప్రాబల్యాన్ని ఉద్దేశించుచున్నది. పాకిస్తాన్ ఇస్లామ్ రిపబ్లిక్; ఈ ఇస్లామ్ రిపబ్లిక్‌లో ముస్లిమ్ మతానికి చేటుతెత్తి మొక్కని రాజకీయ పక్షాలకు యెంత మాత్రమును స్థానము లేదు; ఇది అత్యుక్తికాదు; పాకిస్తాన్ రాజ్యాంగ చట్టములో యీ విషయము అక్షరాల ఉల్లేఖించబడియున్నది.

అయితే ఒక విషయాన్ని మనము విస్మరించరాదు; మన ప్రధాని శ్రీ జవహర్‌లాల్ ఒక సందర్భాన చెప్పినట్లు పాకిస్తాన్‌లో గూడ కొందరు మత రాజకీయాలకు దూరముగా మసలేవారు లేకపోలేదు. కాని యీ కొందరు లౌకిక దృష్టి కలిగిన వారైనా ధైర్యముగా, స్వేచ్ఛతో తమ అభిప్రాయాలను ప్రజలలో ప్రచారముగావించు కొనగలుగు పరిస్థితులు యీనాడు పాకిస్తాన్‌లో లేవు. అయినప్పటికిని అందరు వితండవాదుల దుర్భ్య. అందరు మత మూఢులు, మూర్ఖులమధ్య ఒక సిద్ధరయినా సావాసించి వివేకవంతమైన మాటలు మాట్లాడుచుండుట అభినందనీయము. ఇందుకు ఉదాహరణముగా యిటీవల పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో ఇస్లామ్ మతమును అంగీకరించని, లౌకిక రాజకీయ పక్షాలపైగల నిషేధాన్ని తొలగించవలెనని ఒక సభ్యుడు ప్రసంగించిన ఉదంతాన్ని పేర్కొనవచ్చును. ఇస్లామ్ మతమును అంగీకరించని వారికి, కనీసము యే మతముతోను రాజకీయముగా సంబంధము లేనివారికి ఒక రాజకీయ పక్షముగా యేర్పడి తమ రాజకీయ అభిప్రాయాలను వెల్లడించుకునే హక్కును పాకిస్తాన్ రాజ్యాంగ చట్టము ప్రసాదించుటలేదు. మరి లక్షలాది ముస్లిమేతరుల గతి యేమిటో, వారి హక్కుల రక్షణకు దిక్కేమిటో పాకిస్తాన్ పాలకులు నిర్వచించరు. ఇది "స్వేచ్ఛా ప్రపంచము"లోని ఒక దేశపు రాజ్యాంగ చట్టము యొక్క నిజస్వరూపము!

ఇంకా పాకిస్తాన్‌లో నియంత ఆయూబ్ ఖాన్ అమలు జరుపుచున్న ప్రాతిపదిక, ప్రయోగాత్మక ప్రజాస్వామ్యములో జరుగుచున్న విందులు చాలా కలవు. పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకి ఖురాన్ సిద్ధాంతాల ప్రకారముగా తగు సలహాలను యిచ్చుటకు ఒక మతప్రవక్తల సలహా సంఘముగూడ యేర్పడనున్నది. ఖురాన్‌లోని సూత్రీకరణలకు, ప్రవచనాలకు వ్యతిరేకముగా జాతీయ శాసనసభలో యేశాసనమును ఆమోదించుటకు వీలులేదు. ఇంత కఠినముగా, యింత నిష్ఠాగరిష్ఠతతో ఖురాన్‌ను యీఆధునిక పరిస్థితులలో అనుసరించుటకు, అన్వయించుటకు అవకాశమున్నదా లేదా అను విషయము పాకిస్తాన్ పాలకుల బుద్ధికి తట్టుటలేదు. ఈనాడు ప్రపంచములో మరియే ముస్లిమ్ రాజ్యము ఖురాన్‌ను యింతగా పట్టుకొని ప్రాకులాడుట లేదు. ఈ విచిత్రము జరుగుచున్నది ఒక్క పాకిస్తాన్‌లోనే; ఈవిధముగా పాకిస్తాన్‌లో పవిత్రమైన ఖురాన్ అవహేళన పాలవుచున్నదని ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరములేదు.

—

మత్స్య పరిశ్రమాభివృద్ధి

న్యూఢిల్లీ, జులై 17

గ్రామ ప్రాంతాలలో ఒక క్రమపద్ధతిలో మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నారు.

గ్రామ ప్రాంతాలలో మత్స్యపరిశ్రమాభివృద్ధి, విస్తరణలను తీసుకోదగు వివిధ చర్యలను సమగ్రంగా వివరించే ఒక నమూనా 'ఛార్టును' కేంద్రసమాజాభివృద్ధి పంచాయతీ రాజ్యం, సహకార మంత్రిత్వ శాఖ సమాజాభివృద్ధి బ్లాకులలో పనిచేసే మత్స్యపారిశ్రామిక విస్తరణ శాఖోద్యోగులకు పంపింది.

—

కామన్‌వెల్తు దేశాల విద్యార్థులకు విందు

లండన్, జులై 17

లండన్‌లోని గిల్డ్‌హాల్‌లో జులై 4వ తేదీన జరిగిన విందులో కామన్‌వెల్తు దేశాలకు చెందిన 305 మంది విద్యార్థులు పాల్గొన్నారు-అందరూ బ్రిటన్‌లో యిప్పుడు విద్యాభ్యాసం చేస్తున్నవారు-

విందుతరువాత జరిగిన సభకు కామన్‌వెల్తు విద్యాసహకార్య ఉపకారవేతనముల సంఘం-అధ్యక్షుడు స్కూర్ బకో ప్రభువు అధ్యక్షత వహించారు-విందులో పాల్గొన్నవారిలో భారతీయ విద్యార్థులుకూడా ఉన్నారు బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డు మాక్మిలన్; వారిభార్య డచ్‌లోటీ మాక్మిలన్ గౌరవ అతిథులుగా విందుకు వచ్చారు- కామన్‌వెల్తు వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండ్స్ లండన్‌లోని శ్రీలంక హైకమీషనరూ భారత డెప్యూటీ హైకమీషనర్ కూడా వచ్చారు విందుకు.

ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు

తొలి సంవత్సర ఫలితాలు

హైదరాబాదు, జులై 17

గత ఏప్రిల్ - మే నెలల్లో ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా మరియు శిక్షణ రాష్ట్రీ బోర్డు జరిపిన ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు మొదటి సంవత్సరం పరీక్షలో ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు: వీరిలో మైనింగ్ ఇంజనీరింగ్ న్యూ రూల్స్ మరియు ఫిషరీస్ టెక్నాలజీ మరియు నావిగేషన్ చేర్పబడలేదు:-

ప్రథమ శ్రేణి: 13 45 65 212 18 77 78 91 99 300 1 19 31 34 35 36 38 42 44 46 47 48 49 50 51 52 55 56 57 58 61 78 79 84 85 87 88 436 50 51 69 84 99 522 24 25 28 32 39 47 48 61 68 92 95 643 46 48 49 53 55 62 65 70 78 99 711 16 23 46 47 48 49 52 54 55 67 70 73 77 78 83 86 87 90 92 96 97 98 99 802 6 8 9 16 19 21 24 25 26 28 31 45 50 71 72 75 80 81 82 83 89 90 99 902 3 6 7 12 27 28 31 36 37 39 49 52 54 55 60 61 62 67 69 72 73 81 82 83 84 1015 35 44 73 75 77 84 1116 63 78 98 1205 15 36 43 57 58 81 82 83 84 85 89 91 1302 9 10 11 12 16 18 31 35 57 64 65 69 71 72 75 76 81 87 1402 3 6 9 10 11 39 57 1502 5 21 22 42 48 54 86 91 99 1600 2 22 25 43 50 84 92 96 97 1728 30 86 88 92 93 1800 16 31 38 46 56 57 68 72 73 74 75 78 86 96 1900 11 17 97 98 2001 2 3 4 6 9 15 23 24 25 27 29 32 37 38 39 41 42 43 45 47 48 49 51 52 53 54 57 58 59 60 63 64 74 76 81 84 87 88 90 91 2108 9 11 29 65 68 69 98 99 2259 69 71 2305 31 2416 62 65 77 82 2522 31 34 61 62 64 66 68 69 74 77 79 81 88 94 95 2626 37 43 74 99 2715 19 మరియు 2724.

ద్వితీయ శ్రేణి: 4 5 8 11 14 16 17 18 21 23 28 29 30 31 32 34 37 38 39 41 43 44 46 47 48 52 53 54 56 59 62 67 70 73 76 84 87 88 89 90 91 99 100 3 5 8 9 10 13 14 15 17 24 25 26 30 35 36 37 38 39 40 41 51 59 67 72 74 86 89 90 92 94 99 201 4 5 6 16 19 20 22 23 66 67 69 73 74 75 76 79 80 83 84 85 95 98 302 12 16 18 21 23 26 37 41 43 53 54 59 65 67 70 71 74 76 80 82 408 10 18 22 30 32 35 37 39 46 49 53 58 59 62 53 68 81 86 89 93 94 95 97 501 3 4 6 8 13 15 16 27 29 30 33 34 36 37 41 51 56 62 63 91 94 613 14 15 16 20 21 23 24 30 31 34 35 45 51 54 57 61 68 69 72 73 77 86 87 88 92 98 701 2 3 4 6 9 13 15 17 19 20 21 22 28 36 42 44 45 50 51 53 56 58 68 69 72 74 76 81 91 94 803 7 10 11 13 14 23 27 30 35 38 48 52 60 62 64 65 67 70 73 74 76 77 86 87 91 92 93 94 96 908 10 15 19 21 23 24 25 29 32 35 38 41 44 47 48 50 57 63 65 70 71 75 76 78 80 85 88 96 99 1010 11 13 14 15 17 18 19 20 21 24 26 27 28 29 33 37 38 39 40 42 46 47 48 52 53 54 55 56 58 59 60 61 62 63 65 68 69 70 72 74 78 79 80 87 88 89 91 92 93 94 98 2701 2 3 5 6 7 9 14 17 20 25 26 27 34 36 46 47 50 52 55 56 58 59 61 63 64 2857 58 97 మరియు 2901.

ఒక సబ్జెక్టులో మాత్రమే తప్పిన వారు:

ఇంగ్లీషు: 7 22 58 68 72 82 104 28 31 50 52 91 203 59 87 94 305 6 8 24 30 63 66 69 72 93 412 28 47 82 83 514 26 45 59 60 64 65 72 81 625 26 27 29 32 36 39 44 47 50 52 56 58 64 66 75 76 80 81 82 83 85 89 91 93 94 705 24 34 38 57 60 61 62 63 65 79 89 95 800 1 4 12 18 22 37 39 40 44 68 85 88 97 98 900 1 11 20 26 33 42 51 56 59 64 66 68 79 86 1032 36 57 64 67 71 83 91 96 98 1100 15 17 18 21 34 53 64 66 67 72 77 81 85 93 1203 7 12 14 17 19 22 24 29 30 48 50 51 52 53 55 59 73 77 79 80 86 88 90 92 94 95 96 97 1301 15 17 19 20 24 25 29 33 38 43 48 49 50 68 74 77 80 82 85 89 93 1400 1 4 17 18 31 32 47 58 76 89 1527 39 40 45 47 51 60 90 1601 47 54 79 81 86 87 1701 6 11 20 24 44 56 61 72 75 1823 48 97 1908 42 64 65 2010 44 65 2110 28 32 41 44 47 53 61 77 80 81 86 87 90 96 2202 4 5 18 19 23 25 26 27 28 30 31 33 48 49 55 56 58 65 73 77 90 94 96 2303 6 20 24 25 29 41 45 50 65 73 77 78 82 92 93

(నివరిపేజీ చూడుడు)

3వ తరగతి నుంచి 2వ భాషగా ఇంగ్లీషు బోధన

రాష్ట్రీ విద్యామంత్రి సూచన

హైదరాబాదు, జులై 17

విశ్వవిద్యాలయవిద్యనుప్రాంతీయ భాషలో బోధించాలన్న వివాదము పాఠశాలలలో మూడవ తరగతినుంచి రెండవభాషగా ఆంగ్లభాషను బోధించాలన్న రాజీసూత్రంతోముగుసరుచుటవల్ల సమసిపోయిందని రాష్ట్రీ విద్యామంత్రి శ్రీ వి.వి.జి. రాజు నిన్న చెప్పారు. మూడవ తరగతి నుంచి పిల్లలకు ఆంగ్లభాష బోధించుటవల్ల రానిలో వారికి మంచిపునాదియేర్పడటమేకాక తద్వారా పాశ్చాత్య విజ్ఞానము, క్రమశిక్షణ అలవరచుకొనుటకు వీలేర్పడగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన. కలకత్తాలోని ఇండియన్ స్టాటిస్టికల్ యిన్‌స్టిట్యూట్ హైదరాబాదులోని ఎకనమిక్సు ఇండియన్ ఇన్‌స్టిట్యూటు సంయుక్తంగా స్థానిక యిన్‌స్టిట్యూటులో ఏర్పాటు చేసిన సాయంకాలపు శిక్షణ తరగతులకు విద్యామంత్రి శ్రీ వి.వి.జి. రాజు నిన్న సాయంత్రం ప్రారంభోత్సవము చేస్తూ మూడవ తరగతి నుంచి రెండవ భాషగా యింగ్లీషునుచేర్చాలని యిటీవల శాసన సభ్యులు సూచించటం జరిగిందన్నారు.

విశ్వవిద్యాలయ బోధనాభాషగా ప్రాంతీయ భాషతోపాటు ఇంగ్లీషుకు కూడ స్థానము యివ్వాలన్న ప్రతిపాదనను విశ్వవిద్యాలయాలకు శాసన సూచించినట్లు విద్యామంత్రి చెప్పారు. ఈ సలహావల్ల విశ్వవిద్యాలయ బోధనాభాషపై తలెత్తిన సమస్య పరిష్కారంకాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారాయన-

ఇన్‌స్టిట్యూటు అధ్యక్షులు ఖాన్ బహదూర్ శ్రీ సి. బి. రావూర్యాలా మాట్లాడుతూ యీ సంస్థ 1959లో నెలకొల్పబడిందన్నారు. నాటినుంచి నేటివరకు సంస్థ చేసిన కృషిని సాధించిన ప్రగతిని ఆయన వివరించారు. కలకత్తాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూటు అధిపతిడా॥ వి.ఆర్. రావు ప్రసంగంలో శాసన యీ కార్యక్రమములో పాల్గొనుటకు ఇక్కడకువచ్చామన్నారు. కలకత్తాలో తమసంస్థచేసిన కృషిని ఆయన వివరించారు. హైద్రాబాదులోని ఎకనమిక్సు యిండియన్ యిన్‌స్టిట్యూటు డైరెక్టరు శ్రీ ఎస్.వి. అయ్యర్ వందన సమర్పణ చేశారు.

(ఎ.ఎన్ ఎస్.)

—

మైసూర్‌లో పంచాయత్‌రాజ్ చిహ్నాలు

తనకేవీగోచరించలేదని

సమాజాభివృద్ధి మంత్రి ప్రకటన

బెంగుళూరు, జులై 17

పార్లమెంటు ఉద్దేశించిన "పంచాయత్‌రాజ్" చిహ్నములేవి మైసూరు రాష్ట్రములో తనకు గోచరించలేదని కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి శ్రీ ఎస్. కె. దే గత సాయంత్రము ఇచట అన్నారు.

మైసూర్ రాష్ట్రపంచాయత్‌రాజ్ పరిషత్తు ప్లీనరీ సమావేశములో శ్రీ దే ప్రసంగిస్తూ రిలో జులై పాటు మైసూరు రాష్ట్రీ పర్యటన జరిపిన తరువాత తాను పై నిర్ణయానికి వచ్చినట్లు తెలియ జేశారు.

మూడు పొరుగు రాష్ట్రాలలో పంచాయత్‌రాజ్ పనిచేయు విధానమును పరిశీలించుటకు అధికార, అనధికార సభ్యులతో ఒకచిన్నకమిటీని ఏర్పాటు చేయాలని, కమిటీ సిఫార్సుల నాధారముగా తీసుకుని రాష్ట్రములో పంచాయత్‌రాజ్ విధానాన్ని అమలు పరచాలని శ్రీ దే సూచించారట.

ప్రధాని శ్రీ నెహ్రూ పంచాయత్‌రాజ్ సమ్మేళనాన్ని మొన్న ప్రారంభించారు. మైసూరులో పంచాయత్‌రాజ్ పనిచేయు విధానములో అధికారుల జోక్యము చాలా యుందని శ్రీ నెహ్రూ అభిప్రాయపడ్డారు.

—

పెరూలో సైనిక ప్రభుత్వం?

లిమా, జులై 17

పెరు మంత్రి వర్గం రాజీనామా పై సైనిక సాయకత్వం పెరుప్రభుత్వాన్ని వశపరచుకోగలదని వదంతులు బయలు దేరుతున్నాయి.

త్వరలోనే సైనిక మంత్రివర్గము ప్రకటింపబడవచ్చునని రాజకీయ పరిశీలకులు ఊహాగానం చేస్తున్నారు-

పశ్చిమ ఇరియన్ సమస్యపై సంప్రదింపులు

జకార్తా, జులై 17

పశ్చిమ ఇరియన్ సమస్యపై డచ్ ప్రతినిధులతో సంప్రదించుటకు విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియోను రక్షణశాఖ ఉపమంత్రి లెఫ్టినెంటు జనరల్ పిటాయిత్‌ను రేపు వాషింగ్‌టన్‌కు పంపుతున్నామని ప్రసిడెంట్ సుకర్నో నేడు తెలిపాడు.

జమైకా ఉగాండాలకు స్వాతంత్ర్యం

బిల్లులకు బ్రిటిష్ పార్లమెంటు ఆమోదం

లండన్, జులై 17

వెస్టు ఇండీస్ దీవులగు జమైకా ట్రినిడాడ్ టొబాగోలకు ఆగస్టులోను బ్రిటిష్ తూర్పు ఆఫ్రికా రక్షణ ప్రాంతమగు ఉగాండాకు అక్టోబర్‌లోను స్వాతంత్ర్యమిచ్చే బిల్లుల బ్రిటిష్ పార్లమెంట్ నిన్న ఆమోదించింది. బ్రిటిష్ పార్లమెంటు ఎగువసభ హౌస్ ఆఫ్ లార్డ్సు జమైకా ఇండిపెండెన్స్ బిల్లును ఆమోదించింది. ఇక దీనికి రాజముద్ర పడటం మాత్రమే మిగిలి ఉన్నది. ట్రినిడాడ్ టొబాగోలకు సంబంధించిన బిల్లు రెండవ పరిశీలనను హౌస్ ఆఫ్ లార్డ్సు పూర్తిచేసింది- బ్రిటిష్ విదేశాంగ శాఖ అండర్ సెక్రెటరీ లార్డ్లార్న్స్ డౌన్ జమైకా ట్రినిడాడ్ టొబాగో అమెరికా రక్షణ సంస్థలో చేరగలవన్నారు-

—

గ్రామాలలో 10 వేల ఇళ్లు

తృతీయప్రణాళికా కాలంలో

న్యూఢిల్లీ, జులై 17

గ్రామవసతి సౌకర్యాలను పెంపొందించడానికి తృతీయ ప్రణాళికా కాలములో కేంద్ర అజ్మాయిషీ క్రింద అమలుజరిగే గ్రామ గృహ నిర్మాణ పథకాలక్రింద 10 వేల ఇళ్లు నిర్మించడానికి నిధులపెట్టారు. ఈ పథకం ప్రస్తుతానికి 5 వేల గ్రామాలకే పరిమితం చేయబడింది. ఈ పథకాల నిర్వహణకు యిచ్చే సహాయం రు. 12 న్నర కోట్ల నుంచి రు. 25 కోట్లకు పెంచబడింది. గ్రామ ప్రాంతాలలోని 5 కోట్ల 40 లక్షల ఈ గృహాలలోమా 5 కోట్ల ఇళ్ళు పూర్తిగా పునర్నిర్మించవలసిలేక గట్టి మరమ్మతులు చేయవలసిన అవసరము వున్నది. భూములులేని వ్యవసాయ కూలీలకు నివేశన స్థలాలుఇవ్వడానికి 5 కోట్ల రూపాయల గ్రాంటు మంజూరైనదని కేంద్ర నిర్మాణాలు, గృహాలు,సరఫరాల శాఖమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా వెల్లడించారు.

—

ఇంటిఇల్లాలు యంత్రాలు

హనోవరు, జులై 17

పశ్చిమ-జర్మనీలో సామాన్య గృహిణి వంటింటిలో ఏ పనిచేయాలన్నా యంత్రాన్ని ఉపయోగిస్తుంది. యంత్రాలు విద్యుత్సహాయంతో పని చేస్తాయి. యూరపుదేశం అంతటికి అత్యంత నవభాగరకమైన యంత్రాలు పశ్చిమ జర్మనీలో పెద్దనగరాల్లో సామాన్య కుటుంబీకులుపయోగిస్తున్నారు. ఇటీవల జర్మన్ గృహిణి సంఘం సాగించిన పరిశీలనలనుబట్టి ఈ వివరాలు బయల్పడినవి

పశ్చిమ జర్మనీలో నూటికి నలభైవంతుల ఇళ్ళల్లో పదార్థాల్ని నిల్వ చేసుకునే రిఫ్రిజరేటర్లున్నాయి. నగరాల్లో ఈ సంఖ్య నూటికి అరవైకి పైకి పోయింది. దీనిఫలితంగా సంసారము చేసుకునే సామాన్య గృహిణులు ఇక ప్రతిరోజూ బజారు చేయవలసినవని ఉండదు. ఏదో వారానికి రెండు సార్లు బజారుకు వెళ్ళితే సరిపోతుంది. శావశ్యినంత కాలం కల్పివస్తుంది. ఒక రిఫ్రిజరేటర్లో శాక ఇంచు నేలను తుడిచే వ్యాక్యూం క్లీనర్లు, బట్టలు ఉతుకుకునే యంత్రాలు వంటి అనేకం ప్రతి మూడు జర్మను సంసారాల్లో ఒకదానిలో కానవస్తాయి.

.....

చమురువాయువు

పశ్చిమ జర్మనీలో భారీఉత్పత్తి

డుస్సెల్‌డార్ఫ్, జులై 17

ఇకముందు సంవత్సరానికి ఇరవై కోట్ల ఘనమీటర్లు పరిమాణం గల చమురు వాయువు పశ్చిమ-జర్మనీలో ఉత్పత్తి అవుతుందని అంచనా ఎగువ బవేరియాలోనూ,ఉత్తర జర్మనీ పల్లపు ప్రాంతాల్లోనూ, ఎగువరైను నది ప్రాంతంలోనూచమురువాయుసంపద విరివిగా కలదు. ఈ చమురువాయువు ఉత్పత్తి పశ్చిమ జర్మనీ గిరాకీని తట్టుకోలేక నవారా ప్రాంతాలనుండి దిగుమతి చేసుకుంటున్నది. పశ్చిమజర్మనీలోని పెద్దనగరాల్లో పూర్వపు కృత్రిమ వాయు సంస్థలన్నీ ఈనవాజముగా లభించు ఈచమురువాయువును ఉపయోగించే లాగున తమ తమ యంత్రాల సామగ్రిని మార్చుకుంటున్నాయి.

.....

అల్జీరియా క్లిష్టతలు

అల్జీర్స్, జులై 17

అల్జీరియా రాజకీయ విశేషాల గూర్చి త్వరలో ఒక అంగీకారం కుదరకపోతే తాము రాజీనామా చేస్తామని అల్జీరియా తాత్కాలిక విదేశాంగ మంత్రి ఎమ్- సాద్ దాహ్లాబ్ తెలిపారు

అల్జీరియా నాయకత్వంలో పొరుపులు వచ్చిన సంగతి పత్రికా పాఠకులు ఎరుగుదురు.

పొగలేని బొగ్గు

నగరవాసుల ఆరోగ్య రక్షణకు దోహదం

హనోవరు, జులై 17

సూర్యరశ్మి కోట్లకొలది ప్రజలకు ఆరోగ్య శక్తిని ప్రసాదిస్తుంది. కాని మహానగరాల్లో పరిశ్రమలు దట్టంగా ఉన్నచోట ఫ్యాక్టరీ పొగ, మసి ఈ కిరణాల్లో సగానికి పైగా మింగివేస్తాయి. నగర ప్రాంతాలలో సూర్యరశ్మి ఏ కొద్దియో భూమి తేరుతుందన్న మాట. ప్రపంచ వాణిజ్యగు మూలలనుంచీ ఈ విషయంలో అందోళనకరమైన వార్తలు వస్తున్నాయి. నేడు గాలి అంతా కలుషపూరితమై మానవాళి ఆరోగ్యానికి భంగం కలుగజేస్తున్నది. ఒక పశ్చిమ జర్మనీ విస్తీర్ణంలోనే సుమారు పదిలక్షల టన్నుల ధూళి, మసి, గని నేలను తేరుచున్నదని పరిశోధకులు అంచనా వేసేరు. అందులో రూర్ నది ప్రాంతంలోని గాలి మరీ కలుషితమై విషపూరితంగా ఉందని కనుగొన్నారు.

ఈ గడు సమస్యను తట్టుకోవడానికి జర్మన్ రూర్ నేలబొగ్గు త్రవ్వకం పారిశ్రామిక వ్యవస్థ ఉపాయాలు కనిపెట్టింది. పొగ, ధూళిపైకి రానివ్వని ఇంధనాలు రూపొందించి గాలి కలుషపూరితం గాకుండా చూసేరు. జర్మనీసాధించినఇంధనాల విషయంలో సమాచారంకాలానిఇతర యూరపు దేశాలనుండియు; ఇండియా, పాకిస్తాన్‌లనుండియు జాబులు వచ్చాయి. ఈ సందర్భంలో ఇమిడియున్న మూల సూత్రాలు కొత్తవని శాకపోయినప్పటికీ కార్యసాధన అత్యధిక వ్యయంతో కూడినది. ఇప్పుడు రూపొందించిన క్రొత్త పద్ధతికి అంత ఖర్చుగాదు. పైగా సులువుగా ఆచరించవచ్చును.

జర్మన్ నేలబొగ్గు త్రవ్వకం పారిశ్రామిక వ్యవస్థ సాధించిన విధానం మూడు అవస్థలలో అవలంబింపబడుతుంది. మొదటి అవస్థలో నేలబొగ్గును ఎండబెడతారు. రెండవ అవస్థలో ఎండబెట్టిన దానికి చమురు కలుపడం వల్ల నీటిని ఆకర్షిస్తుంది. మూడవ అవస్థలో సల్ఫైడ్ కలిపి అచ్చులు పోస్తారు. సల్ఫైడ్‌లైన కాగితం, కలప గుజ్జు పరిశ్రమలలో వ్యర్థ వస్తువుగా లభిస్తుంది. ఈ అచ్చుల్ని తేమ ప్రదేశాలలో నిల్వయ ఉంచినప్పటికినిలకారం కూడ చెడక పాడవవు. వీటి విశిష్టత ఏమిఅంటే కాల్చినప్పుడు పొగనివ్వవు మసికారదు. సాధారణ పొయ్యిలలోనూ, స్టౌలలోనూ ధారాళంగా ఉపయోగించవచ్చును. ఇట్టి పద్ధతులు ఇంకను మెరుగుపర్చడానికి పరిశోధనలు సాగుతూనే ఉన్నాయి. ఇంతకీ ఈ ప్రయత్నమంతా నగరవాసుల ఆరోగ్యమును రక్షించడానికని మరువరాదు.

వీధులలోనూ, రాస్తాల్లోనూ రద్దీ ఎక్కువవడంవల్ల ధూళిలేని గాలి కలుషపూరితమవుతున్నదని విదేశీ విజ్ఞానులు, జర్మన్ విజ్ఞానులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇట్టి అభిప్రాయానికి ఆధారాలు లేవని పరిశోధన పూర్వకంగా తేలింది. సాధారణ ఇళ్ళల్లోఉపయోగించేపొయ్యి,స్టౌలలో బొగ్గుగాని, మాడెగాని వినియోగవుతున్నది. వీటినుండి బయల్వెడలే పొగ, మసి మొత్తం గాలి కలుషపూరితంలో నూటికి నలభై రెండు పాళ్ళు ఫ్యాక్టరీలది ద్వితీయ స్థానం. రాస్తా రద్దీవల్ల నూటికి ఇరవై రెండు పాళ్ళు అనికూడ పరిశోధనల ఫలితంగా తేలింది. పొగలేని బొగ్గుగృహాల్లోనూ పరిశ్రమలలోనూ ఉపయ

కళ్ళద్దాల సగరం

1948 వ సంవత్సరం మొదలు కాని ప్రపంచ ఆరోగ్యసంస్థచేత ప్రతి ఏప్రిల్ మాసంలో జరుపబడుతున్న ప్రపంచ ఆరోగ్యదినం ఈ ఏడాది ప్రపంచ పరిశ్రమలంగా అంధత్వ నివారణకు అంకితం చేయబడింది-

మానవుని కండ్ల పరిరక్షణకు కండ్లద్దాలు ఒక ముఖ్యసాధన-తత్కండ్లద్దాలను తయారుచేసే ఒక పెద్ద యంత్రాగారం చెకొస్లావాకియాలో ఉన్నది దీనిలో సాలీన 2,500,000 కళ్లజోళ్లు ఉత్పత్తి చేయబడుతున్నాయి-ఇది హాలెండు, ఆస్ట్రియా, టర్కీ, స్కాండినేవియన్ దేశాలు, సోవియట్ దేశం మొదలైన 50 దేశాలకు కండ్లద్దాలను యెగుమతి చేస్తున్నది-

నేడు ఒకులాని పిలవబడుతున్న యీయంత్రాగారం న్యాస్కో అనే పట్టణంలో ఉన్నది-1895లో యీ యంత్రాగారం వియన్నానుండి దాని ఆప్టికియజమాని అయిన విల్ హెల్మ్ ఎకోస్టీన్ చేత యీ ప్రాంతానికిమార్చబడింది-కండ్లద్దాలు, బైనోమిటర్లు మొదలైనవి దీనిలో ఉత్పత్తిచేయబడుతూ ఉండేవి-సంఘంగా యేర్పడిన కార్మికులకు యెక్కువ వేతనాలను యివ్వనవసరం లేకుండా స్వేదరైతులను దోచుకోవచ్చునన్న ఉద్దేశ్యంతో అకడు యంత్రాగారాన్ని యిక్కడకు మార్చాడు-

మొట్ట మొదటి యంత్రాగారం రెండవ ప్రపంచయుద్ధం చివరిరోజుల్లో జర్మన్లకూ, పురోగమిస్తున్న అమెరికన్ సైన్యాలకుమధ్య పోరాటంజరిగినప్పుడు సంపూర్ణంగా ధ్వంసమైపోయింది-న్యాస్కో పౌరులు తమ పరిశ్రమను సజీవంగా ఉంచుకోవాలని గట్టి పట్టుదలతో పనిచేయబట్టే అక్కడ మళ్లీ ఉత్పత్తి ప్రారంభమయింది-చాలామంది కొత్త కార్మికులు వచ్చారు-

1950 లో యీ యంత్రాగారం కొత్తభవనంలోకి మార్చబడటంతో ఒక కొత్తశకం ప్రారంభమయింది- కార్మికులు ఉత్పత్తిని అవకుండానే అదివారాల్లో యంత్రాలను కొత్తభవనంలోకి మార్చారు-

ఒకులాలో తయారయ్యే వస్తువుల్లో ముఖ్యమైనవి డయోప్ట్రిక్ అద్దాలు- వాటికి రిమ్ములనుకూడా తయారుచేస్తుంది-అటుతర్వాతతుర్నోవ్‌లోని డయోప్టా యంత్రాగారంలో అవి రిమ్ములో అమర్చబడతాయి-ఆరోగ్యభీమాక్రింద కళ్ళద్దాలు ఉచితంగా యివ్వబడుతాయి గాబట్టి ఈయంత్రాగారం ఆరోగ్యశాఖక్రిందకి వస్తుంది-

ఈ యంత్రాగారం చలనకళ్ళద్దాలనూ, మోటారుసైకిళ్ళు నడిపేవారు, కార్మికులు కండ్లకు రక్షణగా పెట్టుకొనే కళ్ళద్దాలలోకూడా ఉత్పత్తి చేస్తుంది. మందులకోసం ప్లాస్టిక్ సీసాలు, కాస్మాటిక్ ఆడేవారికోసం ప్లాస్టిక్ శరీరస్తాలాలు, మోటారుసైకిళ్లు స్కూటర్లకు విండ్‌స్క్రీనులు యీ యంత్రాగారంలో ఉత్పత్తి అవుతున్నాయి-

ఇక్కడ ఉత్పత్తి అయ్యేకళ్ళద్దాలు అనేక డిజైనుల్లో, అనేక స్టయిల్‌లలో తయారవుతున్నాయి-యుద్ధానంతరపు మొదటి సంవత్సరాల్లో మూడురకాల కళ్ళద్దాల ఫ్రేములే ఉత్పత్తి చేయబడుతుండేవి, కాని యిప్పుడు 45 రకాల ఫ్రేములు తయారవుతున్నాయి-రోల్డ్‌గోల్డు ఫ్రేములు, రకరకాల రంగుల సెల్యులాయిడ్ ఫ్రేములు తయారవుతున్నాయి-ప్లాస్టిక్ ఫ్రేములను ప్రపంచానికి మొట్టమొదటగా పరిచయం చేసింది ఓకులాయంత్రాగారమే-

న్యాస్కోకు యుద్ధానంతరంపుట్టినవారిసంఖ్య, అంతకు పూర్వంనుండీ ఉంటున్న వారి సంఖ్యకంటే యెక్కువ అందువల్ల సహజంగానే. యిప్పుడు యంత్రాగారానికి డైరెక్టర్‌గా ఉంటున్న 48 సంవత్సరాల ఓక్లాప్ హార్నీ ఇక్కడికి యుద్ధానంతరం వచ్చిన వారిలోవాడే-అతడు ఫ్లెజెన్‌లోని కోక్లాడా యంత్రాగారంనుండి న్యాస్కోకు 1948 లో వచ్చాడు-ఆయన న్యాస్కోకు సంబంధించిన సమస్యలన్నిటినీ గుర్తించి క్షుణ్ణంగా తెలుసు-

ఓకులా యంత్రాగారంలో యాంత్రికీకరణ ఒక ప్రత్యేకమైన పద్ధతిలో కొనసాగుతూ ఉన్నది- ఇటువంటి యంత్రాగారానికి కావలసిన యంత్రాలను తయారుచేసే ఇంజినీరింగు యంత్రాగారాలు బహుకొద్దిగాబట్టి ఓకులా కళ్ళద్దాల యంత్రాగారం తన అవసరాలను తానే చూచుకొనవలసి వస్తుంది-

అందువల్ల ఒకులాకు స్వంతమైన సైన్సెస్ షాపు ఉన్నది. ఈషాపు అభివృద్ధి అనేక కొత్తరకాల యంత్రపరికరాలను తయారుచేసింది-వీటి ద్వారా కార్మికుల (పరిలో 70 శాతం స్త్రీలే) శారీరకశ్రమ బాగా తగ్గుతున్నది-

ఈయంత్రాగారం తనకు కావలసిన ప్రవీణులకు తానే శిక్షణనిస్తుంది-1947 మొదలుకొని యీ యంత్రాగారం ఒక ఎపెంటిస్ పాఠశాలనడుపుతున్నది-స్థానిక సెకండరీ సాంకేతిక పాఠశాలలో శిక్షణపొందేందుకు కార్మికులకు ప్రోత్సాహం యిస్తుంది-

వెనుకబడిన తరగతుల సంక్షేమం

న్యూఢిల్లీలో జూలై 20న రాష్ట్ర మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, జూలై 17

వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమ కార్యక్రమాలను గురించి చర్చ జరిపేందుకు రాష్ట్ర మంత్రుల సమావేశాన్ని యీ నెల 26 వ తేదీన న్యూఢిల్లీలో కేంద్రీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యేర్పాటు చేస్తున్నారు.

ఈ సమావేశంలో వీలైతే రాష్ట్రాల ముఖ్య మంత్రులే పాల్గొనాలనీ, అప్పుడు యీ సమావేశపు చర్చకు ప్రాముఖ్యం వచ్చి నిర్ణయాలకు ప్రాధాన్యం లభిస్తుందనీ కేంద్రీయాంగ మంత్రి ఒకకేళిఖలో రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశారు- వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవహారాలు చూస్తున్న రాష్ట్ర మంత్రులనుకూడా యీ సమావేశానికి ఆహ్వానించారు.

ఇదివరకు 1960 అక్టోబరులో యిట్టి సమావేశం ఒకటి జరిగింది.

ఈసమావేశంలో ప్రధాన చర్చనీయాంశం షెడ్యూల్డు ప్రాంతాలు షెడ్యూల్డు జాతులను గురించి ధేబర్ సంఘం సమర్పించిన నివేదిక.

వెనుకబడిన తరగతులంటే షెడ్యూల్డు కులాలూ 2. షెడ్యూల్డు జాతులూ 3. మాజీ నేరస్త జాతులూ మొదలైనవారు.

వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాలకు తృతీయ ప్రణాళికా కాలంలో రు. 144 కోట్లు కేటాయించారు-అందులో రు. 60.12 కోట్లు షెడ్యూల్డు జాతులకూ, రు. 40.42 కోట్లు షెడ్యూల్డుకులాలకూ, రు.12.40 కోట్లు షెడ్యూల్డులోంచీ తీసివేసిన జాతులకూ, ఇతరులకూ, రు.1.25కోట్లు సాధారణ పథకాలకూ కేటాయించారు-

అంధత్వం అనేది పరిసరములో పిల్లలకు మాత్రమే రావలె నవేదమీ లేదు- ఏ వయస్సులోని వారికైనా రావచ్చు- ముఖ్యంగా ఇంటినీ, పిల్లలనూ చూచుకునేబాధ్యతలు గల గృహిణికి అంధత్వంవస్తే....

గుడ్డి దాన్ని అయ్యేప్పటికి నా

వయస్సు 45 సంవత్సరాలు. లాభం లేదని సర్జన్ చెప్పేప్పటికి నా మీద నాకే అసహ్యం వేసింది. నాకే కాదు ఏటేటా కొన్నివేల మందికి ఇటువంటి ఉపద్రవం సంభవిస్తున్నదని తెలుసుకున్నందువల్ల ప్రయోజనమేమిటి? నేను గుడ్డిదాన్ని ఎందుకని అంటానా? ఇదే నా కలవరము.

ఆస్పత్రి నుంచి ఇంటికి తిరిగివచ్చేప్పటికి నామీద నాకే కోపం పుట్టుకొచ్చినది. మొదట్లే ఓపికగా తూర్పోవాలి- నా పనులన్నీ ఎవరో ఒకరు చేసిపెట్టాలి- నా కుటుంబంలోని వారందరికీ నేనంటే చాలా ప్రేమ వాత్సల్యాలున్నయ్- అందరూ నాకు సహాయపడుతున్నారు అయినా వారి సానుభూతి నాకు ఓదార్పు నివ్వదు- అందులోనూ గడచిన వారు! అంతులేని నిరాశే! ఇతరులపై ఆధారపడవలసిన దుస్థితి- ఇవి వారికి అర్థం కావాలవు-

చిన్న చిన్న పనులే ఎక్కువ చీకాకు కలిగించేవి నాకు- సహాయం లేకుండా దుస్తులు వేసుకోలేను- తిండి తినలేను- కావాలనిపించి నప్పుడు కప్పు టీ చేసుకోలేను- ఎవరు చేతికో అంటిపెట్టుకోకుండా వీధులలో నడవలేను- వీటన్నింటిలోనూ నడుస్తూంటే ఎందులోనో పడబోతున్నాననో లేక పోతే దేనికో ముఖం కొట్టుకో పోతున్నదనే భావం ఎక్కువ వేధించేది. చేతులు ముందుకుచాచి తలను అటుకక్కూ ఇటుకక్కూ తిప్పుతూ నడిచేదాన్ని- ఎందుకీ బ్రతుకూ అనిపించేది-

అంతలో స్థానిక కౌన్సిల్ నుంచి సంక్షేమ శాఖాధికారిణి ఒకామె నా వద్దకు వచ్చినది. నావంటి వారికి పనులు నేర్పే శిక్షణ కేంద్రాన్ని రాయల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది బ్లయిండ్ ఆధ్వర్యాన గ్రామాలలో నిర్వహిస్తున్నారని ఆమె చెప్పినది.

వెళ్లామను కున్నానని చెప్పలేను- వెళ్ళాలనిపించ లేదు నాకు. కానీ నా కుటుంబంలోని వారు వదిలిపెట్ట లేరు- నన్ను తత్ఫలితంగా కొన్ని వారాల తరువాత ఒక రైలులో ప్రయాణం చేయవలసి వచ్చినది. భయం! ఆందోళన! నా పని మీ కానుకూలదీ ఎవరికీ తెలియదనేశింత- ఆ అనుభవం అంతా గుర్తొస్తున్నది. చీల్ బరీ గ్రాండ్‌లో ప్రవేశించిన తరువాత కొద్ది నిముసాలకే నేను కోలుకొనడం ప్రారంభమైనది-

ప్రిన్సిపాల్ గదిలో టీ తాగుతున్నారు- నన్ను అక్కడికి తీసుకువెళ్ళిన నా కుమార్తెతో స్నేహితుని వలే కులాసా ఖబుర్లు చెబుతున్నాడు ప్రధానాధ్యాపకుడు-

ఇట్లా చెప్పారు ఆయన: కొద్ది వారాలలో మీకు ఆశ్చర్యం కలుగుతుంది నమ్మండి, మీ అమ్మను మీ ఇంటికి పంపించిన తరువాత మీరు ఎవరైనా ఆమెకు సహాయ పడుతామంటే ఆమె ఒప్పుకోరు- అంత కులాసాగా తిరిగివస్తారు ఇంటికి ఆమె-"

అంతా చెత్త అనిపించినది నాకు- "బాగా చెబుతున్నారు- మీరు గుడ్డివారు వారు కనుక గుడ్డికవం గురించి చాలా చమత్కారాలు చెప్పవచ్చు" అన్నాను-

ఆయనవన్నారు- ఆశ్చర్యపడ్డానని! ఇట్లా చెప్పారు: "అక్కడే పొరపాటుపడ్డారు- నేను గుడ్డి వాడినే-"

మొదటి సారిగా మిణుకు మిణుకు మనే ఆశాజ్యోతి కనిపించినది-

ఇల్లు వదిలి బయటికి వెళ్లేప్పుడు ప్రారంభంలో మందు నడిచేవారి చెట్టు పట్టుకుని నడిచేదాన్ని, కాని, ఆ తరువాత మెల్లిమెల్లిగా ఇంట్లో గదులన్నింటి బొమ్మలనూ మనస్సులో ఊహించుకొని ఇంట్లో నడవడం నేర్చుకున్నాను, ఆ తరువాత తోటలోకీ-కొన్నివారాల తరువాత గ్రామంలోని దుకాణమునకూ వెళ్ళగలిగాను-

తిండితినడం ఇదివరకంతటి ఉత్కృష్టం కాలేదు- ఎందుకనంటే ఆ కేంద్రంలోనివారందరూ నావంటివారే-కనుక దేనినైనా పారబోస్తే ఇతరులు ఏమని అనుకుంటారోననే భయంలేదు- ఒకనాటి ఉదయం కేంద్రంలోని ఉద్యోగి "ఏమండి ఇవాళ్ళ మీరు చాలాబాగా కనిపిస్తున్నారు- మీ తల్లి చక్కగా దువ్వినట్టున్నది- మీరే దువ్వుకున్నారా" అనేప్పటికి ఎంత సంతోషపడ్డానని !!

తోటలో వర్క్‌షాప్‌లున్నయ్ నరదా పనులూ, ఇంటిపనులను నేర్చుకునే శిక్షణ- తేలికగా కొయ్యసామాన్లను తయారు చేసి బహుమతిగా ఇంటికి పంపించితే ఎంతో సంతోషం కలిగినదని ప్రియులకు బహుమతి ఇచ్చేశక్తి నశించితేగాని అది ఎంత సంతోషమైనదీ అర్థం కాదేమో! వీటన్నింటికీ ఏమొచ్చేగాని వంట ఇంటిలోనే నాటివిలం మళ్ళీ ప్రారంభమైనది నిజంగా- వంట చెయ్యలేకపోవడం మిగతా వాటన్నింటికంటే ఎక్కువబాధ కలిగించినది కాదు-

నావంటివారు పొయ్యిదగ్గర తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ నేర్చినది ఉపాధ్యాయిని-జాగ్రత్తగా, తుణ్ణంగా పని చేయడానికి కావలసిన వ్యవధిని సమకూర్చుకోడం నేర్చుకొనడంతో వంట అంతా చాలా తేలిక పని అనిపించినది- కానీ, కుతూహలం గా ఉండకపోతే పండేదిఅని బాధపడకేశానిని- ఇక్కడ కావలసినదికూడా వ్యవధి అని తెలుసుకున్నాను- వండవలసిన కూరగాయల వంటిపాటిని మూడేసిసార్లు కడిగేదానిని-

అంటే మనసంతా లగ్నపరచి పని చేయడం జాగ్రత్త,కుతూహల- ఈ మూడూ అవసరమన్న మాట- వృద్ధాప్యంలో కూడా యీ జాగ్రత్తలు అవసరమే కదా-చిక్కులలో పడకుండా ఉండేందుకు కొంచెం ముందుచూపుతో మసులుకొనాలిగదా!

నేను కోలుకొనడం అనేది అద్భుతము అయితే కావచ్చు-నా దృష్టిలో మాత్రం అంతే కానీ అకస్మాత్తుగా కష్టపడకుండా కోలుకున్నానని అనడములేదు-చాలా నిస్పృహ కలిగిన సంఘటనలు చాలా జరిగినవి- తోటి అంధుల సహాయమూ, కేంద్రంలోని అధికారుల నైపుణ్యముల ఫలితంగా మళ్ళీమళ్ళీ సాధన చేసినాను- 11 వారములు పట్టినది- అయితే అప్పుడు చాలా నిబ్బరంగా చేతులు ముందుకు చాచకుండా రాగలిగినాను ప్రపంచములోనికి-

మరి నా కుటుంబంలోని వారు కూడా బాలా సంగతులు నేర్చుకొనవలసివచ్చినది. ఏదో ఆవయవ లోపం ఉన్నా, నేను వారి వంటి వారినేననీ ఎక్కువ కాదు- తక్కువ కాదనీ గ్రహించవలసి వచ్చినది. పడద కుర్చీలో పడుకోపెట్టడం నామీద ప్రేమకు చిహ్నం కాదని తెలుసుకోవలసివచ్చినది- ఎందుచేతనంటే నాకు కావలసినది- నేను ప్రయోజకురాలినీ, మామూలు మనిషినీ ఇతరులు గ్రహించడము.

భారతదేశంలోని టిబెటన్ శరణార్థులు

పునరావాసకల్పన సమస్యలు

న్యూఢిల్లీ, జూలై 17

భారతదేశంలోని టిబెటన్ శరణార్థుల సంఖ్య సుమారు 88,200 వారి పునరావాస కల్పనకు భారత ప్రభుత్వము ఇంతవరకూ రు. 1,08,00,000 ఖర్చు పెట్టింది.

1959 మే నెలలో శరణార్థులు టిబెట్ నుంచి భారతదేశానికి రావడము మొదలుపెట్టారు. ఇప్పటికి కొద్ది మంది వస్తూనే వున్నారు. భారతదేశానికి వచ్చిన వారిలో ఒక దజను మంది మాత్రం టిబెట్‌కు తిరిగి వెళ్ళారు. భారతదేశంవచ్చిన ఈ శరణార్థులెవ్వరినీ టిబెట్‌కు తిరిగి వెళ్ళాలని భారత ప్రభుత్వాధికారులెవ్వరూ వారిని ఒత్తిడి చేయలేదు.

టిబెటన్ శరణార్థులందరికీ భారత ప్రభుత్వం నుంచీ తిండి, బట్ట, వసతి యిస్తూనే వున్నది- 1959 మేలో అస్సాంలోని మిస్సమారివద్ద, పశ్చిమ బెంగాలులోని బుక్సావద్ద, తర్వాత డల్‌హౌసీవద్ద శరణార్థి శిబిరాలను ఏర్పాటుచేసింది. ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబులలో కూడా చిన్నచిన్న శిబిరాలుఏర్పాటు చేసింది. టిబెటన్‌లు వస్తుతః కష్టపడి పనిచేసేవారు కావున, వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలుకలిగే పద్ధతిలో పథకాలు తయారుచేశారు.

సుమారు 8000 మందికి వ్యవసాయ భూములలో పని కల్పించబడింది- మైసూరు రాష్ట్రంలోని పెరియపట్నా తాలూకాలో 3,000 మంది శరణార్థులకు భూవసతి కల్పించారు. ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో 5,000 మందికి భూవసతి కల్పించారు- లడక్‌లోని వ్యవసాయ భూములు 4,000 మందికి యివ్వడానికి భారత ప్రభుత్వం తల పెట్టింది- వీరినివ్యవసాయ దారులుగా స్థిరపరిచే దీర్ఘకాలిక ప్రణాళికలకు తోడు తాత్కాలిక ప్రాతిపదికపై వారికి రోజువారీ పని యివ్వబడుతున్నది. సుమారు 10,000 మంది శరణార్థులకు రోడ్ల నిర్మాణం పని యివ్వబడింది.

చేతివృత్తులు, తన్నుతరహా పరిశ్రమలు వడ్రంగం, కమ్మరం, కుమ్మరిపని దర్జీపని, పాదరక్షల తయారీలలో శిక్షణ యివ్వడానికి ఏర్పాట్లు జరిగాయి- సుమారు 15 మంది టిబెటన్ బాలికలకు నర్సు, దాయాల శిక్షణ యిచ్చారు-

ఈ శరణార్థులకు పాఠశాలలకు వెళ్లే పిల్లలు మొత్తం 3,000 దాకా వున్నారు- కేంద్ర విద్యామంత్రి అధ్యక్షుడుగా దలైలామా, ప్రభుత్వప్రతినిధులు సభ్యులుగా టిబెటన్ విద్యా సంఘం నెలకొల్పబడింది- ఆ సంఘం సిమ్లా, ముసూరీ, డార్జిలింగ్‌లలో మూడు పాఠశాలలను నిర్వహిస్తున్నది. ధర్మశాలలో దలైలామా సోదరి 300 మంది టిబెటన్ బాలల సంరక్షణ భారం స్వీకరించింది- భారత ప్రభుత్వము జారీకవసరమైన ఆహార పదార్థాలు, వసతి, యితర సౌకర్యాలను కల్పిస్తున్నది.

టిబెటన్ శరణార్థుల మత సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది- టిబెటన్ శాస్త్రాన్ని అధ్యయనంచడానికి, దానిని భారతీయ విశ్వవిద్యాలయాలలో బోధించడానికి భారత ప్రభుత్వంలాంటివి పదిహేళ్లో పిల్లలను, 26 స్కూలర్ పిల్లలను యిస్తున్నది.

విదేశ ధర్మ సంస్థలనుంచీ, ప్రజలనుంచీ ధర్మ సంస్థలనుంచీ వీరి నిమిత్తం వచ్చే సహాయం భారతదేశంలోని కేంద్ర సహాయ సంఘంద్వారా జరుగుతున్నది- భారత రెడ్‌క్రాస్ సంఘం లాంటి కొన్ని సంస్థలు సహాయం చేస్తున్నాయి.

లిటిల్ అండమాన్ దీవిలో ఓంగే జాతి

పోర్ట్‌బ్లెయిర్‌కు 85 మైళ్ళ దూరములో ఉన్న లిటిల్ అండమాన్ దీవి ఓంగే జాతికి ఆలవాలం ఆలవాలం- శతాబ్దాల పూర్వం పాతరాతియుగం మనుష్యులవలె ఉంటారు ఈ జాతివారు వీరికి ఆధునిక వాసన ఏమాత్రం తగ్గలేదు- వీరు ప్రపంచంలో అక్కడక్కడ ఇంకా మిగిలిఉన్న ఆదిమ జాతుల సంతతికి చెందినవారు- ఈఓంగే జాతి వారిలో ఇతర ప్రజలు సంపర్కించడంవల్ల ఎటువంటి మార్పు గానీరాలేదు- మొన్న మొన్నటివరకూ వీరికి లోపాపు పనిముట్లు ఉపయోగించడం బొత్తిగా తెలియదు. వారు యీవాటికిన్నీ గడ్డం చేసుకోడానికి పదునైనపారి ముక్కలు ఉపయోగిస్తున్నారు-

ఈజాతి దాదాపు నశించిపోవడానికి సిద్ధముగా ఉన్నది-భారతప్రభుత్వ మానవశాస్త్ర సర్వేశాఖ కొద్ది సంవత్సరాలక్రిందట పరిశీలన ప్రారంభించి ఉండకపోతే ఈజాతి విషయం ఆధునికులకు తెలిసేదే కాదు-ఆధునిక ప్రపంచానికి తెలియకుండానే ఈజాతి క్రమముగా నశించిపోయి ఉండేదే-

ఓంగేజాతిని గురించిన పూర్తి సమాచారం యింకా సేకరించడం జరగలేదు-కాని అనేక సంవత్సరాల కృషి ఫలితంగా వారి జీవిత విధానాన్ని గురించి తుణ్ణంగా కొన్ని విషయాలు తెలిశాయి-

కొద్ది సంవత్సరాలక్రిందట ఈ సర్వే ప్రారంభించినప్పుడు ఈ దీవిలోతట్టు ప్రాంతాలను గురించి ఏమీ తెలియదు-కొంతమంది ఓంగేలు ప్రతికూలంగా ఉండడంచేత లోపలికి వెళ్ళడానికే భయంగా ఉండేది- అండమాన్లలో ఓంగేజాతివారే కాక జరావా సెంటినెలీస్ జాతులవారు కూడా ఉన్నారు-వీరు ఇతరులంటే శత్రుత్వం ప్రదర్శించడమే కాదు, ఒక్కొక్కమారుగ అతిథిపణంగాకూడ ప్రవర్తిస్తూ ఉంటారు-అందువల్లనే వీటితో ఇంతవరకు బైటవారికెవరికీ పరిచయం చేసుకోవడం సాధ్యంకాలేదు- మానవశాస్త్రజ్ఞులు ఇతర సాంకేతిక సిబ్బంది కలిసి 1952లో అతికష్టంమీద సరసంచారంలేని మహారణ్యాల గుండా లిటిల్ అండమాన్ తూర్పుతీరాన్ని పశ్చిమతీరాన్ని వరకూ ప్రయాణంచేసి ఈజాతితో పరిచయం సాధించారు-

నీగ్రోజాతికి చెందిన ఈ ఓంగేలు బలంగా పొట్టిగా ఉంటారు- జుట్టు నల్లగా ఒత్తుగా ఉంటుంది-వారికివ్యవసాయం తెలియదు- ఆహారంకోసరం వారు వేటాడతారు- చేపలు పడతారు- ఇవికాక వర్షం కందమూలాలు, తేనె కూడా వారి ఆహారమే- జారోకరకం శంఖాలతో నీళ్ళుత్రాగుతారు- ఓంగో జాతి స్త్రీలు చాలీచాలని గడ్డితో చేసిన నట్లుండే అచ్ఛాదనం చుట్టుకొంటారు-

ఈ ఓంగే జాతివారు ఎక్కడా స్థిరంగా నివసించరు- ఒక్కో ప్రదేశములో కొద్దికాలంపాటు గడిపి మళ్ళీ మకాం ఎత్తేస్తుంటారు- వసతిని మిత్తం వారు అందరికీ కలిపి ఉమ్మడిగుడిసెలు వేసుకుంటారు-ఇవి ప్రధానంగా కోస్తా వెంట ఉంటాయి- కొన్ని కొన్ని పాకలు కలిపి ఒకచోట వేసుకుంటారు-వీటిలో ఎన్ని కుటుంబాలు ఉంటే అన్ని చక్కలుంటాయి- ఈ చక్కలకు దగ్గరగా పగలూ, రాత్రి చిన్నచిన్న సెగళ్ళు వెలుగుతూ ఉంటాయి- చలిబాధ నుంచి నరక్షించుకోడానికి వారికీ సెగళ్ళు తప్ప మరేమీ అక్కర్లేదు- ఈ ఉమ్మడి గుడిసెలవల్ల వారికి మరో ప్రయోజనం కూడా ఉన్నది- ఓంగేజాతి వారిలో ఒక వింత ఆచారం ఉన్నది- చనిపోయిన వారిని ఆ పాకల్లో వారి ప్రక్కలక్రింద పాతి పెడతారు. అల్లా చేస్తే మృతిచెందిన వ్యక్తి ఆత్మబంధువర్గానికి దగ్గరగా ఉంటుందని బ్రతికి ఉన్న బంధువులకు రక్షణకల్పిస్తుందనీ, ఆత్మ తన పూర్వపు శరీరాన్ని విడిచి ఎక్కువ దూరం వెళ్ళలేదనీ వారి మూఢ విశ్వాసం.

ఆహార నియమాలు

ఓంగేజాతివారి ఆహారపు అలవాట్లలో ఒక విశేషమేమంటే వీరికి ఉప్పుగిట్టదు- చుట్టూరా ఉప్పునీరున్న ద్వీపంలో వీరు నివసిస్తున్నప్పటికీ వీరు ఉప్పు ముట్టరు- పైగా అది ఆరోగ్యానికి భంగకరమైనదని వారి విశ్వాసం.

లిటిల్ అండమాన్ చుట్టూరా దేవులు దండిగా లభిస్తాయి- మొగవాళ్లు విల్లంబు బాణాలతో చేపల్ని వేటాడతారు- స్త్రీలు రెండేసి వలలు కలిపి జాడుతూ నీళ్ళలో ఈచేపలను పడతారు- సముద్ర జలాలతో దొరికే ఇతర జలజంతువులనూ, తాబేళ్ళను కూడా వారు పంట్రలోలలతో వేటాడి పట్టుకొంటారు.

వారు తేనె, అనేక రకాల పళ్లు, కాయలే కాక్కు మొదలైన వాటిని ఆరోగ్యకరమైన ఆహారంగా స్వీకరిస్తారు- పంది మాంసం వారికి అత్యంత రుచికరమైన ఆహారం- ఇది అక్కడ పుష్కలముగా లభిస్తుంది. మత్తు కలిగించే మద్య పానీయాలు వారెరుగనే ఎరుగరు- సారా కాయడం వారికి తెలియదు.

వంటపాత్రలు - కుండలు

కొన్ని సంవత్సరాల క్రితంవరకూ, వీరు వంట చేసుకోడానికి అక్కడే తయారైన కుండలు ఉపయోగించేవారు- ఇందుకు సర్వేలో సాక్ష్యం లభించింది- కాని అవి ఇప్పుడు ఉపయోగంలోలేవు- గత ప్రపంచ యుద్ధ సమయంలో ఖాళీ పెట్రోలుడబ్బాలు కోళ్లలుగా అండమాన్ తీరాలకు కొట్టుకొని వచ్చాయి- వీరు కొన్నింటినిఉపయోగించుకోగా ఇంకా ఎన్నో ఇప్పటికీ అల్లాగే మిగిలిపోయి ఉన్నాయి- ఓంగేలు ఆ డబ్బాలను మధ్యకు రెండుగాకోసి వాటిని వంట పాత్రలుగా వాడుకొన్నారు. ఫలితంగా వారు వెనక వాడుకుంటూ వచ్చిన కుండలు పాత్రలు క్రమంగా అదృశ్యమయ్యాయి- మళ్ళా అవి వాడకంలోకి వచ్చే అవకాశాలు కన్పించడం లేదు.

శరీరాలకు రంగులు అలంకరణ

అనేక ఇతర ఆదిమ జాతుల మాదిరిగానే ఓంగే జాతివారు కూడా శరీరాలకు రకరకాలుగా రంగులలో అలంకరించుకొంటారు- కడుపునిండా తృప్తిగా భోజనం చేశాక వారికి శరీరాలకు రంగులు పేనుకోవడమే పని, ఈ పని అంతా వారి స్త్రీలు చేస్తారు. మైమరచి నిద్రపోతున్న భర్తల శరీరాలపై వీరు రంగులతో రకరకాల అలంకరణలు చేస్తారు.

స్త్రీల భావనా చాతుర్యాన్ని బట్టి ఈ అలంకరణల నమూనాలు కూడా అప్పుడప్పుడుమారుతుంటాయి. వీరికి వివిధరంగులు ఇష్టమే అయినా ఎక్కువగా ఎరుపురంగు వాడతారు ఈఅలంకరణ అంతా కేవలం అందానికే కాదు. ఇది అనేక రకాల జబ్బులు రాకుండా నివారించడానికి రక్షే అనికూడా వారిభావన.

కుక్కలపై ప్రీతి

ఓంగే జాతివారికి కుక్కలంటే చాలఇష్టం. వీటిని పెంచడం ఈ దీవికి బర్మాదేశపు దొంగ రవాణాదారులు తీసుకొనివచ్చి ఉంటారని విశ్వసించబడుతోంది. సుమారు గత 30 సంవత్సరాలలో జాతిసంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఇప్పుడు లెక్కపెడితే ఈ దీవిలో సుమారు సంఖ్యకంటే కుక్కలసంఖ్య ఎక్కువగా ఉన్నది.

ఈజాతికి సంబంధించి సరియైన జనాభా లెక్కలు ఎప్పుడూ తయారుచేయలేదు. వీరి జనసంఖ్య సుమారు 200 వరకు ఉంటుందని అంచనా.

ఈ సర్వే ప్రయోజనాలలో ఒకటి ఈజాతి జనాభా లెక్కించడం. ఈ పని చాల కష్టసాధ్యమైంది. ఓంగే జాతివారిలో అప్పుడప్పుడూ పేర్లు మార్చుకొనే అలవాటు ఉన్నది.... జనాభా లెక్కించే సందర్భంలో ఇదొక పెద్దచిక్కుగా తయారైంది. మరోచిక్కు ఏమంటే వీరిలో పిల్లలను పెంచకంఇచ్చే ఆచారం ఒకటుంది-

చిత్రసీమ

ఫిలిమ్‌ట్రిక్కులు ఒకకళ

చెకొస్లొవాకియా ప్రఖ్యాత చలనచిత్ర నిర్మాతలు కారెల్ జీమన్ నిర్మించిన "విధ్వంసపు నవ్యకల్పనా" అన్న చలనచిత్రం ప్రపంచమంతటా చలనచిత్ర ప్రేక్షకులను అద్భుతంగా ఆకర్షించింది. నిజమైన నటుల నటనతో మ్యాజిక్ ఫొటోగ్రఫీని సమ్మిళితచర్చిన యీ చిత్రం జూల్స్‌వెర్న్ నవల "నక్షత్రాకం మందోను పక్కగా చిత్రీకరించింది. చెకొస్లొవాకియాలో తయారయిన చిత్రాల్లో యిది ఉత్తమమైనది.

దీనితర్వాతచిత్రాన్ని జీమన్ తన గొత్వాల్డోవ్ స్టుడియోనుండి యిప్పుడువిడుదల చేశాడు. ఈతడవ జీమన్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బొంకులరాయుడు చేరక్ మన్‌చాసన్ కథను వర్ణచిత్రంగా తీశాడు.

ఈరెండు చలనచిత్రాలకూ ఒక సమానవిషయం ఉన్నది. అవాస్తవికతే ఆ విషయం. బారన్ మన్‌చాసన్ నవలకు గుస్తావ్ దొరేవేసిన చిత్రాలననుసరించి జీమన్ చేరక్ పాత్రను చిత్రీకరించారు ఊహాకల్పనకు యీ నవల ఆధారమైన అవకాశాలను కల్పిస్తున్నది. రోదసీయాత్రికులు రోదసిలోకి ప్రోగ్రాంరాకపోవటంకూడా యీచిత్ర నిర్మాణానికి ప్రోత్సాహాన్ని కల్పించింది.

మానవుడు రోదసిలో ప్రయాణం చేయటాన్ని చలనచిత్రంలో చూపించాలని జీమన్ యెంతో కాలంగా ఉవ్విళ్లూరుతూ వచ్చాడు. కాని ప్రేక్షకులకు తాము చూస్తున్నదంతా పట్టి బూటకమేనని అనిపించేటట్టు ఉండరాదని అతని ఉద్దేశ్యం. అందువల్ల నెయ్యంచిత్రాన్ని ఊహాకల్పితంగా యాపాందించి ప్రేక్షకులను ఒక నూతన ప్రపంచంలోకి తీసుకొనిపోవాలని నిశ్చయించుకొన్నాడు.

తనచిత్రంలో మానవుణ్ణి చంద్రమండలంమీదికి దించాటానికి పూనుకొన్నాడు. అందుకోసం చేరక్ మన్‌చాసన్ కథలో టోనిక్ అనే ఒక యువవిజ్ఞానశాస్త్రవేత్త పాత్రను సృష్టించాడు. చిత్రంలో రోదసీనౌకపెగాసస్ రెక్కలపైన మోసుకొనిపోబడుతుంది.

చేరక్ మన్‌చాసన్ టోనికాను చంద్రమండలంమీద కలుసుకొంటాడు. ఇద్దరూకలిసి తమస్వంత విశ్వాసానికి బయలుదేరుతారు. ఆవిధంగా జారు కాంస్టాంటి నోపుల్‌లోని సుల్తాన్ భవనానికి సమీపంలో దిగుతారు. ఇక్కడేవారి సాహసకార్యాలు ప్రారంభమవుతాయి. అందమైన ఇందుమాలంగా చాలామంది పిల్లలు ఒక కుటుంబంనుంచి మరోకుటుంబానికి మారుతూఉంటారు- అంతేకాదు అపెంచుకొన్న తల్లిదండ్రులు ఆ పిల్లలు తమ సొంతపిల్లలే అంటారు- ఆ కలవిషయం, లెక్క

మౌనర్షి మెహర్ బాబా

మనము సాధారణముగా మన మాటలలో మనకు వినబడునట్టి దానిని శబ్దమనియునూ, అట్లు వినవచ్చునట్టి శబ్దములేనిదానిని మౌనమని యనూ మనమందుము మౌనమును గూర్చి దానికి విరుద్ధమయిన శబ్దము లేకుండగా మనము యోచింపజాలము. అట్లనే శబ్దము దానికి విరుద్ధమయిన మౌనములేకుండా మనము గ్రహింపజాలము. ఉచ్చరింపబడిన మాటకూడా శబ్దమే. అట్లనే మాటలాడకుండుటయే మౌనము.

ఇంకను వేరొకవిధమైన మౌనము, శబ్దమునుకూడ నున్నది. అది మానసికమయినది. సాధారణముగా అనుభవమును పొందబడకయున్ననూ, వినరాకయున్ననూ యిట్టివిధమయిన పరస్పర విరుద్ధములయినవిగానే అయ్యినిచుండును. అదిమనస్సుయొక్క అనుభూతి ద్వారా గ్రహించబడుచున్నది.

కావున మాటలయందుగల మౌనము మాటలమౌనమనియును, మనోభావము నుండిగల మౌనమును మానసిక మౌనమనియును మనము అనుచుందుము. ఆ విధముగనే మాటల శబ్దమునూ మానసికశబ్దమునూ కూడా కలవు.

వీటికన్నిటికిని అవతల అపరమాత్మ యొక్క మౌనము నుదూరముగా నున్నది. లక్షలాదిప్రజలు ఏ శబ్దమును మౌన అనుభూతి యందు గాంచుచున్నారో, యేకొలదిమంది యోపాటించుచున్నారో- అట్టి దాని యొక్క యథార్థమయిన నిశ్శబ్దస్థితిని వారు ఎరుంగరు. యథార్థమైన నిశ్శబ్దతఎల్ల వ్రదేశము లందుననూ. ఎల్లకాలము లందుననూ ఉండును. యథార్థమయిన అట్టినిశ్శబ్దత మూర్తీభవించిన స్వరూపమే మెహర్ బాబా.

శబ్దమునూ, నిశ్శబ్దతయునూ పరస్పరాధారములేని స్వతంత్రమయిన ఉనికిగలవి. మరియు ఒకదానిలో మరియొక్కటి అంతర్భూతమై యున్నవి. ఒకసంగీత సంబంధమైన జంత్రమునందు సంగీత స్వరములు ఇమిడి ఉన్నట్లుగానే, నిశ్శబ్దతయందు శబ్దము ఇమిడియున్నది. పాలలో నీళ్లుకలసిఉన్నట్లు శబ్దములో నిశ్శబ్దత ఇమిడియున్నది. శబ్దము యొక్కయు, నిశ్శబ్దత యొక్కయు పరస్పరమైన ఉనికి మనస్సుయొక్క నిశ్శబ్దతకునూ, మనస్సుయొక్క శబ్దముకునూకూడ అన్వయించును. అయ్యది ప్రపంచ నిశ్శబ్దతకును, ప్రపంచమందలి శబ్దమునకును కూడ అన్వయించును. అయినప్పటికిని ఈ రెండింటిని దాటి వానికి అవతలి భాగమునందు మెహర్ బాబా యొక్క సత్యమయిన ప్రశాంత స్థితియున్నది.

యథార్థమయిన ప్రశాంత స్థితి శబ్దమును అణచి పెట్టుటలోలేదుకాని, ఆ శబ్దము యొక్క మూలకారణమునందే ఇమిడియున్నది. యథార్థమైన నిశ్శబ్దత మౌనధ్యానమునందు లేదు. కాని, అయ్యది నిశ్శబ్దత యొక్క మూలకారణమునందే యున్నది. అట్టి యథార్థమైన నిశ్శబ్దస్థితినుండి మనస్సుయొక్క నిశ్శబ్దత వచ్చును. మరియు మనస్సు యొక్క నిశ్శబ్దత నుండియే మానసిక శబ్దముఉద్భవించును. మనస్సుయొక్క శబ్దమునుండి మాటలయొక్క మూకీభావము ఏర్పడును. మాటలయొక్క మౌనమునుండిమాటలయొక్కశబ్దము, లేక వినబడునట్టి శబ్దము కలుగును. కావున ఒకదాని కొకటి పరస్పర విరుద్ధములయిన నిశ్శబ్దతలునూ, శబ్దములునూ ఉన్నవి. వాటికి మూలకారణమయినసత్యమయినఅనన్యమైన నిశ్శబ్దత ఒకేఒక్కటిమాత్రమే కలదు, ఒకమనోభావమును, లేక అహంకార ప్రపూరితమైన ఘనతనూ పురస్కరించుకొని ఉన్న భావాను భూతితో తదితరులయొక్క చిత్తానుభూతిని లక్ష్యముచేయక యుండునట్టి గాని, జడత్వమును కలిగించునట్టి గాని నిశ్శబ్దత వినాశన కరమైనది. వ్యక్తిత్వమును సంపూర్ణము చేయునట్టి నిశ్శబ్దత క్రోధమును, కామమును దురాశాపూరితమయిన అధికార వాంఛను, స్వాధీన సర్వాధికారముతో కూడిన అనుభవమున దలి కోరికను అదుపులోనుంచి తనపై తాను ఆధారపడునట్లు గావించి సంతృప్తికలిగించునట్టిదేనిర్మాణయుక్తమయినశబ్దత.

యోచనాశక్తిని భంగపరచి, భావోద్వేగమును మటుమాయము గావించి; ప్రయోజన కరములయిన భౌతికవస్తువులను వినాశము గావించునట్టి శబ్దము వినాశకరమయినశబ్దము. ఆలోచనాశక్తిని తనలో నిమిడించుకొని భావావేశమును ఉన్నతము గావించి, ఉపయుక్తమయిన కార్యకలాపమును గావించ ప్రతోధము నొసంగునట్టి శబ్దము నిర్మాణయుక్తమయిన శబ్దము. భావము నందుననూ అనుభూతియందునమాగల విభేదములను కలిపి సామరస్యము ప్రబోధించునట్టి శబ్దమువలన మహత్తరమగు నిర్మాణయుక్తమయిన ప్రయత్నము ఉద్భవించును. యిట్టిమనఃప్రవృత్తితో కూడిన సామరస్యమును వారియొక్క మతము, జాతి, రంగు, లేక భౌతికమయిన సాంఘిక గౌరవస్థాయి ఏమైయున్ననూ లేక అయ్యది యితరుల యొక్క మనస్థితిని సౌఖ్యమునకును దారితీయును. సంపూర్ణమైన సామరస్యము యొక్క మూర్తీభవించిన స్వరూపమే మెహర్ బాబా.

ఏదయిన ఒక నామము యొక్క మానసికమయిన శబ్దముగాని, వాచకమయిన శబ్దముగాని పునరుచ్చారణము గావించుటవలననే అట్టినామము సర్వవ్యాప్తమయిన ఏకత్వమును నిరూపించునదిగా యున్నచో సర్వసామరస్యముతో కూడిన ఫలితము సౌసంగుటకు శక్తికలిగి యుండును. అన్ని మతములకును సర్వసామాన్యమయినదిగానుండి, పర్యవసానములో పరమసత్యమును నిరూపించునట్టిదిగానున్న దైవము యొక్క నామముమాత్రమే ప్రేమ యొక్క భావనావిశేషమునందు ఒక విశ్వజనీనమయిన సామరస్యముగల ప్రయోజనమునుగొని వచ్చుటకు తగినదయి యుండును- భగవంతుని యొక్క యథార్థ లక్షణములు మూర్తీభవించినట్టి పవిత్రమయిన అవతార మూర్తి యొక్క నామజపము అపరిమితమైన ఘనమయిన ప్రయోజనము నొసంగును. ఎందువలననగా ఆయన లౌకికమయిన స్వరూపమునూ ఆయన యొక్క సజీవమయిన సాన్నిధ్యమునూ మనలను ప్రేమ భక్తులతో నింపివేయుటకునూ, మకుమార్గదర్శి యగుటకునూ. అత్యంత మహత్తరమైన ఆయన యొక్క ప్రేమపూర్వక ఆశీర్వాదములు లభించుటకునూ అయ్యది కారణమగుచున్నది.

ఈనాటి జీవిత పరిస్థితులలో మానవుడు మౌనమును కలిగి యుండుట కష్టతరమయిన విషయము. భగవన్నామ జపమును గావించుట ఎంతో సులభమయినపని. భగవంతునియొక్క శక్తి, జ్ఞాన ఆనందములతో మూర్తీభవించునట్టి అవతారపురుషునియొక్క నామజపమును గావించుట మరింత సులభతరమయిన కార్యము- ఈ విషయమై ప్రపంచము విశ్వాసమును బడయనుగాక! అవతార్ మెహర్ బాబాచే ఎప్పటికప్పుడు ఒసంగబడుచున్న ఆధికార పూర్వకమయిన ప్రకటనలనినుటవలననూ. లేక అందలి జ్ఞాన సంయుతముగానూ; హేతువాద పూరితముగానూ ప్రార్థనా మూలకముగనూ బోధనాయుతముగనూ ప్రసారింపబడిన రచనలచేతనూ విశ్వాసమును బడయుటకు నిరాకరించుటకే ఇష్టపడినచో యీ ప్రపంచముఇంకను కష్టతరమయిన జాఫా ప్రయుక్తమైన మార్గాన్వేషణ బడి పోవలసియేయున్నది. శారీరకమయినట్టిగాని, మానసికమయినట్టిగాని భావప్రేరితమయినట్టిగాని, ఉద్దేశపూర్వకముగా బాధను అనుభవించుటగాని లేక ఇవిఅన్నియునుగాని మానవులు ఒకరినొకరు పరస్పరమును ప్రేమించుకొనునట్లు చేయును. మానవుల యొక్క హృదయములను; మనస్సులను, క్రియలను ఏకీభవింపజేసి, అనేకత్వము ఉన్నప్పటికిని సమైక్యతా సిద్ధిని సంస్థాపించునట్టి శక్తికలదిప్రేమ ఒకటియే. ప్రేమయొక్క స్వరూపమే మెహర్ బాబా.

వ్యక్తిత్వము జీవితమునందలి దేదీప్యమానమైన సత్యము. ప్రతి మానవుడును వ్యక్తిత్వమును కలిగియున్నాడు- కీటకమునకు కూడ వ్యక్తిత్వమున్నది. వ్యక్తిత్వమును నిరాకరించుటయనగా ఆ జీవమును నిరాకరించటమే యగును. వ్యక్తిత్వముయొక్క అభివృద్ధిపై ఆధారపడియుండును. ఒక మానవుడు యెంత యెక్కువగా తన వ్యక్తిత్వమునుకలిగి యుండునో అంతయెక్కువగా ఇతరులకు మంచిగావించుటలో పటుత్వము కలిగియుండవచ్చును. ఒంటెత్తు తనము వ్యక్తిత్వముయొక్కదుర్వినియోగమే ఒంటెత్తుతనము స్వార్థపరత్వము, వ్యక్తిత్వమునందు నిస్వార్థముయొక్క స్వకీయ నిబిడీకృతమై యున్నది- ప్రజానీకమందలి ఒక శాఖవారు "వ్యక్తిత్వ విధానమునకు" విరుద్ధముగా లేవదీసిన ఆందోళన మంతటికి జీవితముయొక్క ప్రాథమికమయిన నిర్మాణ స్వభావమును గూర్చిన అజ్ఞానమే కారణమై యుండవచ్చును. అందులకు వ్యక్తిత్వముయొక్క దుర్వినియోగముచే గానీ లేబడిన బాధానుభూతియు కారణము గావచ్చును. యిచ్చట ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వములోని ఒంటెత్తు తనము మాత్రమే తగ్గింపబడి, తొలగింపబడవలసియున్నది- ఒక అవతార పురుషునిగాని, సద్గురువునుగాని ప్రేమించుటచేతను, విధ్యేయతతో అనుసరించుటచేతనూ, అట్టి స్వార్థపూరిత మయిన ఒంటెత్తుతనమును ఏవ్యక్తి అయినను తగ్గించుకొనుటగాని, నిర్మూలించుకొనుటగాని, గావించవచ్చును.

వైతన్యముయొక్క మూలముతో వ్యక్తిత్వము ముడివేయబడియున్నది- అయ్యది వైతన్యమునకు ఆధారభూతమయి యున్నది. వ్యక్తిత్వముద్వారా సర్వజనీనముగా వైతన్యముయొక్క అనుభూతిని పొందవచ్చును. వ్యక్తిత్వము ద్వారా జీవితములోని ఏకత్వానుభూతి యొక్క జ్ఞానమును పొందవచ్చును- ప్రపంచము నందలి వ్యక్తిత్వము యొక్క సంక్షిప్త స్వరూపమే మెహర్ బాబా.

శబ్దమును అణచియుండుట జీవ ఏకత్వము వైపునకు పురోగమించుట కాజేరదు- అట్లయినచో రాయి రప్పలాని ఇది వరకే లభింపజేసుకొనియున్నది- అందులకు మారుగా జీవితము ఒకవిధముగ ఇతరులను ఆనందింపజేయుటలో స్వకీయమైన వికాసమును పొందుటకై యుద్దేశింపబడినది. మనస్సును అదుపులోనికి తీసికొనివచ్చుట యేకత్వ శుద్ధిని బడయుటకొరకై చాల సహకారి యగును- కాని అట్లు గావుట నిరోధము ద్వారా జరుగరాదు- మనస్సు దానితుపానువంట నిర్వికారమ స్వభావముతోను నిరంతరమైన క్రియాపరత్వంతోను తనవి తీర్చుకొని సంతృప్తి బడసినప్పుడది నిశ్శబ్దతను, విశ్రాంతిని బడయ గోరును- మెహర్ బాబా యొక్క మౌనము నిశ్చలత్వమును బడయజేసిన మనస్సు యొక్క అందు బాటునకు అవతల చాలాదూరమున నుండును.

మౌనము, శబ్దము, సంస్కృతి వ్యక్తిత్వము అనునవి మానవ జీవితమునకు ప్రధానమైన విషయములు అందు దానిస్థిరత్వముతో గాని ఆకర్షణతోగాని కూడినట్టియు, నిరపేక్షకమైనట్టిగాని, సాపేక్షకమైనట్టిగాని, స్థితితో కూడినట్టియు ఉనికి ప్రతియొక్కదానికిని కలదు. మనస్సుయొక్కయు మాటయొక్కయు శబ్దముగాని నిశ్శబ్దతగాని వాటి పని తీరువరకును యుండును. అటుపిమ్మట పాము కుబుసము వలె వారెండును కూడ విడివడును సంస్కృతియును వ్యక్తిత్వమునుకూడ వాటి యొక్క సంపూర్ణమైన అభివృద్ధిని బడసిన స్థితిలో నిరంతరమైన సహనముకలవై యుండును. అవి పరస్పరాధారములైన పర్యవసానము నొందు పరిణామము యొక్కయు పునర్జన్మము యొక్కయు ఆధ్యాత్మిక మార్గము యొక్కయు, ఆంతరిక వికాసము యొక్కయు తుట్టతుది సాఫల్యముగ అనుభూతి పొందును.

ఇయ్యది మెహర్ బాబా యొక్క మౌనమున 87 వ సంవత్సరము. ఆయన యొక్క మౌనము మానవ చైతన్యమునకు అత్యంత దూరమున నున్న భగవంతుని యొక్క మౌనమునకు పునరుద్ఘాటనము మాత్రమే. అందు ఐచ్ఛికమగు ఆయన యొక్క వాగ్బంధనము బహిరంగమైన ప్రకటనము మాత్రమే. ఆయన యొక్క యథార్థస్థితియందు మూర్తీభవించిన సత్యమైన మౌనము మానవునకు నిర్మాణయుక్తమైనట్టియు, వినాశకరమైనట్టియు నిశ్శబ్దత యొక్కయు శబ్దముయొక్కయు తాత్కాలికోపయుక్తమైన జాగృతి నొసంగుచున్నది. అయ్యది యీనాటి మనకాలమునాటి స్వార్థపరత్వ పూరితమైన ఒంటెత్తుతనమును పోనాడునట్టి అత్యంతదయాప్రపూరితమైన వ్యక్తిత్వము యొక్క ప్రత్యక్షస్వరూపమే. అయ్యది అపరిమితములైన సౌఖ్యమునూ, బాధనూ అధిగమించిన ఆనందము యొక్కయు దుఃఖము యొక్కయు సమన్వయ పూర్వకమైన సత్యజీవితముతో కూడినట్టి జీవనము- అన్నిటిని మించి ఇయ్యది కపటమైనట్టియు, స్వీయముద్రితమైనట్టియు లేక స్వీయ విభ్రాంతి పూరితమైనట్టియు, పవిత్రతపైగల ఆత్మీయమైన అధ్యాత్మిక విషయము యొక్క ప్రత్యక్ష ప్రభావమే కాని వేరొకండు కాదు.

మౌనమునందలి ఆయన యొక్క ప్రావీణ్యముప్రభావముమానవళోటికి ఆయన గావించునట్టి సేవయై యున్నది- ఆయన యొక్క ప్రేమ అంత విశ్వజనీనమైనదియును, సర్వవ్యాపకమైనదియును గాకయున్నచో మూడున్నర దశాబ్దములకు మించిన ఆయనయొక్క నిర్విరామమైనట్టిమౌనదీక్ష ఐచ్ఛికముగా గైకొనబడియేడిది కాదు- అదియే ప్రతి మానవుడు ఇతర మానవులు యందుగల భగవదంశము గురించి ప్రేమించునట్లు గావించుటకై భగవంతునకు మానవుని యందుగల ప్రేమ, ఇయ్యది భగవంతునియొక్క ప్రేమ సాగరము నందలి యమృతమును వినియోగించుకొనుటకుపై మానవుడు 700 లు నుండి 140 సంవత్సరములు వరకు గల మధ్య కాలములో ఒకమారు వచ్చినట్టి మహత్తరమైన సావకాశము- మన హృదయములపై ఆయన యొక్క మౌనము సర్వోత్కృష్టముగ పరిపాలనను సాగించుగాక:

(శ్రీ ఆర్. కె. గానీ మూలమునకు శ్రీ స్వామీ సత్యప్రకాశ్ అనువాదం)

.....

మహబూబ్ నగర్ జిల్లాలో పరిశ్రమలు

మహబూబ్ నగర్, జూలై 17

చేతిలో కాణీలేదు తయారుచేసే పరిశ్రమ మహబూబ్ నగర్ జిల్లాలో అతిపురాతన పరిశ్రమ. "భాగ్యలక్ష్మి" లాంటి 20 కుటుంబాలు కోయిలకొండ గ్రామంలో ఉన్నాయి- ప్రతివారు యీ వృత్తి వల్ల రోజుకు దాదాపు రూపాయిన్నర సంపాయిస్తుంటారు-

ఈజిల్లాలో ప్రణాళిక రంగంలో 24 బియ్యం మిల్లులున్నాయి- వీటిలో ప్రతియేటా రూ- 42,50,991 రూపాయల విలువగల బియ్యం, పశువులకు దనికివచ్చే బియ్యపు తవుడు మొదలైనవి ఉత్పత్తిఅవుతుంటవి- జిల్లాకేంద్రములో 4 పేరుశనగ నూనె మిల్లులున్నాయి- రూ-3,97,550 పెట్టుబడి ధనంతో ప్రణాళిక రంగంలో ఇవి పనిచేస్తున్నాయి- సంవత్సరానికి సగటున రూ-3,85,712-00 ల విలువగల నూనె ఉత్పత్తి జరుగుతుంది-వీటిఉప ఉత్పత్తులు శనగపిట్టు వగైరా పశువుల ఆహారంగా ఉపయోగిస్తారు-

జిల్లాలో 123 తిండిమరలున్నాయి. రూ-1,41,500ల పెట్టుబడి ధనంతో రెండు దూదిమిల్లులుపనిచేస్తున్నాయి- వీటి ఉత్పత్తులను బొంబాయికి ఎగుమతి చేస్తారు- దూదియిత్తులు పశుగ్రాసంకూడా వాడుతారు-జిల్లా 28 బీడీ ఫ్యాక్టరీలు ఉన్నాయి- రూ-1,34,778-00 పెట్టుబడి ధనంతో ప్రణాళికరంగంలో నెలకొల్పారు- యీజిల్లాలో బీడీఆకులు విస్తారంగా లభిస్తాయి- యీ పరిశ్రమలలో స్త్రీలే ఎక్కువగా పనిచేస్తారు-

జిల్లాలో 4 కలవకోత మిల్లులు ఉన్నాయి- ఇవి అన్ని కాలాలలో పనిచేస్తాయి-అచ్చంపేట,కొల్లాపూర్, ఆమాబాదు అడవులలో వీటికి అవసరమైన కలప దొరుకుతుంది- సంవత్సరానికి రూ-7,8300 విలువగల ఉత్పత్తులు ఇందులో తయారు అవుతాయి-

భారతదేశానికి చౌకగా పెట్రోలియం ఉత్పత్తులు

పరస్పర లాభదాయకంగా పెంపొందుతున్న వ్యాపారం

న్యూఢిల్లీ, జూలై 17

సోవియట్, భారతదేశాలు వివిధ రంగాల్లోవిజయవంతంగా సహకరించుకొంటున్నాయి- అందులో వ్యాపార రంగంకూడా ఒకటి.

సోవియట్, భారతదేశాల మధ్య సరైన వాణిజ్యం 1956 డిసెంబరులో ప్రారంభమయింది. అప్పుడే ఉభయ దేశాల మధ్య ప్రథమ వాణిజ్య ఒడంబడిక చేసుకొనబడింది. 1955లో ఎస్. ఎస్. కృశ్చేవ్ భారతదేశంలో జరిపిన చిరస్మరణీయమైన పర్యటన ఉభయదేశాల మధ్య వాణిజ్యం పెంపొందటానికి అత్యంతంగా దోహదము చేసింది- భారతదేశపు వస్తువులకు బదులుగా పది లక్షల టన్నుల ఉక్కును సరఫరా చేయటానికీ, సోవియట్, భారతదేశాల మధ్య క్రమమైన నౌకాయాన సౌకర్యాలను స్థాపించుకోటానికీ అప్పుడే ఒడంబడికలు చేసుకోబడ్డాయి.

1953 లో సోవియటు, భారతదేశాల మధ్య 17 లక్షల రూబుళ్ళ వ్యాపారం జరుగగా 1961 లో అది 14 కోట్ల 60 లక్షల రూబుళ్ళకు పెరిగింది- ఈ మెత్తంలో సోవియటు సహాయంతో భారతదేశంలో నిర్మింపబడుతున్న ప్రాజెక్టులకు సరఫరాచేసిన యంత్రాల విలువచేర్చబడలేదు.

పూర్వం సోవియటు దేశం భారతదేశానికి ప్రధానముగా రోల్డుఉక్కు వస్తువులనే సరఫరా చేస్తుండేది. కాని యిప్పుడు విమానాలు, హెలికాప్టర్లు, యంత్ర పనిముట్లు; నూనె పరిశ్రమకు కావలసిన యంత్రాలు మొదలైన వాటిని కూడా అధికంగా సరఫరా చేస్తున్నది.

సోవియట్, భారత వాణిజ్యం యొక్క నూతనాంశం యేమిటంటే లోహేతర వస్తువులు, అనగా కాగితం తయారుచేసే గుజ్జు, కాగితం, రసాయనిక యెరువులు, మందులు, భారతదేశానికి అవసరమైన యితర వస్తువులు కూడా విరివిగా సరఫరా చేయబడుతున్నాయి- వీటికోసం భారతదేశం యితర దేశాలతోపాటే విదేశ మారకాన్ని వినియోగించవలసి వస్తుంది- కాని సోవియట్ దేశానికి రూపాయల్లోనే చెల్లింపబడవచ్చును.

మరొక విశేషం యేమిటంటే సోవియట్ దేశం భారతదేశానికి చవకగా పెట్రోల్ పదార్థాలను అందజేస్తున్నది- సోవియటుదేశం చవకగా వీటిని సరఫరా చేయటంతో విదేశ మారకం పెసీల ఆటకట్టింది.

సోవియటు, భారత వాణిజ్యం సమతుల నాత్మకమైనది- భారతదేశం నుండి సోవియటుదేశం తోళ్ళు, ఉన్నితేయాకు, కాఫీ, మసాలా దినుసులు, ఆముదపుగింజలు, పొగాకు, లక్క మొదలైన వస్తువులను కొనుక్కుంటున్నది- భారతదేశపు హస్తకళా వస్తువులు, జనపనార వస్తువులు, పాదరక్షలు మొదలైన వాటిని కూడా సోవియటు దేశం కొనుక్కొంటున్నది.

గత కొలది సంవత్సరాలుగా సోవియటు దేశం దక్షిణ భారతదేశంలో ఉత్పత్తి అయ్యే రగ్గులు మొదలైన వాటినీ, దక్షిణ భారతదేశపు రకపు తేయాకునూ, తివాసీలనూ అంతకంతకూ యెక్కువగా కొంటున్నది.

ఈ విధంగా సోవియటు, భారతదేశాల వాణిజ్య రంగంలో ప్రహ్మాండమైన విజయాలు సాధింపబడ్డాయి- పరస్పరలాభదాయకమూ, సమానత్వం సూత్రాల ననుసరించి ఉభయదేశాల మధ్య వాణిజ్యం జరగటమే యీ విజయాలకు కారణం. సోవియటుదేశంతో భారతదేశ వాణిజ్యం భారతదేశఆర్థికరంగాభివృద్ధికి భారత ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకూ దోహదం చేస్తున్నది- భారతదేశానికి లాభదాయకమైన విధంగా సోవియటు దేశం వస్తువులను సరఫరా చేస్తుండటంవల్ల అంతకంతకూ యెక్కువమంది భారతీయ వ్యాపారులు సోవియటు దేశముతో వ్యాపారం చేస్తున్నారు.

భారతదేశంతో యెక్కువ వాణిజ్యం చేస్తున్న బ్రిటన్ ఉమ్మడిమార్కెట్టులో చేరబోతున్న యీసమయంలో బ్రిటన్ ఇలా చేరటంవల్ల భారతదేశ యెగుమతి వ్యాపారం దెబ్బతినకతప్పదు- పరస్పర లాభదాయకమైన పద్ధతిని భారతదేశ వాణిజ్యం సోవియటు దేశంతో, తదితర సోషలిస్టు దేశాలతో పెంపొందటం భారతదేశానికి గొప్ప ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటుంది.

.....

కార్మికులే పెట్టుబడిదార్లు

ఉత్పత్తి సాధనాల్లో కార్మికులకు వాటా

బాన్, జూలై 17

ప్రస్తుతం పశ్చిమజర్మనీలో సాంఘిక విధానంగూర్చి భిన్నాభిప్రాయాలున్నాయి. చర్చలు సాగుతున్నాయి, ప్రస్తుతం జర్మనీ రాజ్యాన్ని ఏలుచున్న క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ అను రాజకీయపక్షం "పెట్టుబడి వేతనం" అను క్రొత్త ఆర్థికవిధానాన్ని ప్రవేశపెట్ట నిర్ణయించింది. క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీకి చెందిన అన్ని క్రైస్తవ వర్గాలవారు అనగా కేథలిక్, ప్రొటెస్టెంటుకూడా వారినమ్మతిని తెలియపరుస్తూ "పెట్టుబడి వేతనం" విధానాన్ని ఏకగ్రీవంగా సమర్థించారు. ఈ సాంఘిక పరివర్తనను సమర్థించినవారిలో యజమానులు, కార్మికులుకూడా ఉన్నారు. పశ్చిమజర్మనీ ఆర్థిక వ్యవహారాలమంత్రి డాక్టరు లడింగ్ ఎర్హార్టు, కార్మికమంత్రి డాక్టరు తీయోడోర్ బాన్స్క్ ప్రస్తుతం "పెట్టుబడి వేతన" విధానం ఎలా రూపొందించాలో పరిశీలిస్తున్నారు. జారి ప్రతిపాదనలను బాన్ పార్లమెంటులో నివేదించవలసి యున్నది.

"పెట్టుబడి వేతన" విధానం ప్రవేశపెట్టిన మొదటిసంవత్సరాలల్లో కొంత నిరోధాన్ని తట్టుకోవల్సి వస్తుంది. దేశంలోఉన్న రాజకీయ పరిస్థితులల్లో ఈ క్రొత్త ఆర్థికవిధానం రాజకీయ సాంఘిక తర్జన భర్జనలకు దారితీస్తుంది "పెట్టుబడి వేతనం" అన్న మాటకన్న అర్థాన్నిబట్టి ద్రవ్యరూపంలో కార్మికునికి ముట్టనివేతన భాగం లేదా జీతంలోని భాగం. ఇది తన యజమాని సంస్థలో పెట్టుబడిగా ఉంటుంది. లేదా లాభసాటి కంపెనీలో దేనిలోనైనా పెట్టుబడి పెట్టడానికి వీలుగా పెట్టు నిధిలో కలుపుతారు. ఈనూతన ఆర్థిక విధాన పర్యవసానంగా కష్టించి పనిచేసే ప్రతికార్మికుడు లాభసాటి ఉత్పత్తి రంగంలోగాని, వాణిజ్యరంగంలోగాని పాల్గొనడానికి అవకాశం కలుగుతుంది. కార్మికసంఘాలు ప్రజాస్వామిక సంస్థలు ఇట్టిమార్పుకై ఎదురుచూస్తున్నాయి. ఆర్థికదృష్ట్యా ఈమార్పువల్ల వేతనాలు పెరుగుతాయి. ప్రస్తుతం పశ్చిమ జర్మనీలో ఉమ్మడి పోరాటంవల్లను, సమ్మెల వల్లను వేతనాలు పెరుగుతున్నాయి. అయితే క్రొత్తవిధానంలో పాల్గొనే సంస్థయేగాక మొత్తం దేశీయ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్ట మవుతుంది. దీనికి కారణం క్రొత్త ఆర్థిక విధానం వల్ల ధరలు పెరిగే సూచనలులేవు.

అయితే పెట్టుబడి వేతనం వల్ల కొన్ని ఇబ్బందులు లేకపోలేదు. క్రొత్త ఆర్థికవిధానం అంటే నిర్బంధమైన పొదుపు విధానం అని కార్మిక సంఘాలు, ఉద్యములు, యజమానులు అంటున్నారు. అదిగాక క్రొత్త విధానం ప్రకారం ఏడాదేడాదికి కంపెనీ నిబ్బందికి కంపెనీలో హక్కులు ఏర్పడతాయి. అప్పుడే ఉత్పత్తిరంగంలో సహ-యజమానిత్వ వ్యవస్థ ఏర్పడుతుంది. క్రొత్త ఆర్థిక విధానం వల్ల కార్మికుడుకూడా తాను సంపాదించిన వేతనాన్ని స్వేచ్ఛగా వినియోగించలేకపోతున్నాడు. ఒకవేళ కర్మవశాత్తు ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు కార్మికుడు తన కష్టార్జితాన్ని పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుంది. అట్టి విషమపరిస్థితిని ఉన్నమి తట్టుకోకలిగినింతగా కార్మికుడు తట్టుకోజాలడు. పెట్టుబడివిధానం కూడ ఉత్పత్తి సంస్థ అవసరాన్నిబట్టి సంస్థయే నిర్ణయిస్తుందిగాని కార్మికునికి జోక్యం లేదు.

"పెట్టుబడి వేతనం" అన్న విషయాన్ని గూర్చి మరికొంతకాలం తర్జన భర్జనలు తప్పవు. పశ్చిమజర్మనీ రాజకీయ వ్యవస్థకు అనుగుణంగా ఈ విధానంలోని మంచి చెడ్డలు ఆలోచించిన తరువాతనే నిర్ణయం చేస్తారు.

సేద్యంలో క్రొత్త యంత్రాలు

స్టడ్ గార్డులోని ఒక వ్యవసాయక్షేత్ర విశేషము

స్టడ్ గార్డు, జూలై 17

యూరపుదేశమున కంతటికి ఆదర్శప్రాయమైన వ్యవసాయక్షేత్రాన్ని పశ్చిమజర్మనీ స్టడ్ గార్డు సమీపాన్ని నెలకొల్పారు. క్రొత్తపద్ధతులు ప్రవేశపెట్టడానికిముందు పరిశోధనలను సాగించడానికిగాను దీనిని ప్రత్యేకించారు. స్టడ్ గార్డు హోహెన్ హెయిమ్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల నిర్వహిస్తున్నది. 1962 సంవత్సరానికి క్షేత్ర నిర్మాణకృషి పూర్తి పనిచేయడం ప్రారంభిస్తుంది. వ్యవసాయ రంగంలో పరిశోధనలు సల్పి క్రొత్త సేద్యపు విధానాలు రూపొందించడమే ఈక్షేత్రముయొక్క లక్ష్యం.

ఈ ప్రయోగ క్షేత్రపు విస్తీర్ణం సుమారు ముప్పైమూడు ఎకరాలు. గణాభివృద్ధికి సుమారు 340 పశువులు ఇరవై వేల కోళ్లు. 1650 పందులు ఇంకా అనేక గుర్రాలు ఉన్నాయి. ఇంత పెద్ద కమతాన్ని ఇరవై అయిదు మంది స్త్రీ పురుషులు కలసి నిర్వహిస్తున్నారు. ప్రతి ఆరవై ఆవుల్ని పోషణచూసుకునేందుకు ఒకగొల్ల, ప్రతి వంద పందుల్ని కాపలాకాయడానికి ఒకడు చొప్పున ఉన్నారు. మేతతూయడం, వేయడం అంతా ఒకడు యంత్రాలద్వారా చేయిస్తాడు. మేతలో ఆరు పోషక పదార్థాల్ని సరియైన పాళ్లలో కలుపుతారు. ఆవుల మేత వేరు. పందుల మేత వేరు. పేడ తీయడం, పాలు పితకడం, పితికిన పాలు డబ్బాలకెక్కించడం, జంతువులనుండి సేకరింపబడిన పాలు, పెరుగు, జున్ను, నెయ్యి, మాంసం, గ్రుడ్లు మొదలైనవి నమూనాలు సంపర్కంలేకుండా జేయడంవంటి అనేక క్షేత్ర కార్యకలాపాలు యంత్రాలే నిర్వహిస్తాయి. ఇట్టి సాంకేతికంగా సాధించడంద్వారా అనేక క్రొత్త పరిశోధనా విషయాలు తెలుస్తున్నాయి. ఈ వ్యవసాయ సమాచారం సుమారు పదివేలమంది పశ్చిమ జర్మను రైతులకు ఉపకరించడమే గాక ప్రపంచమందలి ఇతర పోట్లమున్న రైతు సోదరులందరికీ మార్గదర్శకంగా ఉంటుంది.

ఈ యాంత్రిక వ్యవసాయ క్షేత్రంలోని కార్యక్రమం పశుగణాభివృద్ధిలో వంశపారంపర్యతకు ప్రాముఖ్యత నిచ్చినది. పశువుల పొదుగు యొక్క నిర్మాణం. ఆకారం, పనిచేసే తీరు ఇత్యాది విషయాల్నిగూర్చి పరిశోధనా కృషి సాగుతున్నది. పశువుల మేత విషయంలో అభివృద్ధిని సాధించడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. సంకర పద్ధతులపై ఉత్తమజాతి పశుగణాల్ని రూపొందించడానికి కూడ పరిశోధనలు సాగుతున్నాయి. మేతలు వేయడంలో క్రొత్త విధానాలు అవలంబించి పొదుపుచేయడం విషయం కూడ పరిశీలిస్తున్నారు. కోళ్ళపెంపకం విషయంలోకూడ పరిశోధనలు సాగించారు. జర్మన్‌లోని ప్రత్యేక రకం కోడి ఇంతకుపూర్వం సంవత్సరానికి ఆరవైగ్రుడ్లు పెట్టేది ఇప్పుడు మూతన ప్రయోగాల ఫలితంగా రెండు వందల ఏభైగ్రుడ్లు పెట్టుచున్నది. ప్రస్తుతం పశ్చిమజర్మనీ కోడిగ్రుడ్ల వ్యాపారంలో ఉన్న విదేశీపోటీని ఈ పరిశోధనా ఫలితాలు తగ్గించవచ్చుననీ ఆర్థికవేత్తలు అంటున్నారు. పందులవిషయంలో గణాభివృద్ధి, వాటిపోషణాది వివరాల్నిగూర్చి కొద్దివిధానాలు అన్వేషించవలసిన అవసరమున్నది. ఉత్తమమైన గుణగుణాలున్న పందుల్ని. రూపొందించడం పందులవిధానం ప్రకారం ఏడాదేడాదికి కంపెనీ నిబ్బందికి కంపెనీలో హక్కులు ఏర్పడతాయి. అప్పుడే ఉత్పత్తిరంగంలో సహ-యజమానిత్వ వ్యవస్థ ఏర్పడుతుంది. క్రొత్త ఆర్థిక విధానం వల్ల కార్మికుడుకూడ తాను సంపాదించిన వేతనాన్ని స్వేచ్ఛగా వినియోగించలేకపోతున్నాడు. ఒకవేళ కర్మవశాత్తు ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు కార్మికుడు తన కష్టార్జితాన్ని పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుంది. అట్టి విషమపరిస్థితిని ఉన్నమి తట్టుకోకలిగినింతగా కార్మికుడు తట్టుకోజాలడు. వెట్టుబడివిధానం కూడ ఉత్పత్తి సంస్థ అవసరాన్నిబట్టి సంస్థయే నిర్ణయిస్తుందిగాని కార్మికునికి జోక్యం లేదు.

"పెట్టుబడి వేతనం" అన్న విషయాన్ని గూర్చి మరికొంతకాలం తర్జన భర్జనలు తప్పవు. పశ్చిమజర్మనీ రాజ

నేడే చూడండి!

ప్యాలెస్
హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

ప్యారడైజ్
సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30 గం.

యం.యం.పిక్చర్స్ వారి
అప్పగింతలు
నిర్మాత: సి. సుందరం.
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు.
తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి. రంగారావు, సూర్యకాంతం.
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

4 వ సంయుక్త వారం
గురుదత్ వారి సాంఘిక చిత్రం
సాహెబ్-బీబీ-ఔర్ గులాం
తా: మీనాకుమారి, గురుదత్, వహీదా రెహమాన్, రెహమాన్, ధుమల్ మరియు మినూముంతాజ్.
జుమ్‌లుద్ మహల్ (పూర్తిగా ఏర్‌కండిషన్డ్) హైదరాబాద్
రోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.
మినర్వా సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30
మరియు లిబర్టీ- వాంబేడ్ లక్ష్మీ- గుల్బర్గా
సంగీత్ ఫిల్మ్స్ విడుదల.

6 వ సోలో వారం!
ప్రకాష్ పిక్చర్స్:
హరియాలీ-ఔర్-రాస్తా
తా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.
ఖుసంత్ హైదరాబాద్ ఫోన్: 84472
ఆటలు: 3-00, 6-15, 9-30.
—ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

8 వ సంయుక్త వారము
నవశక్తి ఫిల్మ్స్ వారి:
కలిమి లేములు
నిర్మాత: కె. జయదేవ్. దర్శకుడు: జి. రామినీడు. రచయిత: టి. గోపీచంద్.
తా: నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి, బాలసరస్వతి, ధూళిపాళ్ళ, పద్మనాభం
సంగీతం "మినా ముంతాజ్"
సాగర్ (హైదరాబాద్) ఆటలు: 2-30, 6-00, 9-30
ఇంకా లక్ష్మి వరంగల్
అజంతా (సికింద్రాబాద్) ఆటలు: 6-30, 9-30.
ప్రభాత్ ఖమ్మంమెట్టు
—వాణి రిలీజ్.

మెసర్స్ కల్యాణసుందరీ నాయుడు
ఉస్మానియా గంజ్ అండ్ కమీషన్ ఏజంట్
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జులై 16
(క్వింటల్ ధరలు)
(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలిష్డ్ బియ్యం	68.00	69.00
గుజ్జులు	31-00	32-00
నెం. 19 బియ్యం	58-00	58 00
దొడ్డుబియ్యం	50-00	58 00
గరక్రిబు	31-00	34-00
జానక బియ్యం	58	62-00

12 వ మహత్తర వారం
విజయా వారి:
గుండమ్మ కథ
(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.
నిర్మాతలు: నాగిరెడ్డి మరియు చక్రపాణి.
దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.
ప్రభాత్- హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
అలంకార్- సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.

శ్రీ ఖాన్ టాకీస్ లో
హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్
6 వ వారం:
రామా వరంగల్ మోహన్ నిజామాబాద్
—విజయ విడుదల.

(4 వ పేజీతరువాయి)

ఈ మహత్తర చారిత్రాత్మక చిత్రానికి శ్రీ పాదిక్ దర్శకత్వం వహించారు- శ్రీజి. బాలకృష్ణ ఉత్తమ ఫొటోగ్రఫీని చిత్రానికి సమకూర్చారు- శ్రీ షకీల్ పాటలకు తోడుగా సంగీత వాణీలు కూర్చారు- చిత్ర కథను శ్రీ కాళ్యమ్ జలాల బాడి రూపొందించారు- శ్రీ విజయ డిస్ట్రిబ్యూటర్సుకు తాజ్ మహల్ చిత్రంపై స్టేట్ రైట్లుకలవు.

శ్రీ సారథీ స్టూడియోస్ వారి
ఆత్మబంధువు

శ్రీ సారథీ స్టూడియోస్ వారి ఆత్మబంధువు యీ నెల 11 వ తేదీన సెన్సార్ గావింపబడింది.

ఈ చిత్రంలో రామారావు, రంగారావు, రేలంగి, పద్మనాభం, గిరిజ, కన్నాంబ సావిత్రి మొదలగువారు నటించారు.

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ చిత్రం
"కులగోత్రాలు"

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ చిత్రం అందలగోత్రాలలో షూటింగు పూర్తయింది- ఈ నెల 17వ తేదీన సెన్సార్ గావింపబడుతుంది- ఈ చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి, మిక్కిలినేని, జి. వరలక్ష్మి, గుమ్మడి, నిర్మల, రేలంగి, సూర్యకాంతం, పద్మనాభం, గిరిజ మొదలగువారు నటిస్తున్నారు- ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం కె. ప్రత్యగాత్మ- ఈ చిత్రమును ఆగస్టులో విడుదల చేయడానికి తగు సన్నాహాలు జరుగుతున్నాయి.

భారతీయ వార్తాచిత్రం

జులై 18 వ తేదీన విడుదలైన భారతీయ వార్తా సమీక్షా చిత్రంలో హూసాకు 50 మైళ్ల దూరంలో నిప్పుగిరి గ్రామ సమీపంలో అవిరాలియా అనే పేరుగల విమానం కూలిపోయిన దృశ్యం, ఈ విమాన ప్రమాదం జరిగిన తర్వాత అక్కడకు హుటా హుటిగా వెళ్ళిన రక్షణ బృందాలు చేసిన కృషి తాలూకు దృశ్యాలు చిత్రీకరించబడినాయి- అస్సాములోని బ్రహ్మపుత్ర లోయలో విపరీతమైన వరదల మూలముగా కలిగిన నష్టం కూడా ఈ చిత్రములో చూపించారు.

దేశవ్యాప్తంగా జరిగిన వనమహోత్సవ కార్యక్రమం, హైదరాబాదులో మానసిక ఆరోగ్య సంస్థ ప్రారంభోత్సవం, వంటి ఇతర ఆసక్తికరమైన అంశాలు కూడా ఇందులో చేర్చారు.

బొంబాయిలోని ఇండియా క్రికెట్ క్లబ్‌లో జరిగిన టేబుల్ టెన్నిస్ ఆటలు పోటీలువంటి క్రీడలకు సంబంధించిన అంశాలుకూడా ఈ చిత్రంలో చూడవచ్చును.

జాతీయ పొదుపు ఉద్యమ
పథకంపై ఫిల్మ్స్‌శాఖ
డాక్యుమెంటరీ చిత్రం

ఫిల్మ్స్‌శాఖ తీసిన "జాగ్రత్తగా పొదుపు చెయ్యండి" అనే డాక్యుమెంటరీ చిత్రం జులై 13 వ తేదీన విడుదలైంది- జాతీయ పొదుపు ఉద్యమ పథకం కథా వస్తువుగా తీసుకొని తీసిన ఈ చిత్రంలో ఈ పథకం వల్ల కలిగే లాభాలు, ప్రజలు సొమ్ము పొదుపు చేసుకోవలసిన అవసరం వివరించబడింది. ఒక వ్యక్తి భవిష్యత్తులోడబ్బుకోసం ఇబ్బందిపడకుండా ఉండడానికి ఎలా జాతీయ పొదుపు ఉద్యమ పథకంలో మదుపుపెట్టి జాగ్రత్త పడ్డాడో ఈ చిత్రంలో చిత్రీకరించబడింది-

బంగారు తీగెలు	65-00	67-00
గొట్టెబియ్యం	44-00	47-50
24 నెంబర్లు	65-00	67-00
ఎస్.టి.డి. బియ్యం	64-00	66-00
కొత్త సాలలక్కు	68-00	78-00
పాత సాంబర్లు		
కుసుమ బియ్యం	59-00	61-00
పచ్చబియ్యం	39-00	41-50
చిట్టిబియ్యం	41-00	45-00
తెల్లబియ్యం	47-00	51-00
పసుపు	165-00	170-00
కందులు పెద్దవి	52-00	55-00
కందులు చిన్నవి	48-00	51-75
మినుములు	74-00	87-00
సెనగలు	46-00	48-00
పెసలు	44-00	49-00
ఉలవలు	29-50	32-00
తెల్లగం	54-00	65-00
మినపబాయలు	188-00	224-00
చింతపండు	71-00	102-00
పుల్లగడ్డ	14-00	17-50
మెట్లిగడ్డ	94-00	102-00
తెల్లనువ్వులు	112-00	185-00
జీడిపప్పులు	60-00	62-00
ఖర్జూరాలు	60-00	67-00
కిసుమిసులు	56-00	59-00
ఇలాచిపలుకు పెద్దవి	102-00	104-00
ఇలాచిపలుకు చిన్నవి	1 కి 75-00	81-50
[illegible]	62-00	72-50
[illegible]	50-00	61-00
పసుపు కొమ్ము	89-00	88-00
కందిపప్పు పెద్దది	71-00	78-00
కందిపప్పుచిన్నది	66-00	68-00
సెనగపప్పు	58-00	68-00
మినుపపప్పు	106-00	109-00
పెసరపప్పు	68-00	70-00
పల్లుకూనె 10 కిలో	18-25	18-87
కల్నిపిండి	25-00	25-13

తెలంగాణా
మద్యనిషేధం అమలుకు దక్షిణ
మెదక్‌లో జరిగిన
బహిరంగసభలో ప్రసంగాలు

మెదక్, జులై 17

మెదక్‌లో హనుమాన్ చౌరాకు వద్ద శ్రీ సి. గోపాలరెడ్డిగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగినది. శ్రీ జి. అగన్నాథంగారు ప్రార్థన చేసిరి. శ్రీ సాధూజీని పరిచయము చేస్తూ శ్రీ ఉసిరికపల్లి చంద్రయ్య (మండలి కాంగ్రెసు ప్రతినిధి) గారు మాట్లాడిరి. శ్రీ వి. వెంకట్రామారావు (కరీంనగర్ కన్వీనరు) మాట్లాడుతూ శ్రీ సాధూజీ మద్యనిషేధము గురించి దీక్షతో పనిచేస్తున్నారు. కాబట్టి వారి ఆదర్శములు నెరవేర్చుటకు మనమంతా తెలంగాణాలో మద్యనిషేధము విషయములో పని చేయాలన్నారు. వారు "కోటగిరి"లో ఉపవాసదీక్ష ప్రజాశక్తిని పొడాత్కరించిందన్నారు.

శ్రీ సాధు సుబ్రహ్మణ్యముగారు (అంగ. మద్యనిషేధ మండలి అధ్యక్షులు) మాట్లాడుతూ గాంధీజీ తెచ్చిన స్వాతంత్ర్యమును మనమంతా నిలుపుకోవాలంటే వాటి కోరిక ప్రకారము 1 అంటరానితనము, 2 మద్యనిషేధం, 3 గ్రామ కుటీర పరిశ్రమలు గాగల ఖాదీపరిశ్రమలు అభివృద్ధి జరుగవలెనన్నారు. గాంధీజీ కోరిన రాజ్యము స్థాపించాలన్న, విశేంద్రీకరణ ప్రకారము పంచాయతీరాజ్యము నెరవేరవలెనన్న వెంటనే తెలంగాణాలో కూడా మద్యనిషేధము పెట్టి తీరాలి! పీడిత ప్రజల కష్టార్జితమునయినా దక్కకుండా ప్రభుత్వము ఎన్ని పంచవర్ష ప్రణాళికలు చేసినా లాభము శూన్యము. తెలంగాణాలో విషము కలిపిన కల్లు తాగి రోజుకి 7గురు చనిపోతున్నారు. ప్రభుత్వం విషంకలిపిన కల్లుఅమ్మి రిక్షోట్లు ఆగ్రక్తుంది పూర్వం నైజాం ప్రభుత్వకాలములో 1 నెల రోట్లు నూతము ఆదాయము వచ్చేది. మరియు ఒక్క మెదకు పట్టణములో రిజెస్ట్రేషన్ నం. 18 రూ. 82 వేలు వస్తుంటే- ఆబ్కారీవల్ల నెలకి రు. 88 వేలు పోతుంది అనగా సంవత్సరంకు 4 లక్షల రూపాయలు ఇస్తున్నారు.

గాంధీగారు, శ్రీ బాలగంగాధర్ ఓలక్ నిర్మాణ సమయము అయిన ఆగస్టు 1 నాడు జనపథయోగ ఉద్యమము ప్రారంభించిరి. ఆగస్టు 9నాడు క్విట్ ఇండియా తీర్మానము రోజుగాన దిః 1-8-62నుండి 9-8-62వరకు మద్యనిషేధ ప్రచారము బిరివిగా చేయవలయునని ప్రకటించిరి. సభకు చాలామంది కార్యకర్తలతో వెయ్యిమంది ప్రజలు విచ్చేసిరి. శ్రీ కె. వెంకటస్వామిగారి అభివందనలతో సభ ముగిసినది.

—....

శాసనసభ సమావేశం

హైదరాబాదు, జులై 17

ప్రధాని శ్రీ నెహ్రూ రేపు ఉదయం 10.30 గంటలకు హైదరాబాదుకు వస్తున్నందున ఆంధ్రప్రదేశ్ శాసనసభ సాయంత్రం 3 గంటలకు ప్రారంభమౌతుందని ప్రకటించబడింది.

....—

సమితి ద్వారా కాశ్మీర్
సమస్య పరిష్కారం
ఫిలిప్పైన్స్ అధ్యక్షుని
ఆశాభావం

కరాచి, జులై 17

కాశ్మీర్ సమస్యా పరిష్కారంలో ఐక్యరాజ్య సమితితోడ్పడి దానిసమర్థతను నిరూపించుటకు వారాని ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు మకాపగల్ నిన్న ఇక్కడ అభిప్రాయపడినారు.

పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ మకాపగల్ సమితి ద్వారా ఈ వివాదాన్ని సంతృప్తికరంగా పరిష్కరించుకోవడంవల్ల ఇండియా పాకిస్తాన్ సంబంధాలు బాగుపడి సుహృద్భావం పెరగగలదన్నారు ఇండియా పాకిస్తాన్ లు రెండూ స్వేచ్ఛా ప్రపంచపు ముఖ్యరాజ్యాలని వాటి వ్యాఖ్యానించారు.

1961-62 లో
టోకు ధరల సమీక్ష
కేంద్రప్రభుత్వ ఆర్థికసలహాదారు
కార్యాలయం ప్రకటన

న్యూఢిల్లీ, జులై 17

టోకుధరలసూచి (మార్చి 1958లో అంతమైనసంవత్సరంలో సూచివందగా తీసుకొనితెక్కవేస్తే) 1961 మార్చిలో 127.5 గా ఉందనీ 1961 ఏప్రిల్ మాసంలో అది 128.0 అయిందనీఅటు తర్వాత నెలలో ఇదిఇంకాతగ్గి 125.4కు వచ్చిందని భారతప్రభుత్వ ఆర్థికసలహాదారు కార్యాలయం నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడిచేసింది. ఆప్రకటనలో ఇంకా ఇలా వున్నది:

అటు తర్వాత రెండు నెలలలో ఈ సూచిలో వెడుగుదల కన్పించి 1961 జూలై మాసంలో 128.9 వద్ద నిలిచింది. అటు తర్వాత ఈ సూచిలో వరసగా తగ్గుదలకన్పిస్తూ వచ్చి 1961 డిసెంబరులో ఇది 122.9 కి చేరుకొన్నది. మళ్ళీ 1962 ఫిబ్రవరి లో ఇది 124.8 కు పెరిగి అటు తరువాత 1962 మార్చిలో 128.6 అయింది

1961-62 ఆర్థిక సంవత్సరములో సగటున లెక్కవేస్తే టోకుధరల సూచి 120.1 ఇంతకు ముందు సంవత్సరంలో ఇది 120.0 ఇంధనం, విద్యుచ్ఛక్తి, దీపాలు, కండెనసైలాలు ధరలు 132.1 కి పెరిగాయి. అంటే 1.8 శాతం పెరిగాయి. మధ్యతరహా ఉత్పత్తుల ధరల సూచి 6.8 శాతం పెరిగి 138.8 అయింది. తయారీ సరుకుల ధరల నుంచి 1.5శాతంపెరిగి 124 కి అయింది పొగాకు ధరలసూచి 10.6 శాతం తగ్గి 96.8 అయింది. పారిశ్రామిక ముడి సరుకుల ధరల సూచి 1.9 శాతం తగ్గి 142 కి అయింది.

.....

వికలాంగులకు
ఉపాధికల్పన
వైద్యపరీక్ష నిబంధనల
సడలింపు

న్యూఢిల్లీ, జులై 17

ఉద్యోగాల కోసము ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీ కార్యాలయాలలో పేర్లు నమోదుచేసుకున్న వికలాంగుల విషయములో వైద్యపరీక్షకు సంబంధించిన నిబంధనలను సడలించడానికి భారత ప్రభుత్వము నిర్ణయించింది. అట్టి వికలాంగులను ఉద్యోగాల నిమిత్తము వైద్యులు పరీక్షించేటప్పుడు సానుభూతిచూపి ఉదారముగా వ్యవహరించవలసినదిగా అన్ని వైద్యకళాశాలలను, పెద్దాస్పత్రులను కోరడము జరిగింది. వికలాంగుల కోసము నెలకొల్పిన ప్రత్యేక ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల విషయములో వుండే ప్రత్యేక మెడికలు బోర్డుల పద్ధతిలో వీరికి కూడా అట్టి మెడికల్ బోర్డులను ఏర్పాటుచేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశాలు పంపారు. మెడికలు బోర్డులు పరీక్షచేసిన అట్టివారిని ఉద్యోగములోకి తీసుకునే శాఖలు వారిని తిరిగి వైద్యపరీక్షకు పంపరు. వికలాంగుల కోసం ప్రత్యేక ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలు మూడింటిని- బొంబాయి, ఢిల్లీ, మద్రాసులలో- భారత ప్రభుత్వము నెలకొల్పింది, మిగిలిన రాష్ట్రాలలో రాష్ట్రానికొకటి సొంతపని కృషియ ప్రణాళికా కాలములో నెలకొల్పుతారు.

....

విక్టోరియాలీగ్
న్యూఢిల్లీ, జులై 17

కామన్ వెల్తు దేశాలలోని ప్రజల మధ్య వ్యక్తిగత స్నేహసంబంధాలను పెంపొందించడానికి కృషిచేసే లేదా సంఘం విక్టోరియా లీగ్. కొత్త అధ్యక్షుడుగా లార్డు ట్వినింగ్ ఎన్నికయినాడు. ఈ సంఘము 1901లో ఏర్పడినది.

కామన్ వెల్తు దేశాలకు చెందిన విద్యార్థి సంఘాలనని చాలా ఎక్కువైనది. సంవత్సరములో ఒకటి రెండు వారాలు అస్పత్రులకు దూరముగా ఒక కుటుంబముతో వారు జీవితం చేసే ఏర్పాట్లు జరుగుతున్నవని లీగ్ వార్షిక నివేదికలో ఉన్నది.

—....

శిశువైద్య శిక్షణ
శాఖలు
ప్రపంచ శిశు సంక్షేమనిధి
సహాయం

న్యూఢిల్లీ, జులై 17

భారతదేశంలోని వైద్యకళాశాలలలోనూ, ఆస్పత్రులలోనూ శిశువైద్య శిక్షణశాఖలను చికిత్సాశాఖలను అభివృద్ధిచేయడానికి ప్రపంచ శిశుసంక్షేమ నిధి వారు 1963 వ సంవత్సరానికి 286,500 డాలర్లను కేటాయించారు. ఇప్పటికి 80 వైద్య కళాశాలలోనూ యిందు నిమిత్తం అంతర్జాతీయ సహాయము లభిస్తున్నది. అనేకమంది శిశువైద్య శాస్త్రజ్ఞులు పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణపొందారుకూడ అందువల్ల అనేక జిల్లా ఆస్పత్రులలో ప్రత్యేక శిశువైద్యశాఖలను నెలకొల్పవచ్చును. 1961 లో ప్రపంచ శిశు సంక్షేమ నిధి వారు 12 వైద్య కళాశాలలకు 15 జిల్లా ఆస్పత్రులకూ శిక్షణ సహాయం చేశారు.



హైదరాబాదు-ఎ
జులై 19 గురువారం
405.4 మి (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-55 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6-55 వార్తాక్రమ వివరణ. 7-00 తె-వా, 7-15 వంగీతశిక్షణ (విజయవాడనుండి రిలే), 7-30 విజయవాడరిలే 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30సంగీత పరిచయ కార్యక్రమము. 8-45 ప్రసార సమాప్తి.

మ: 11-40 పాఠమాధ్యమికశాలలకు, (విజయవాడ నుండి రిలే). 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ), 1-30 లలితసంగీత: డి. సుశీల. 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ ఎ వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమం. 7-00 తె-వా, 7-15 మరాటి లోకలకు, 7-30 ఆర్థిక అభివృద్ధి: మానసిక వికాసము ప్రసంగం ఎన్.సి.ఎస్. వెంకటాచారి, 7-40 విరామ సంగీతం, 7-45 రాగం. తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8-30 రేడియో న్యూస్ రిల్, 8-40 విరామ సంగీతము, 8-45 అబ్దుల్ కరీంఖాన్: శాస్త్రీయ సంగీత్. 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 10-00 వి వి శ్రీఖండే: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి
60.12 మి (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మి (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మి (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 ఎం. కేశవరావు: వయొలిన్, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 వి. వరలక్ష్మి, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వి.వి. కనకదుర్గ, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మి (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎవలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 లలితసంగీత్. 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
857.1 మి (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రోదయం. 6-35 భక్తిరంజని: 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ. 7-30 కోయమిల్లి రామదాస్: వాద్యస్వరం, 8-00 అం-వా. 8-15హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10ఎం. ఎస్. సుబ్బులక్ష్మి, 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే). 1-00 కోయమిల్లి రామదాస్: వాద్యస్వరం, 1-30 ఉస్తాద్ అబ్దుల్ కరీంఖాన్, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగం (హైదరాబాదు నుండి రిలే), 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతం, 9-00 అం-వా, 9-15 ఫిల్మ్‌సంగీతం, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-00 సంగీత రూపకములనుండి పాటలు ఉపాపరిణయం (కూచిపూడి యక్ష గానము) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3.20 లక్షల యెకరాల
పొగాకు పంట భూములు
నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టునుండి
మినహాయించు తలంపు: రెవిన్యూ మంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 17

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింది ఆయకట్టునుండి పొగాకు పండించు 3.20 లక్ష ఎయికరాల భూమిని మినహాయించుటకు ప్రతిపాదించబడినది. నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో నీటి పారుదల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలిపారు.

విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించు వర్జీనియా పొగాకును పండించుటకై ఆయకట్టునుండి దాదాపు 3.20 లక్షల యెకరాల భూమిని మినహాయించాలని కేంద్ర ప్రభుత్వం యిచ్చిన సలహాను పురస్కరించుకుని యీ మినహాయింపు ఉద్దేశించబడిందట-

శ్రీ సుబ్బారెడ్డి మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రాజెక్టుకు సంబంధించిన రెండు కాలువల నుండి ఉపవ్యాసాలను చిన్న చిన్న కాలువలను నిర్మించుటకు దాదాపు 939.0 యెకరాల భూమి వశపరచుకోబడుతుందని, యింతవరకు 14600 యెకరాల భూమి ప్రభుత్వ వశమైందని చెప్పారు-

వంశధార ప్రాజెక్టు

వంశధార ప్రాజెక్టు ప్రగతిని గూర్చి యింకొక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రాజెక్టు సాంకేతిక విషయాలను గూర్చి కేంద్ర జలవిద్యుత్ కమిషన్ అభిప్రాయానికై రాష్ట్రప్రభుత్వం పంపియున్నదని, యీ మధ్యే కొన్ని సాంకేతిక విషయాలను గూర్చి తెలియజేయుమని రాష్ట్రానికి లేఖ రాగా సమాధానమియబడిందని, ప్రజల అభిప్రాయాలకై యీ అంశాలు నివేదించబడినవని, వారి నివేదిక అందగానే భవిష్యత్ చర్య తీసుకోబడునని మంత్రి చెప్పారు-

వంశధార ప్రాజెక్టును గూర్చి చర్చలు సాగించుటకు ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ముఖ్యమంత్రులు ఆగస్టు 4 న సమావేశమగుచున్నారని అటవీ, మత్స్యశాఖ మంత్రి శ్రీ పళ్ళంరాజు చెప్పారు-

చిత్తూరు జిల్లా కేంద్రం

చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరు జిల్లాకు మధ్యస్థంగా లేనందున జిల్లా కేంద్రాన్ని తిరుపతికి మార్చాలని తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ చేసిన తీర్మానము ప్రభుత్వానికందిందని, అట్టి మార్పు అవసరమేమో పరిశీలించి నివేదికనందజేయుమని కోరుతూ తీర్మానం రెవిన్యూ బోర్డు కందజేయబడిందని, రెవిన్యూ బోర్డు సముఖతను కనుబరచినచో ప్రభుత్వం పరిశీలిస్తుందని రెవెన్యూ మంత్రి శ్రీ కాంతారావు రెడ్డి శ్రీ వజ్రవేలుచెట్టికి సమాధానమిచ్చారు-

పంచాయత్ కమిటీలు లేని
గ్రామాలు

శ్రీ వేనయ్య ప్రశ్నకు ప్రణాళిక మంత్రి డా: చెన్నారెడ్డి సమాధానమిస్తూ పంచాయతీ బోర్డులు ఏర్పాటు కేయని గ్రామాలు రాష్ట్రంలో యింకా 116 వున్నవన్నారు- మెదక్ జిల్లా కల్కుర్తి గ్రామాన్ని సంగారెడ్డి మున్సిపాల్టీలో చేర్చు ప్రతిపాదన యుందని కూడ ఆయన తెలిపారు-

ధవళేశ్వరం దగ్గర గోదావరిపై బ్యారేజి నిర్మాణ పథకం ఆర్థిక, తదితర అంశాలను గూర్చి నీటి పారుదల ఛీఫ్ ఇంజనీరు, రెవిన్యూ బోర్డుతో సంప్రదిస్తున్నట్లు నీటి పారుదల మంత్రి ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

....—

ప్రభుత్వ ఆయుర్వేద
కళాశాల విద్యార్థుల
సమ్మె
యూనివర్సిటీ గుర్తింపు కోరుకు

హైదరాబాదు, జులై 17

హైదరాబాదులోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యకళాశాల విద్యార్థులు తమ సంస్థను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధ సంస్థగా రూపొందించాలని కోరుతూ నిన్నటి నుంచి కళాశాల యెదుట సమ్మె చేస్తున్నారు. ఈసందర్భములో యే విధమైన అశాంతియ పరిస్థితులు తలెత్తకుండా ముందు జాగ్రత్త కొరకు పోలీసు బందోబస్తుకూడా యేర్పాటు చేయబడినది.

—.—

ఇద్దరు అకాలీదళ్
నాయకుల బహిష్కరణ
శిరోమణి అకాలీదళ్
కార్యవర్గంచే

అమృతసర్, జులై 17

విచ్ఛిన్నకరచర్యల అవలంబిస్తున్నారని అకాలీదళ్ నుండి జతేదార్ జీవన్ సింగ్ ఉమ్రానంగల్ మరియు లక్ష్మణ్ సింగ్ గిల్ తొలగించబడినారు. శిరోమణి అకాలీదళ్ కార్యవర్గం నిన్న సాయంత్రము సమావేశమై ఇట్టి నిర్ణయాన్ని తీసుకున్నది

ఉమ్రానంగల్ అకాలీదళ్ హైకమాండ్ సభ్యుడు గిల్ శిరోమణి గురుద్వారా ప్రబంధ కమిటి కార్యదర్శి.

పశువుల గ్రాసపు
అమ్మకము
చౌకరకపు పశువుల గ్రాసము అమ్మకమునకు గలదు.
సంప్రదించండి:
హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
అబిడ్ రోడ్, హైదరాబాద్
టెలిఫోన్ నెంబర్: 85774.

మీ పిల్లలు బలముగా నుండుటకు తియ్యనిటానిక్
జిప్లా
బాలామృతం మరియు గ్రేప్ వాటర్

నేటి రాత్రి నేటి రాత్రి
పద్మశ్రీ: అశోక్ కుమార్ చే నటించబడినది
మరియు జయశ్రీ గాడ్‌కర్ నటించిన చిత్రం
ఉమా కాంత్:
ప్రయివేట్ సెక్రెటరీ

సహాయనటులు: ఎ. ఎన్. అన్సారి, మోహన్ ఛోటి, పూర్ణిమ, రాజగోపాల్, సీలర్-తెల్లు టి. ఎస్. నిస్సా.
నిర్మాత, దర్శకుడు: చందర్. సంగీతం: డి. దిలీప్.
నౌరంగ్ (ఏర్‌కండిషన్డ్) హైదరాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
—చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది. 17-7-1962

దిగువ నుదాహరించిన విషయముల చర్చించుటకుగాను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క సాధారణ సమావేశము దారుషఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 27-7-1962 శుక్రవారం పా॥ 8-00 గం. జరుపబడును.

(1) 1962 మే 28 తేది. 1962 జూన్ 11, 18, 19 తేదీల సభాచర్యల ధృవీకరణ.

(2) ప్రశ్నలు.

(3) స్థాయీసంఘ సభ్యుల నియామకము గురించి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శి నోటు:

(4) స్టాండింగ్ కమిటీ తీర్మానం: గోండ్-కి-చౌలిపద్ద స్థలము కేటాయింపునకు శ్రీ రామ్‌చందర్ దరఖాస్తు.

(5) స్టాండింగ్ కమిటీ తీర్మానం: బజార్‌ఘాట్‌లో శ్రీ షేక్ మహబూబ్‌చే అనధికార నిర్మాణము.

(6) మూడవ ప్రణాళిక క్రింద మురుగునీటి పథకము క్రింద రిజర్వు చేయబడిన 90 లక్షలమంది రు. 50 లక్షల మంజూరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరుటకై శ్రీ దేవేంద్రపురి గోస్వామి మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం.

(7) స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైదరాబాద్, నికింద్రాబాద్ జంట నగరముల లాండ్‌సర్వే పథకము మంజూరి ఖరీదు నియామకము.

(8) లా మరియు లేబర్ కమిటీ తీర్మానం: కార్పొరేషన్ సమావేశములకు ప్రజలకు టైలాస్ ప్రవేశపు కార్డులు.

(9) కోటి కార్పొరేషనుల వివిధ కమిటీలు, వాటి హక్కులు మొదలగు వాటిని సేకరించి అందజేయుట గురించిన వివరముల హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ గురించి మున్సిపల్ కమీషనర్ నోటు:

(10) స్టాండింగ్ కమిటీ తీర్మానం: మామిడికాయలమండి అవసరములకు ఖైరతి బండ్లా స్థలము కౌలు వేలం గురించి.

(11) స్టాండింగ్ కమిటీ తీర్మానం: లేగంపేటలో శిశు సంక్షేమ కేంద్రపు హారంభం.

(12) స్టాండింగ్ కమిటీ తీర్మానం: 1959-60 సంవత్సరమునకు పురుష-స్త్రీ కార్మికులకు డ్రెస్ సప్లయి గురించి.

(13) స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెంట్రల్ స్టేషనరీ సెక్షన్ కొన్ని అదనపు పదవులు.

(14) స్టాండింగ్ కమిటీ తీర్మానం: స్థలము కేటాయింపునకు రామ్‌కోట్‌లోని ఎమ్. ఎమ్. జాలికల మాధ్యమిక పాఠశాల గౌరవ కార్యదర్శి దరఖాస్తు.

(15) స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల జాబితాలు, స్వల్పభాషలలో ఎన్నికల జాబితాల తయారీకి ఉత్తర్వులు.

(16) స్టాండింగ్ కమిటీ తీర్మానం: నరూర్‌నగర్ సర్కిల్ పబ్లిక్ హెల్తు కన్సర్‌వెన్సీ స్టాఫ్ ఎస్టాబ్లిష్‌మెంటుమ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో లీనీకరణచేయుట- ఉత్తరువులు జారీచేయబడినవి.

(17) స్టాండింగ్ కమిటీ తీర్మానం: విదేశీ సర్వీసు నిబంధనలపైన సెక్రెటేరియట్‌మంది కొన్ని అదనపు పదవులు మరియు కొంత అదనపు స్టాఫ్ డ్రాఫ్టింగ్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఎస్టాబ్లిష్‌మెంటు గురించి.

(18) స్టాండింగ్ కమిటీ తీర్మానం: భారత జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షుడుగా ఎన్నికైన మొదటి హరిజనుడు శ్రీ డి. సంజీవయ్యకు పౌర సన్మానము గురించి గౌరవనీయ మేయర్‌తో పాటు 6 గురు మున్సిపల్ కౌన్సిలర్లనుండి జాబు.

(19) స్టాండింగ్ కమిటీ తీర్మానం: పాకీవాండ్లకు పరికరముల సప్లయి.

(20) స్టాండింగ్ కమిటీ తీర్మానం: ఆస్తి పన్ను-అస్తుల రిజిస్టేషన్‌మెంటు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్-పన్నులు.

(21) స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైదరాబాద్‌నగర సరిహద్దులమండి చెత్త తీసివేయుట- బండి కంట్రాక్టర్ల ప్రతిఫలముల సవరించు బృహత్తర పథకము ప్రవేశపెట్టుట.

(22) స్టాండింగ్ కమిటీ తీర్మానం: నికింద్రాబాద్ డివిజనులో చౌకధరల ఆహార ధాన్యముల పంపుల నిర్వహించుటకు ప్రత్యేక లెక్కల పాఠారంభించుట.

(23) స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైదరాబాదు నగరమునకు భారతాధ్యక్షుని పర్యటన ఘనసన్మానము.

(24) స్టాండింగ్ కమిటీ తీర్మానం: ఖర్చుపెట్టని మొత్తముల రిజర్వేషన్.

(25) "ఎ" తరగతి నగరముగా హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానము గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.

(26) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘ సలహాల ప్రకారం, పార్కులు, ఉద్యానవనములు, ఆటస్థలములు, ఓపెన్-బ్లిండ్స్ థియేటర్లు, స్విమ్మింగ్ పూల్, కమ్యూనిటీ కేంద్రములు, రిక్రియేషన్ హాల్స్ నిర్మాణము గురించి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ నోటు.

(27) హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ హక్కుల ప్రాతినిధ్యం- హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టపు ప్రకారం కమీషనరుకుగల స్థిరమైన అధికారములను డిప్యూటీ కమీషనరుకు అప్పగించుట.

(28) హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ వాహనముల ఉపయోగించుట రిక్విజిషనుల కౌంటర్ సంతకము - సూచనలు జారీచేయబడుట గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.

(29) పన్నుశాఖ ఫైనాన్షియల్ అడ్మినిస్ట్రేషన్ రిఆర్గనైజేషన్ ఉత్తర్వుల జారీచేయుట గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.

(30) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం శ్రద్ధతో చూచిన పరిపాలనలో అనుభవము మరియు పొదుపు అభివృద్ధి గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.

(31) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్- పబ్లిక్ హెల్తు- రోగముల నివారణపై శ్రద్ధ-సూచనలు - ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం సిఫారసుల గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.

(32) కార్పొరేషన్ సాధారణ సంఘం ముందు ప్రత్యేక కమిటీ తీర్మానముల మంచుట- సూచనలు యివ్వబడినవి వాటిని గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.

(33) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘము యొక్క మామూలు శ్రద్ధవల్ల ఆదాయ మార్గముల గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.

(34) లా మరియు లేబర్ కమిటీ తీర్మానం: హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌చే నిర్వహింపబడిన కౌన్సిల్‌కు నియామకము మరియు రుసుము చెల్లించుటకు నిబంధనలు.

(35) అర్బాయి కమిటీ తీర్మానం: 1961-62 సంవత్సరమునకు అర్బాయి వసూలు గురించి అర్బాయి కమిటీ చైర్మన్‌చే తయారు చేయబడిన రిపోర్టు.

(36) హక్కుల ప్రాతినిధ్యము- హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టము (హైదరాబాద్ చట్టం నెం. II 1951) కమీషనరుకు గల స్థిరమైన హక్కులను మున్సిపల్ కార్పొరేషన్ కొన్ని శాఖల అధికారులకు అప్పగించుట గురించి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నెం. 8/62-10. ఒ॥ ఎమ్ తేది 20-4-1962 కమీషనర్ కార్యక్రమములు.

(37) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టపు హక్కుల ప్రాతినిధ్యము (హైదరాబాదు 1955 చట్టము, హైదరాబాదు చట్టం నెం II ఆఫ్ 1956) కమీషనర్‌కుగల స్థిరమైన హక్కులను హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ నికింద్రాబాద్ డివిజన్ అడిషనల్ కమీషనరుకు అప్పగించుటగురించి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ నెం 68-62-1/ ఒ అండ్ ఎమ్. తేది 5-6-62 కమీషనర్ కార్యక్రమములు.

(38) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టపు హక్కుల ప్రాతినిధ్యము (హైదరాబాద్ చట్టం నెం, II 56) ప్రకారము కమీషనర్‌కు స్థిరమైన హక్కులను - మున్సిపల్ కార్పొరేషన్ శాఖల అధికార్లకు అప్పగించుట సవరింపనైనది. వీటిని గురించి నెం. 71/63-1 ఒ అండ్ ఎమ్ తేది 13-6-62 మున్సిపల్ కమీషనర్ కార్యక్రమములు.

(39) హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టపు హక్కుల ప్రాతినిధ్యము (హైదరాబాదు చట్టం నెం. II 56) ప్రకారం కమీషనర్‌కుగల స్థిరమైన హక్కులను మున్సిపల్ కార్పొరేషన్‌లోని కొన్ని శాఖల అధికార్లకు అప్పగించుట వీటి గురించి 8/62-2 ఒ అండ్ ఎమ్. తేది 28-6-62 మున్సిపల్ కమీషనర్ కార్యక్రమములు.

(40) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఖర్చులో ఆర్థిక అనుభవపు అభివృద్ధి ఒక ఆర్థిక సంఘ నియామకమునకు సలహా ఉత్తరువులు జారీచేయుట గురించి మున్సిపల్ కమీషనర్ జాబు.

(41) జంట నగరముల మున్సిపల్ కౌన్సిలర్లకు "ఎ" తరగతి భవనము ఏర్పాటు గురించి శ్రీ కె. నరసింహ ప్రతిపాదన.

(42) పాన్‌బజార్‌లో ప్రమాదశాల గురించి శ్రీ కె.నరసింహ ప్రతిపాదన.

(43) "డి" వార్డులో నీటి సరఫరా సరిగాలేనందున 6" డయామీటర్ పైపులైను వేయుట గురించి శ్రీ కె. నరసింహ ప్రతిపాదన.

(44) అంబర్‌పేట కసాయి దుకాణమును రామ్‌నాస్‌పుర కసాయి దుకాణమునకు మార్చుట గురించి శ్రీ మీర్జా జామైల్ అహమద్ బేగ్ ప్రతిపాదన.

(45) జంట నగరములలోని రోడ్లు మరియు లైనులకు పేరు నెంబరు గురించి శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ తీర్మానం.

(46) మాజీ కౌన్సిలర్ శ్రీ గులాం అఫ్‌జల్ బియాబానీ మరణమునకు సంతాపము గురించి శ్రీ నయ్యద్ షంషుద్దీన్ తీర్మానం.

(47) పూర్వపు నికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ తక్కువ ఆదాయ వర్గ గృహనిర్మాణపు పథకముక్రింద నిర్మింపబడిన గృహములను విడి వ్యక్తులకు కేటాయించుట గురించి స్టాండింగ్ కమిటీ రద్దు తీర్మానం నెం. 1122 తేది 18-7-60 షో కాజ్ నోటీసు గురించి మున్సిపల్ కార్యదర్శి నోటు.

(48) లైసెన్సు మార్కెట్లు మరియు చౌకధరల దుకాణముల కమిటీ కౌన్సిలర్ శ్రీ కె. ఆర్. అప్పయ్య సభ్యత్వమును నిలిపివేసి లైసెన్సు మార్కెట్లు చౌకధరల దుకాణముల కమిటీ ఖాళీని భర్తీ చేయుట గురించి మున్సిపల్ కార్యదర్శి నోటు.

(49) వర్క్సు కమిటీ కౌన్సిలర్ శ్రీ కె. ఆర్. అప్పయ్య సభ్యత్వమును నిలిపివేసి వర్క్సు కమిటీ ఖాళీని భర్తీ చేయుట గురించి మున్సిపల్ కార్యదర్శి నోటు.

(50) కౌన్సిలర్ శ్రీ వెంకటరామయ్య ఈయన మరణమువల్ల హెల్తుకమిటీ మరియు లైసెన్సు కమిటీలో ఏర్పడిన ఖాళీని పూర్తిచేయుటగురించి మున్సిపల్ కార్యదర్శి నోటు.

(51) హుస్సేనీ ఆలంలో హాల్ నిర్మాణముచేసి దానికి కీర్తిశేషులైన శ్రీ మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ సయ్యద్ నిజామి కౌన్సిలర్ పేరు పెట్టుటకుగాను మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ మీర్జా జామైల్ అహమద్ బేగ్ ప్రతిపాదన గురించి వర్క్సు కమిటీ తీర్మానము గురించి మున్సిపల్ కార్యదర్శి నోటు.

(52) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం సలహాలపైన కార్పొరేషన్‌చే ప్రజాహిత కార్యక్రమములు మరియు లాభదాయకమైన ఉద్యమముల నిర్వహించుట గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.

(53) ఇండ్లులేని నిరుపేదలు. అనాథలైన కాందిశీకులకు కిరాయిలేనట్టి ఆశ్రయముల నిర్మాణముపరు - హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సూచనల గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.

కార్యదర్శి

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్



స్కూలువిద్యార్థులకు మాధ్యాహ్నిక భోజన వసతి

చంగోలుగ్రామంలో

యే ర్పాటు

హైద్రాబాద్, జులై 17

కాండూరు పంచాయితీ సమితికి చెందిన చంగోలుగ్రామంలో శేర్ సంస్థ యేర్పాటుచేసిన స్కూలు విద్యార్థుల మాధ్యాహ్నికభోజనవసతి పాకశ్యానికి రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎం.ఎస్. సత్యనారాయ్యయిటివల ప్రారంభోత్సవం చేశారు. హైద్రాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. భోజ్‌రెడ్డి యం. ఎల్.సి ఈ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు. శేర్ సంస్థ రాష్ట్రీయశాఖ నిర్వహణాధికారి శ్రీ టి ఎస్. లూయిస్ శేర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమం గురించి వివరించారు, కాండూరుసమితి ఉపాధ్యక్షులు శ్రీ పిచ్చిరెడ్డి వందనసమర్పణ చేశారు.

మౌంట్‌బాటెన్ సతి స్మారకనిధి

భారతదేశంలో

పౌ 1,00,772ల సేకరణ

న్యూఢిల్లీ, జులై 17

ఎర్విన్నా మౌంట్‌బాటెన్ స్మారక నిధికి భారత దేశంలో 1961 అక్టోబరు నుంచి 1962 ఏప్రిల్ వరకూ పౌ 1,00,772లు వసూలైనదని అనిధి సేకరణ సంఘము శాఖాకు వార్షిక నివేదికలో ఉన్నది. ఈడబ్బును భారత దేశంలో నర్సుల శిక్షణ, శిశుసంక్షేమం, పెయింట్‌జాన్ అంబులెన్స్ కార్యక్రమాలకు వినియోగిస్తారు.

న్యూఢిల్లీ-లేడి హార్డింజ్ హాస్పిటల్ నర్సు సిస్టర్ ఎకె భరభాండా విద్యా శిక్షణ ఉపకార వేతనంతో బ్రిటన్‌లో ఇప్పుడు శిక్షణ పొందుతున్నది.

క్రిందటి డిసెంబరు వరకూ బ్రిటనులో ఈ నిధికి పౌ 1,11,195 వసూలయినది.

(రెండవ పేజీ తరువాయి)

94 95 2402 3 13 14 18 21 34 41 52 55 64 75 84 86 92 2510 2611 16 54 మరియు 2695.

మాధమాటిక్సు. 66 282 320 419 24 48 946 1000 12 41 43 93 1101 10 13 56 88 1227 39 54 70 98 1323 34 56 63 84 1532 2112 2201 79 2317 59 2471 2529 41 46 90 2642 45 50 60 మరియు 2740.

జనరల్ సైన్సు: 57 97 120 208 89 317 మరియు 1373.

ఎలిమెంటరీ అప్లయిడ్ మెకానిక్సు: 9 51 63 79 93 122 27 34 49 53 68 286 519 54 89 642 710 18 27 39 847 1023 1589 1603 57 1717 63 74 1901 29 49 2086 2189 మరియు 2517.

మెకానికల్ టెక్నాలజీ: 50 179 81 325 29 33 480 633 37 40 700 66 75 82 861 84 934 74 94 1398 1803 27 77 1966 96 99 2018 34 72 77 85 92 2130 2299 2308 2556 75 76 80 84 2606 30 32 51 59 68 90 2704 21 22 మరియు 2723

ఎలక్ట్రికల్ టెక్నాలజీ: 293 1597 1613 1853 మరియు 2295

డ్రాయింగు: 71 92 158 175 200 7 17 21 33 40 42 56 390 487 88 96 500 18 46 52 57 71 82 86 88 1438 1835 2469 78 2503 8 26 35 37 45 54 86 97 2609 25 86 మరియు 2728

రెండు సబ్జెక్టులలో మాత్రమే తప్పినవారు:

ఇంగ్లీషు మరియు మాథమాటిక్సు: 15 1090 95 1107 39 79 1241 47 87 1306 7 8 14 2179 2274 84 2631 మరియు 2700

ఇంగ్లీషు మరియు జనరలు సైన్సు: 292 304 86 91 94 1303 1512 మరియు 2428

ఇంగ్లీషు మరియు ఎలిమెంటరీ అప్లయిడ్ మెకానిక్సు: 78 165 322 60 521 667 79 780 1465 1682 మరియు 2334

ఇంగ్లీషు మరియు మెకానికల్ టెక్నాలజీ: 148 399 628 71 759 84 85 88 805 29 32 35 46 49 51 58 904 5 9 16 17 53 58 77 1034 1383 91 1433 1580 1826 1944 2276 2355 2540 2667 మరియు 2696

ఇంగ్లీషు మరియు ఎలక్ట్రికల్ టెక్నాలజీ: 311 మాత్రమే

ఇంగ్లీషు మరియు డ్రాయింగ్: 233 490 558 606 817 57 2361 2435 మరియు 2677

జనరలు సైన్సు మరియు మెకానికల్ టెక్నాలజీ: 61 457

మాథమాటిక్సు మరియు డ్రాయింగ్ 431.

ఎలిమెంటరీ అప్లయిడ్ మెకానిక్సు మరియు మెకానికల్ టెక్నాలజీ. 697 726-

ఎలిమెంటరీ అప్లయిడ్ మెకానిక్సు మరియు డ్రాయింగు 77.

మాథమాటిక్సు మరియు జనరల్ సైన్సు 290-

మెకానికల్ టెక్నాలజీ మరియు డ్రాయింగు 2533 51 63 మరియు 2733-

1961 అక్టోబర్-నవంబర్ లలో జరిగే ఇంజనీరింగు డిప్లొమా కోర్సు ప్రథమ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలో కూర్చొనుండా ఈ దిగువవిద్యార్థులు డిబార్ చేయబడినారు.

వి- జనార్దన్ రెడ్డి 198-

నయీమ్ షా అబ్దుల్ ముక్తాదర్ 188.

ఎస్- పల్లిభాస్కర్ రావు 1446-

కె- జనార్దన్ రోల్ నెం. 498 తొలిసంవత్సరం కోర్సులో ఏ పాలి టెక్నిక్‌లోను చేరకుండా డిబార్ చేయబడినారు.

వికలాంగ విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సభ చే

హైద్రాబాద్, జులై 17

ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సభ వైశ్యభవన్ ఫీల్ ఖానాలో జులై 19వ తేదీని వికలాంగ విద్యార్థులకు పాఠ్య గ్రంథములను ఉచితముగా పంపిణీ చేయుటకు సమావేశమైనది. ఈ సభకు శ్రీ ఎం. జానకిరాం అధ్యక్షత వహించిరి. జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ భోజిరెడ్డి విద్యార్థులకు పుస్తక ప్రదానము చేశారు-

ఈ సందర్భంలో శ్రీ భోజిరెడ్డి ప్రభుత్వము ఒక ప్రణాళిక ప్రకారము వెనుకబడిన తరగతులకు విద్యావిషయకముగాను ఆర్థికముగాను కొన్ని సదుపాయములు సహాయములు చేస్తున్నప్పటికీ ఆసహాయ సహకారములు తగినంతగా లేవనియు తన సంపూర్ణ సానుభూతి ఈ కులస్తుల పట్ల గలదనియు వీరు ప్రభుత్వము నుంచి ఇతోధిక సహాయమునకు అర్హులనియు వక్కాణించిరి.

శ్రీ భోజిరెడ్డికి స్వాగతమిస్తూ ప్రధాన కార్యదర్శి శ్రీ పి రామయ్య ఈ కులము చాలా వెనుక బడినదనియు ప్రభుత్వము నుంచి ఆర్థిక సహాయము పొందదగిన దనియు విన్నవించారు మరియు ఈ సభ విద్యావిషయమునను, ఆర్థికముగాను కులస్థులను అభివృద్ధికి తోడ్పడుచున్నదని వివరించారు.

శ్రీ జానకిరాం తన అధ్యక్షోపన్యాసములో వెనుక బడిన తరగతులు విద్యావిషయమున వర్తమాన పరిస్థితులలో అధికమైన ఇబ్బందులకు గురియవుతున్నవనీ ప్రభుత్వము నుండి ఇతోధిక సదుపాయములను పొందవలసి యున్నారనీ తెలియ జేశారు

ఆకాశవాణి అవలంబించే హిందీ సులభతర విధానం

వ్యతిరేకిస్తూ హిందీ వాదుల తీర్మానం

నికింద్రాబాదు జులై 17

నికింద్రాబాదులోని రాష్ట్రభాష ప్రచారక మండల్ ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో హిందీ భాషను సులభతరము చేయుటకయి ఆలిండియా రేడియో అవలంబిస్తున్న విధానమును వ్యతిరేకిస్తూ ఒక తీర్మానం చేయబడినది. శ్రీరాపురహ దండ సభకు అధ్యక్షత వహించారు. మండల్ ఉపాధ్యక్షులు శ్రీ యం. కృష్ణారావు, శ్రీ పాండురంగభాగే, శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకృత, శ్రీ ధన్నులాల్ యాదవ్ ప్రభృతులు సభలో ఉపన్యసించారు.

ఆకాశవాణి ఉన్నతపాఠశాల

విద్యార్థుల కార్యక్రమం

హైద్రాబాద్, జులై 17

విద్యార్థులకు వైజ్ఞానిక పాఠములు సులభముగా బోధపడుటకు, అట్టి అంశములు రూపకములుగా, దృష్టాంతములలో తయారుచేసి ప్రసారము చేయబడును. మొదటిది "ధ్వని-పుట్టుక, స్వభావము" అనురూపకం. రచన, నిర్వహణ: శ్రీపాదరామచంద్రరావు. సమర్పణ; మునిమాణిక్యం నరసింహారావు.

ఈకార్యక్రమం 18-7-1962 బుధవారం 11.40 గంటలకు హైద్రాబాద్, విజయవాడ కేంద్రములనుండి వినవచ్చును.

సౌజన్య సేవా సమితి

హైద్రాబాద్, జులై 17

చంచల్‌గూడా సౌజన్య సేవా సమితి నవయువక విర్గం ఎన్నికలు 14-7-62వ తేది శనివారము రోజు రాత్రి 8 గంటలకు వైర్మెన్ శ్రీ బి- బాలకృష్ణ గారిచే జరుపబడినవి. వాని వివరాలు ఇవి:-

ఉపాధ్యక్షుడు ఎ ఆర్. దేవ్‌రాజ్ కార్యదర్శి బి- బాలక్‌దాస్. ఉప కార్యదర్శి మరియు ఆటల పోటీలు వి. శ్రీకృష్ణ. కోశాధికారి భజన మరియు గీతా టి- యాదయ్య కళ్యాణ మండపము డి. కృష్ణ స్వామి వాచనాలయము మరియు ఎతికేషన్ డి. స్వామి.

పి.ఎల్.ఎన్. పారిశ్రామిక శిక్షణ సహకార సంస్థ

హైద్రాబాద్, జులై 17

వృత్తి పరిజ్ఞాన శిక్షణ సౌకర్యాల విస్తరణ పథకాన్ని అనుసరించి, విజయనగరంలోని పి.ఎల్.ఎన్. పారిశ్రామిక శిక్షణ సహకార సంస్థకు ప్రభుత్వ సహాయాన్ని అందజేసి తద్వారా ప్రయివేటు రంగంలోఉన్న ఈసంస్థను అభివృద్ధిపరిచే సమస్యను ప్రభుత్వము పరిశీలించింది. ఈ సంస్థ కార్యకలాపాలను శిక్షణ సౌకర్యాలను విస్తరిచేశారు. ఈ సంస్థ అసంతృప్తికరంగా పనిచేస్తున్న కారణంగా ప్రస్తుతం సహాయాన్ని ఇవ్వబూడదని ప్రభుత్వము భావించింది.

వరంగల్ జిల్లాలో లైసెన్సు తుపాకుల వాడకం

హైద్రాబాద్ జులై 17

వరంగల్ జిల్లాకు చెందిన శ్రీ చిన్నూరు రామచంద్రారెడ్డి గత ఒన్నేండ్లమండి తుపాకి లైసెన్సు కలిగి యున్నారని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ యతిరాజారావు శాల్ అటెన్షన్ తీర్మానానికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ యీ మధ్య జిల్లాకలెక్టరు వరంగల్ జిల్లాలో లైసెన్సు తుపాకులను ఉపయోగించగూడదని ఉత్తర్వులు జారీచేశారని, అయినా తరువాత రెవిన్యూలోర్డు కల్పించుకుని ఆయుధాల చట్టము 26వ సూత్రమునను సరించి ఉత్తర్వులను సవరించాల్సిందిగా కలెక్టరు కోరబడినాడని, ప్రభుత్వానికి విషయంలోసంబంధమే లేదని అన్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి యెప్పుడు బడికి అప్పుడు తుపాకిని వినియోగిస్తూ అక్రమచర్యలకు దిగుతూగ్రామీణులను భయపెడుతున్నాడని శ్రీ యతిరాజారావు శాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ అన్నారు. దానిపై ముఖ్యమంత్రి పై సమాధానమిచ్చారు

ప్రొగాటూల్స్ సంస్థ సిబ్బంది సంఘం

నూతన కార్య వర్గం

హైద్రాబాద్, జులై 17

ప్రొగాటూల్స్ సంస్థ సిబ్బంది సంఘ నూతన కార్యవర్గానికి జరిగిన యెన్నికలలో సంఘ నూతన అధ్యక్షులుగా శ్రీ ఎస్- సత్యనారాయణ రెడ్డి తిరిగి యెన్నికైనారు- ఈ క్రిందివారు కార్యవర్గానికి యెన్నికైనారు. ప్రధాన ఉపాధ్యక్షుడు శ్రీ వి- పార్థసారథి. ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎస్- అర్జునరావు, యం- నరసింగరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ యం, ఏ- రజాక్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీ యం- రహిమొద్దీన్, సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఆర్కే ఆర్- బాదామి. ఎస్- ఎ. పాట్నాయక్, కోశాధికారి శ్రీ నికలస్ నిర్వాహక కార్యదర్శులు శ్రీయుతులుయం. లక్ష్మణరావు, రాజధనకోటి. వై. మాత్యుస్ ఎస్- నరసింగరావు, పట్టాభిరాం, మరో 25 గురు కార్యవర్గ సభ్యులుగా యెన్నికైనవారు- సంఘ సాధారణ సభ్యులుగా 101 మందిని యూనియన్ లోని 1439 మంది సభ్యులు రహస్య ఓటింగ్ పద్ధతిపై ఎన్నుకొన్నారు

ఖమ్మీరాబాద్ ప్రాతిపదిక శిక్షణ పాఠశాల

మేడ్చెల్‌కు మార్చగూడదని

విద్యాశాఖ ఉత్తర్వు

హైద్రాబాదు, జులై 17

ఖమ్మీరాబాదులోని ప్రభుత్వ ప్రాతిపదిక శిక్షణ పాఠశాలను తిరిగిఉత్తర్వు జారీచేయబడనంతవరకు మేడ్చెల్‌కు మార్చరాదని విద్యాశాఖ ఉత్తర్వు జారీ చేసిందని తెలిసింది.

శిక్షణాలయమును ఖమ్మీరాబాదు నుండి మేడ్చెల్‌కు మార్చనున్నట్లు తెలుసుకొని యీ మధ్య ఖమ్మీరాబాదు పౌరులు వ్యతిరేకత కనబరచారు ప్రస్తుతము శిక్షణాలయమున్న భవనాలు అపాయకరమయినవని పి.డబ్ల్యు.డి. అభిప్రాయపడ్డతో యితర భవనాలను లభింపజేయుటకుగూడ పౌరులు హామీ యిచ్చారు.

గోవాలో గ్రామ పంచాయతీలు

25వ మంది అభ్యర్థులకు

శిక్షణ

పాండిమ్, జులై 17

గోవాలో ఎన్నికలు జరుపబడిన తర్వాత గ్రామపంచాయతీలకు కార్యదర్శులుగా నియమించడానికి గోవా డామన్ డయ్యూలలోని 25వ మందికి శిక్షణ ఇవ్వబడుతుంది- యీ గ్రామపంచాయతీ కార్యదర్శులకు వేతనం రు. 80 వేతనం ఇవ్వబడుతుంది యీ ఉద్యోగాలకు అభ్యర్థుల సెలక్టు చేసుకొనడంలో తొలగించబడిన గోవా ప్రాంత ప్రభుత్వోద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

పెరూ మంత్రివర్గం రాజీనామా

లిమా, జులై 17

పెరూ మంత్రి వర్గం నిన్న రాజీనామా ఇచ్చింది. పెరూలో జరిగిన ఎన్నికలలో హాయదేలా టోరెస్ పార్టీ అనిశ్చితకర మైన మెజారిటీ పొందినదని పెరూ సైనిక నాయకులు తెలిపారు-

ఆర్కియాలజీ డిప్లొమా కోర్సు

1962 సెప్టెంబరు నుండి

20 నెలలు

హైద్రాబాదు జులై 17

ఆర్కియాలజీడిప్లొమాకోర్సులోచేరడానికి భారతదేశచరిత్రతత్వసంస్కృతంలేక పాలీ లేక ప్రాకృతం, లేక పర్షియా లేక అరబిక్ లేక ఆర్కియాలజీలో ఎం.ఎ. డిగ్రీకాని, దానికి సమానమయిన అనర్హ డిగ్రీగానికల అభ్యర్థులనుంచి "డైరెక్టర్, స్కూల్ ఆఫ్ ఆర్కియాలజీ, ఆర్కియాలాజికల్ సర్వేఆఫ్ ఇండియా, జనపథ్, న్యూఢిల్లీ" వారికే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ విద్యార్హతలు పురాతత్వశాఖ ఆర్కియాలజీ అభ్యర్థులకు సడలింపబడును.

ఆర్కియాలజీలోని వివిధశాఖలలో ప్రత్యక్ష పూర్వకంగాఉండే ఈ కోర్సు 1962 సెప్టెంబర్‌లో ప్రారంభమై 20 నెలలు ఉంటుంది. పరిధమయిన అదాయంలేని అభ్యర్థులకు పదిమందికి స్టయిఫండు ఇస్తారు. ఒక్కొక్కస్టయిఫండు విలువ నెలకు 150 రూపాయలు- యే విధంగానూ రాకపోకల ఛార్జీలను పొందలేని అభ్యర్థులకు వారు శిక్షణ సమయంలో ఢిల్లీనుంచి వెళ్ళడానికి మూడవ తరగతి రైలు ఛార్జీలుగాని బస్సు ఛార్జీలుగాని పొందడానికి అర్హులవుతారు. ఈ స్టయిఫండు రాకపోకల ఛార్జీలు పొందడానికి అభ్యర్థులు ఒక బాండునుదాఖలు చేయవలసిఉంటుంది. భోజన వసతి సౌకర్యాలను అభ్యర్థులే ఏర్పాటు చేసుకోవాలి.

దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్‌లను "డైరెక్టర్ ఆఫ్ ది స్కూలు ఆఫ్ ఆర్కియాలజీ"నుంచి ఉచితంగాపొందవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తులను అవసరమయిన సర్టిఫికెట్లతో 1962జూలై 31వ తేదీలోగా పంపాలి. అభ్యర్థులు ఇంటర్వ్యూకయిఢిల్లీరావలసిఉంటుంది వారికి న్యూఢిల్లీకి దగ్గిర మార్గములో మూడవతరగతి రైలుఛార్జీలనుఇస్తారు. అయితే పాధ్యమయినపుడు తిరుగు ప్రయాణంలో టిక్కెట్లను తగ్గింపు ధరలలో కొనుక్కోవాలి.

టైమ్స్ అఫ్ ఇండియా ప్రెస్ సమ్మె విరమణ

బొంబాయి, జులై 17

టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక ఉద్యోగులు సమ్మె నేడు మహారాష్ట్ర కార్మికమంత్రి సౌజన్యంతో విరమించబడింది-

యాజమాన్య వర్గం - వర్కర్ల యూనియన్ వారు ఆగస్టు 1 నుండి వాళ్లేళ్ళు అమల్లోఉండగల పారిశ్రామిక ఒప్పందానికి వచ్చినట్లు మహారాష్ట్ర ప్రభుత